జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం



WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.

అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు

9440231967, 7989694528



రంగారెడ్డి | గురువారం 1 జనవరి 2026 | సంపుటి : 15 | సంచిక : 281 | వెల: రూ.5 | పేజీలు: 08 | RNI NO.APTEL/2010/36516

విక్రం సంవత్సరం - పింగళ 2081, ఆషాఢము 3 ఇండియన్ సివిల్ క్యాలెండర్ - 1946, ఆషాఢము 17 పూర్ణిమంతా - 2081, ఆషాఢము 16 అమాంత - 2081, ఆషాఢము 3 తిథి శుక్లపక్షం తదియ నక్షత్రం పుష్యమి

Published from GUNTOORU, VIJAYAWADA, VISHAKAPATANAM, TIRUPATHI | http://www.prajajyothinews.com | Mail: prajajyothidaily@gmail.com










## రైతులకు కొత్త సంవత్సరం

# కానుక



- సంక్రాంతికి ముందే వాటి పంపిణీకి నిర్ణయం!
- ఏపీ రైతులకు రెవెన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్ శుభవార్త
- జనవరి 9లోగా 21.8 లక్షల కొత్త పట్టాదారు పాసుబుక్‌లు పంపిణీ
- సీఎం చంద్రబాబు ఆదేశాల మేరకు తప్పులు సరిచేసిన తర్వాత రాజముద్రతో కూడిన పాసుబుక్‌లు పంపిణీ చేయనున్నారు.
- ఇప్పటికే తహసీల్దారు కార్యాలయాలకు చేరిన వీటిని క్షుణ్ణంగా తనిఖీ చేసిన తర్వాత రైతులకు అందజేయనున్నారు.

**అమరావతి**

ఆంధ్రప్రదేదశ్ రైతులకు రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ శుభవార్త చెప్పారు. వచ్చే నెలలో రైతులకు కొత్త పట్టాదారు పాస్‌బుక్స్ పంపిణీ చేయనున్నట్లు వెల్లడించారు. సోమవారం ఏపీ కేబినెట్ భేటీలో సీఎం చంద్రబాబుతో జరిగిన సమావేశం తర్వాత ఆయన ఈ కీలక ప్రకటన చేశారు. జనవరి 9లోగా రాష్ట్రంలో 21.8 లక్షల కొత్త పట్టాదారు పాసు పుస్తకాలు పంపిణీ చేస్తామని మంత్రి స్పష్టం చేశారు. ఈ కొత్త పాస్ బుక్‌లను రాజముద్రతో రూపొందించినట్లు ఆయన చెప్పుకొచ్చారు. ఎలాంటి తప్పులు లేకుండా.. తప్పులు సరిచేశాకే పట్టాదారు పాసు పుస్తకాలు ఇవ్వాలని సీఎం చంద్రబాబు ఆదేశించినట్టు ఆయన స్పష్టం చేశారు. మరోవైపు రైతులకు పంపిణీ చేసేందుకు ఇప్పటికే కొత్త పట్టాదారు పాసు పుస్తకాలు తహసీల్దారు కార్యాలయాలకు చేరుకున్నాయి. అయితే సీఎం ఆదేశాలతో వాటిలో ఎలాంటి తప్పులు లేకుండా చూసేందుకు వాటిని పూర్తిగా తనిఖీ చేస్తున్నారు అధికారులు. వీటిని క్షుణ్ణంగా పరిశీలించి ఎలాంటి తప్పులు లేవని స్పష్టమయ్యాక పంపిణీ చేయనున్నారు అధికారులు. అయితే 2019లో వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రాష్ట్రవ్యాప్తంగా 8 వేల గ్రామాల్లో భూముల సమగ్ర రీసర్వే నిర్వహించి.. రైతులకు కొత్త పట్టాదారు పాసు పుస్తకాలను జారీ చేశారు. కానీ ఆ పట్టదారు పుస్తకాలపై నాటి సీఎం వైఎస్ జగన్ ఫోటోలు ఉండడాన్ని తప్పుపట్టిన టీటీడీ.. భూముల సర్వేలో అవకవతకలు జరిగాయాలు.. తాము అధికారంలోకి వస్తే.. కొత్త పట్టదారు పాసు పస్తకాలను జారీ చేస్తామని ఎన్నికల సమయంలో చెప్పింది.



## అమల్లోకి కొత్త ఇమ్మిగ్రేషన్

- గ్రీన్ కార్డ్ లేకుండా అమెరికాలో నివసిస్తున్న వారికి కఠినమైన ఇమ్మిగ్రేషన్ నిబంధనలను అమలు
- అమెరికా పౌరసత్వం లేని వారిపై దీని ప్రభావం నేరుగా పడుతుంది.
- సరిహద్దు భద్రతను బలోపేతం చేయడం. అదే విధంగా అక్రమ చొరబాట్లను అరికట్టడం

## 2026లో రెట్టింపు

# అభివృద్ధికి హామీ



- ప్రజలకు సీఎం చంద్రబాబు నూతన సంవత్సర శుభాకాంక్షలు
- 2025 ఏడాది విధ్వంసం నుంచి వికాసం వైపు గొప్ప మలుపు అని వ్యాఖ్య
- డబుల్ డిజిట్ వృద్ధి, గూగుల్ వంటి పెట్టుబడులు సాధించామని వెల్లడి
- 2026లో రెట్టింపు సంతోషం, అభివృద్ధి అందిస్తామని హామీ
- ప్రజల సహకారంతోనే ఈ ప్రగతి సాధ్యమైందని కృతజ్ఞతలు

**అమరావతి**


ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు రాష్ట్ర ప్రజలందరికీ 2026 నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. గడిచిన 2025 సంవత్సరం కూటమి ప్రభుత్వ పాలనలో ఎన్నో మైలురాళ్లను అధిగమించిందని, రాబోయే ఏడాదిలో ప్రజలకు రెట్టింపు సంతోషం, సంక్షేమం, అభివృద్ధి అందించేందుకు కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. 2025 సంవత్సరం పనితీరును సమీక్షిస్తూ చంద్రబాబు కీలక వ్యాఖ్యలు చేశారు. “2025 కేవలం ఒక గడిచిన సంవత్సరం కాదు, నాటి విధ్వంసం నుంచి ఆంధ్రప్రదేశ్‌ను వికాసం వైపు నడిపించిన గొప్ప మలుపు“ అని ఆయన అభివర్ణించారు. ఎన్నో సవాళ్లను అధిగమించి డబుల్

- మిగతా3లో



## పేదవాడి జీవితం మారేది అధికారుల చిత్తశుద్ధి వల్లే


- ఐఏఎస్, ఐపీఎస్ ఆఫీసర్లకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన పవన్ కల్యాణ్
- ఐఏఎస్ ఐపీఎస్ అధికారులకు డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ న్యూ ఇయర్ విషెస్
- వివిధ ప్రాంతాల నుంచి వచ్చి ఏపీ ప్రజలకు సేవ చేస్తున్నారని ప్రశంస
- ప్రభుత్వ పాలనకు అధికారులే వెన్నెముక అని కొనియాడిన పవన్
- 2026లో మరింత వేగంగా పనిచేసి వికసిత్ ఆంధ్రాను నిర్మిద్దామని పిలుపు




## కొత్త ఏడాదిగా ఘన స్వాగతం

**2026 సంవత్సరానికి అట్టహాసంగా స్వాగతం పలికిన న్యూజిలాండ్, భారత్‌తో పాటు పలు దేశాలు**

- మొదటగా 2026కి స్వాగతం పలికిన పసిఫిక్ దేశాలు
- న్యూజిలాండ్ ఆక్లాండ్‌లో ఘనంగా న్యూ ఇయర్ వేడుకలు



# తిరుపతిలో స్పోర్ట్స్ సిటీకి భూమి

**తిరుపతి :** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. తిరుపతి జిల్లా దామినేడులో స్పోర్ట్స్ సిటీ నిర్మాణానికి భూములు కేటాయించింది. దామినేడులో నేషనల్ స్టాండర్డ్ స్పోర్ట్స్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఏర్పాటు కోసం గతంలో 28.37 ఎకరాల భూమిని ఏపీ టూరిజం అథారిటీకి కేటాయించారు. అయితే ఆ ప్రాజెక్టు దిశగా అడుగులు పడకపోవటంతో.. తాజాగా జరిగిన ఏపీ మంత్రిమండలి సమావేశంలో ఈ భూమిని స్పోర్ట్స్ సిటీ నిర్మాణం కోసం శాప్‌కు ఇవ్వాలని నిర్ణయించారు ఈ ప్రతిపాదనలకు మంత్రివర్గం ఆమోదం లభించటంతో దామినేడులో 28.37 ఎకరాల భూమిని ఉచితంగా శాప్‌కు బదిలీ చేయనున్నారు.మరోవైపు రాజధాని అమరావతిలో ఏపీ ప్రభుత్వం అంతర్జాతీయ స్పోర్ట్స్ సిటీ నిర్మాణానికి ప్రణాళికలు రచిస్తున్న సంగతి తెలిసిందే. దీనితో పాటుగా ప్రతి నియోజకవర్గంలోనూ క్రికెట్ గ్రౌండ్లు ఉండేలా ఏపీ ప్రభుత్వం చర్యలు చేపడుతోంది. అందులో భాగంగా క్రికెట్ మైదానాలు, స్పోర్ట్స్ సిటీల నిర్మాణం ఆలోచన చేస్తోంది. ఈ క్రమంలోనే శాప్ ఆధ్వర్యంలో తిరుపతిలో స్పోర్ట్స్ సిటీ నిర్మించాలని నిర్ణయించారు. ఈ స్పోర్ట్స్ సిటీ నిర్మాణం కోసం తిరుపతి రూరల్ మండలం దామినేడు ప్రాంతాన్ని ఎంపిక చేశారు. ఇక్కడ ఉన్న 28.37 ఎకరాలను టూరిజం అథారిటీ నుంచి శాప్‌కు ఉచితంగా బదిలీ చేస్తూ ఇటీవలే రెవెన్యూశాఖ నిర్ణయం తీసుకుంది. ఈ ప్రతిపాదనలకు తాజాగా జరిగిన ఏపీ కేబినెట్ భేటీలో ఆమోదం లభించింది. మరోవైపు దామినేడులో ఎకరా భూమి విలువ సుమారుగా రెండున్నర కోట్ల వరకూ ఉన్నట్లు సమాచారం. దీంతో 28 ఎకరాల భూమిని ఉచితంగా కేటాయిస్తూ ఉండటంతో.. అధికారులు పలు జాగ్రత్తలు తీసుకుంటున్నారు. కేటాయించిన భూమిని



అవసరాలకు మాత్రమే వినియోగించాలని.. రెవెన్యూ శాఖ అనుమతి లేకుండా ఈ భూమిలో ఎలాంటి కేటాయింపులు, బదిలీలు చేయొద్దని సూచించినట్లు సమాచారంమరోవైపు దామినేడు వద్ద ఉన్న భూమిని శాప్‌కు కేటాయించాలంటూ శాప్ చైర్మన్ రవి నాయుడు గతంలో సీఎం చంద్రబాబును కలిసి కోరారు. తిరుపతిలో క్రీడల్ని ప్రోత్సహించేందుకు, స్పోర్ట్స్ సిటీ నిర్మాణం కోసం భూమిని కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. ఈ విజ్ఞప్తికి సీఎం చంద్రబాబు అప్పట్లో సానుకూలంగా స్పందించారు. తాజాగా భూమిని కూడా కేటాయించడంతో తిరుపతిలో స్పోర్ట్స్ సిటీ నిర్మాణం వేగం పుంజుకునే అవకాశాలు ఉన్నాయి. మరోవైపు తిరుపతిలోని గొల్లవానిగుంటలో కూడా ఓ క్రికెట్ స్టేడియం సిద్ధమైంది. రూ. 3 కోట్లు ఖర్చు చేసి గొల్లవానిగుంటలో క్రికెట్ స్టేడియం నిర్మాణం చేపట్టారు. ఈ పనులు చివరి దశకు చేరుకోగా.. సంక్రాంతి నాటికి పూర్తి చేసి సీఎం చంద్రబాబు చేతుల మీదుగా ప్రారంభించాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. ఈ స్టేడియంలో.. 75 చదరపు గజాల విస్తీర్ణంలో 5 వికెట్ టర్ఫ్‌లు ఏర్పాటు చేశారు. నాలుగు నెట్‌లు, గ్యాలరీలు, వీఐపీలకు ప్రత్యేక గ్యాలరీ ఏర్పాటు చేశారు.

# పెరగనున్న రైళ్ల సంఖ్య..

**విజయవాడ :** రైళ్ల రద్దీని తగ్గించేందుకు కేంద్రం కీలక నిర్ణయం తీసుకుంది. రానున్న ఐదేళ్లలో దేశంలోని 48 ప్రధాన రైల్వే స్టేషన్ల నుంచి రైళ్ల సంఖ్యను రెట్టింపు చేయాలని నిర్ణయించింది. దీనిలో భాగంగా విశాఖపట్నం రైల్వే స్టేషన్ నుంచి నడిచే రైళ్ల సంఖ్య రెట్టింపు కానుంది. ప్రస్తుతం 37 రైళ్లు నడుస్తుండగా, ఈ సంఖ్య 74కు చేరుకుంటుంది. రూ.500 కోట్లతో స్టేషన్ అభివృద్ధి, ప్లాట్‌ఫారాల విస్తరణతో పాటు, కొత్త కోచింగ్ డిపో ఏర్పాటుకు ప్రణాళికలు సిద్ధమయ్యాయి.రాబోయే ఐదేళ్లలో విశాఖపట్నం నుంచి నడిచే రైళ్ల సంఖ్య రెట్టింపు అవుతుందని, ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాలు కల్పిస్తామని కేంద్ర రైల్వే శాఖ ప్రకటించింది. ఇదిలా ఉంటే ఇప్పటికే రూ. 500 కోట్లతో విశాఖ రైల్వే స్టేషన్‌ను అభివృద్ధి చేసే ప్రణాళికలు సిద్ధమయ్యాయి. విశాఖ రైల్వే స్టేషన్‌లో ప్లాట్‌ఫారాల సంఖ్యను 8 నుంచి 14కు పెంచుతామని ఎంపీ శ్రీభరత్ తెలిపారు. రాబోయే ఐదేళ్లలో విశాఖపట్నం డివిజన్‌లో మరిన్ని అభివృద్ధి పనులు జరుగుతాయని రైల్వే వర్గాలు వెల్లడించాయి.ప్రస్తుతం విశాఖపట్నం రైల్వే స్టేషన్ నుంచి రోజుకు 37 రైళ్లు నడుస్తున్నాయి. కేంద్రం నిర్ణయం ప్రకారం, రాబోయే ఐదేళ్లలో ఈ సంఖ్య 74కు చేరుకుంటుంది. అంటే, విశాఖ నుంచి డిమాండ్ అధికంగా ఉండే సికింద్రాబాద్, బెంగళూరు, చెన్నై, తిరుపతి, ఢిల్లీ, ముంబై, అహ్మదాబాద్, కోల్‌కతా, రాయ్‌పూర్ వంటి నగరాలతో పాటు, అరకులోయ వంటి పర్యాటక ప్రాంతాలకు కొత్త రైళ్లు అందుబాటులోకి వస్తాయి. వీటితో పాటు విశాఖ నుంచే కాశీ వంటి పుణ్యక్షేత్రాలకు కూడా రైళ్లు నడిచే అవకాశం ఉంది. ఇదిలా ఉంటే తిరుపతి, బెంగళూరులకు వందేభారత్ రైళ్లు నడపాలనే ప్రతిపాదనలు కూడా కార్యరూపం దాల్చుతాయి.విశాఖపట్నం రైల్వే స్టేషన్ రద్దీగా మారింది. ఇక్కడ లైన్ల సంఖ్య పరిమితంగా



ఉండటంతో, కొన్ని రైళ్లు దువ్వాడ దాటిన తర్వాత స్టేషన్ బయటే ఆగిపోతున్నాయి. మరికొన్ని రైళ్లను ఒకటి, 2 రోజుల తర్వాత షెడ్యూల్ చేయాల్సి వస్తోంది. ఈ పరిస్థితుల్లో వాటిని నిలిపి ఉంచడానికి సరైన చోటు లేక, నగర శివారు మార్గాల్లో ఖాళీగా ఉన్న లైన్లలో వాటిని నిలిపి ఉంచుతున్నారు. దీనివల్ల రైళ్ల నిర్వహణ కష్టమవుతోంది.అయితే ఈ సమస్యలకు పరిష్కారంగా.. జగన్నాథపురాన్ని శాటిలైట్ స్టేషన్‌గా అభివృద్ధి చేయాలని అధికారులు ప్రతిపాదించారు. అక్కడ పెద్ద కోచింగ్ మెయింటెనెన్స్ డిపోతో పాటు, భారీ కాంప్లెక్స్‌ను ఏర్పాటు చేయాలని ఆలోచనలో ఉన్నారు. ఇందుకోసం ఇప్పటికే రూ. 2,800 కోట్లతో ప్రతిపాదనలు రైల్వే బోర్డుకు పంపించారు.ఇదిలా ఉంటే.. విశాఖపట్నంలో రైల్వే యార్డును ఆధునీకరించడానికి డీపీఆర్ సిద్ధమైంది. ఇందులో 5 కొత్త లైన్లు, 10 స్టేబిలింగ్ లైన్లు, అదనపు ప్యాసింజర్ ప్లాట్‌ఫారాలు, ఎలక్ట్రానిక్ ఇంటర్‌లాకింగ్ వంటి సౌకర్యాలు కల్పించాలని బోర్డుకు ప్రతిపాదించారు. వీటితో పాటుగా ఫ్లైఓవర్లు, బైపాస్‌లు, ఆటోమేటిక్ బ్లాక్ సిగ్నలింగ్‌లను కూడా నిర్మించాలని ప్రణాళికలు రూపొందిస్తున్నట్టు రైల్వే వర్గాలు తెలిపాయి. ఇవన్నీ పూర్తయితే ఈ ప్రాంతంలో పెద్ద సంఖ్యలోఉద్యోగ అవకాశాలు కూడా లభిస్తాయని అధికారులు ఆశాభావం వ్యక్తం చేశారు.

# అనంతపురానికి మహర్ధశ

**అనంతపురం :** పారిశ్రామిక అభివృద్ధిపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం దృష్టి సారించింది. ప్రతి ఇంట్లో ఒక పారిశ్రామి కవేత్తను తయారు చేయాలనే నినాదంతో పెట్టుబడులను ఆకర్షిస్తోంది. ఈ నేపథ్యంలో ముఖ్యంగా ఉమ్మడి అనంతపు రం జిల్లాకు భారీ పెట్టుబడులు వస్తున్నాయి. రేమండ్ గ్రూప్, స్కై ఫ్యాక్టరీ, గిన్‌ఫ్రా ప్రెసిషన్, సుగ్నా స్పాంజ్ పవర్ వంటి కంపెనీలు.. భారీ పెట్టుబడులుతో యూనిట్లను నెలకొల్పడా నికి ముందుకు వచ్చాయి. కాగా, ఏడాదిన్నర కాలంలోనే అనంతపురం జిల్లాలో రూ. 4,194 కోట్ల పెట్టుబడులు వచ్చినట్లు ప్రభుత్వం తెలిపింది. ఈ పెట్టుబడుల ద్వారా ప్రత్యక్షంగా, పరోక్షంగా 3 వేల మందికి పైగా ఉద్యోగావకాశాలు లభించనున్నాయి.వ్యవసాయంతో పాటు పారిశ్రామిక అభివృద్ధిపై కూటమి ప్రభుత్వం దృష్టి సారిస్తోంది. యువతకు ఉపాధి కల్పించాలనే లక్ష్యంతో సీఎం చంద్రబాబు నేతృత్వంలో అడుగులు వేస్తోంది. అందులో భాగంగాపెట్టుబడులు ఆకర్షించడానికి ప్రయత్నాలు ముమ్మరం చేస్తోంది ఏపీ ప్రభుత్వం. అయితే పరిశ్రమలను ఒకేచోట కేంద్రీకృతం చేయకుండా.. జిల్లాల్లో కూడా ఏర్పాటు చేసేందుకు ప్రోత్సహిస్తోంది. అందుకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పిస్తోంది. ముఖ్యంగా వెనుకబడిన రాయలసీమ జిల్లాలకు ప్రాధాన్యం ఇస్తోంది. అందులో భాగంగా అనంతపురం జిల్లాకు పరిశ్రమల రాకతోనే ఆర్థిక పురోగతి సాధ్యమవుతుందని విశ్వసిస్తోంది. అందులో భాగంగా ఎంఎస్ఎంఈలను ఏర్పాటు చేసేందుకు



ఔత్సాహికులను ప్రోత్సహిస్తోంది. జిల్లాకు క్యూ కట్టేలా.. రాయితీలు, ప్రోత్సాహకాలు, భూమి, నీరు కేటాయింపులు చేస్తామని ప్రభుత్వం ప్రకటించింది. ఈ మేరకు జిల్లాలో పెట్టుబడులు పెట్టాలని పారిశ్రామికవేత్తలను ఆహ్వానిస్తోంది. ఏడాదిన్నర కాలంలోనే దాదాపు రూ. 4,194 కోట్ల పెట్టుబడులు అనంతపురం జిల్లాకు వచ్చినట్లు ప్రభుత్వం చెబుతోంది. దీని ద్వారా ప్రత్యక్ష, పరోక్షంగా సుమారు 3 వేల మందికి పైగా ఉద్యోగాలు రానున్నట్లు చెప్పింది. ఇటీవల విశాఖలో జరిగిన సీఐఐ భాగస్వామ్య సదస్సులో అనంతపురం జిల్లాకు పలు రకాల పెట్టుబడులు రాగా.. ఇప్పటికే సీఎం చంద్రబాబు కొన్నింటికి శంకుస్థాపన కూడా చేశారు.ప్రభుత్వం చెప్పిన వివరాల ప్రకారం.. అనంతపురం, శ్రీసత్యసాయి జిల్లాల్లో.. రేమండ్ గ్రూప్ మూడు యూనిట్లను నెలకొల్పనుంది.ఈ మేరకు ఆ సంస్థ రూ. 1200 కోట్ల పెట్టుబడులు పెట్టనుంది. ఇందులో రాప్తాడు దగ్గర అప్పారెల్ పార్కు కోసం రూ. 497 కోట్లు, శ్రీసత్యసాయి జిల్లా సోమందేపల్లి వద్ద ఆటో కాంపొనెంట్ మాన్యుఫ్యాక్చరింగ్ ప్లాంటు నెలకొల్పడానికి రూ. 441 కోట్లు, టేకులోడు వద్ద ఏరోస్పేస్ పరికరాల తయారీ యూనిట్ కోసం రూ. 262 కోట్లు పెట్టుబడి పెట్టనుంది. ఈ మూడు యూనిట్లతో.. 6,500 మందికి ఉద్యోగ అవకాశాలు రానున్నట్లు తెలిపింది.స్కై ఫ్యాక్టరీ అనే సంస్థ కళ్యాణదుర్గంలోని తిమ్మసముద్రం వద్ద ఎలక్ట్రిక్ ఎయిర్ ట్యాక్సీల తయారీ కేంద్రాన్ని ఏర్పాటు చేసేందు రూ. 1,300 కోట్లు పెట్టుబడి పెట్టనుంది. వెయ్యి ట్యాక్సీల తయారీ లక్ష్యంగా ఈ యూనిట్ 2027 నాటికి ఉత్పత్తి ప్రారంభించనుంది. ఈ పరిశ్రమ ద్వారా 180 మందికి పైగా ఉద్యోగాలు లభించనున్నాయి. దీనికి సమీపంలోనే గిన్‌ఫ్రా ప్రెసిషన్ ప్రైవేటు లిమిటెడ్ అనే కంపెనీ.. బై మాడ్యూలర్ ఛార్జ్ సిస్టమ్స్ తయారు చేసేందుకు యూనిట్‌ను ఏర్పాటు చేసేందుకు రూ. 1,150 కోట్లు పెట్టుబడి పెట్టనుంది. ఈ సంస్థ 121 ఎకరాల్లో తయారీ యూనిట్ నెలకొల్పేందుకు ప్రభుత్వం అనుమతి ఇచ్చింది.తాడిపత్రి మండలం బోగసముద్రం వద్ద కార్యకలాపాలు నిర్వహిస్తున్న సుగ్నా స్పాంజ్ పవర్ ప్రైవేటు లిమిటెడ్ కంపెనీ.. మరో యూనిట్ నెలకొల్పేందుకు రూ. 1,247 కోట్ల పెట్టుబడులకు ప్రభుత్వం నుంచి అనుమతులు పొందింది. ఈ కొత్త తయారీ

## 2026లో రెట్టింపు అభివృద్ధికి హామీ...

-మొదటిపేజీ తరువాయి

డిజిట్ వృద్ధి సాధించామని, పెట్టుబడిదారుల్లో విశ్వాసం పునరుద్ధరించామని తెలిపారు. గూగుల్ వంటి భారీ సంస్థల పెట్టుబడులను ఆకర్షించడంతో పాటు, క్వాంటం టెక్నాలజీకి పునాదులు వేశామని పేర్కొన్నారు. అదేవిధంగా 'మొంథా' తుఫాను వంటి ప్రకృతి వైపరీత్యాలను సమర్థంగా ఎదుర్కొని ప్రజలకు సకాలంలో సహాయం అందించినట్లు గుర్తుచేశారు. ఈ విజయాల వెనుక నిబద్ధతతో పనిచేసిన అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది ఉన్నారని ప్రశంసించారు. అయితే, వీటన్నింటికన్నా ప్రజలు తమపై ఉంచిన నమ్మకం, సహకారమే ఈ ప్రగతికి అసలైన చోదక శక్తి అని చంద్రబాబు అన్నారు. 2026లో పాలనలో వేగాన్ని పెంచి "హెల్తీ, వెల్తీ, హ్యాపీ ఏపీ" లక్ష్యాన్ని చేరుకోవడంలో మరిన్ని అడుగులు వేస్తామని స్పష్టం చేశారు. ఈ స్ఫూర్తితో నూతన సంవత్సరం అందరి జీవితాల్లో కొత్త కాంతులు నింపాలని మనసారా కోరుకుంటూ, ప్రజలందరికీ హ్యాపీ న్యూ ఇయర్ చెప్పారు.

## పేదవాడి జీవితం మారేది అధికారుల చిత్తశుద్ధి వల్లే



2026 నూతన సంవత్సరం సందర్భంగా ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ రాష్ట్రంలో పనిచేస్తున్న ఐఏఎస్, ఐపీఎస్, ఐఎఫ్ఎస్, ఐఆర్ఎస్ సహా అన్ని విభాగాల అధికారులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ప్రభుత్వ పాలనకు అధికారులే వెన్నెముక అని ఆయన అభివర్ణించారు. దేశంలోని వివిధ రాష్ట్రాల నుంచి, వేర్వేరు ప్రాంతాల నుంచి వచ్చి తమ సొంత ఊళ్లను వదిలి ఆంధ్రప్రదేశ్ ప్రజలకు సేవ చేస్తున్న అధికారుల త్యాగాలను తాము లోతుగా గుర్తిస్తున్నామని, వారి సేవలకు కృతజ్ఞతలు అని పవన్ పేర్కొన్నారు. అసెంబ్లీలో తాము విధానాలను, చట్టాలను రూపొందిస్తే.. వాటికి క్షేత్రస్థాయిలో ప్రాణం పోసేది అధికారులేనని పవన్ కల్యాణ్ వ్యాఖ్యానించారు. రాజకీయ నాయకులుగా తాము దిశానిర్దేశం మాత్రమే చేస్తామని, కానీ సామాన్యుడి జీవితం నిజంగా మారాలంటే అది అధికారుల చిత్తశుద్ధి, పరిపాలన దక్షతపైనే ఆధారపడి ఉంటుందని స్పష్టం చేశారు. ఏపీ పునర్నిర్మాణం అనేది ఒక సమిష్టి స్వప్నమని, దీనిని సాకారం చేయడంలో అధికారుల భుజస్కందాలపైనే పెద్ద బాధ్యత ఉందని గుర్తుచేశారు. 2026లో అధికార యంత్రాంగం మరింత వేగంగా, మానవీయ కోణంతో పనిచేయాలని పవన్ ఆకాంక్షించారు. వికసిత్ ఆంధ్రప్రదేశ్ సాధన కోసం నూతనోత్సాహంతో పనిచేద్దామని, వికసిత్ భారత్ నిర్మాణంలో ఏపీని ఆదర్శంగా నిలపాలని ఆయన అధికారులకు పిలుపునిచ్చారు.

## వల్లభనేని వంశీ మోహన్ మిస్సింగ్

**విజయవాడ :** వల్లభనేని వంశీ మోహన్ మళ్లీ అజ్ఞాతంలోకి వెళ్లిపోయారు. కొత్త కేసులు చుట్టుముట్టడంతో అనుచరులతో కలిసి అండర్ గ్రౌండ్ లోకి వెళ్లారు. అయితే ఆది నుంచి వల్లభనేని వంశీ విషయంలో ఒక దూకుడు కనిపించింది. వైయస్సార్ కాంగ్రెస్ హయాంలో ఆయన టిడిపి ఎమ్మెల్యే. పార్టీ ఫిరాయించారు సరే. కానీ అదే పనిగా చంద్రబాబుతో పాటు లోకేష్ పై అనుచిత వ్యాఖ్యలు చేశారు. దానికి ఇప్పుడు మూల్యం చెల్లించుకుంటున్నారు. వాస్తవానికి వల్లభనేని వంశీ మోహన్ పై కొత్తగా కేసులు నమోదు చేయలేదు కూటమి ప్రభుత్వం. తనకు తానుగా చేసిన తప్పిదాలకు ఇప్పుడు ఇబ్బంది పడుతున్నారు వంశీ. కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత నిరసన వ్యక్తం చేస్తున్న టిడిపి శ్రేణులపై ఆయన దాడి చేయించారు. దీంతో ఆయనతో పాటు అనుచరులపై కేసు నమోదు అయింది. ఎక్కడ అరెస్టు చేస్తారేమోనని ఆయన పరారీ అయ్యారు. కోర్టుల నుంచి తన అరెస్టు విషయంలో సానుకూలత వచ్చేవరకు ఆయన పరారీ లోనే ఉంటారువల్లభనేని వంశీ మోహన్ జగన్మోహన్ రెడ్డికి రాజకీయంగా అండగా నిలిచారు. టిడిపిలో గెలిచి వైసీపీలో ఫిరాయించారు. అయితే నిత్యం అనుచిత వ్యాఖ్యలు చేస్తూ చంద్రబాబుతో పాటు లోకేష్ ను డామేజ్ చేయాలని చూశారు. కానీ అది వర్కౌట్ కాలేదు సరి కదా ఇప్పుడు ఇబ్బందుల్లో పడ్డారు వంశీ మోహన్. ఇప్పటికే జైలుకు వెళ్లి అనారోగ్యానికి గురయ్యారు. రాజకీయంగా కూడా అంత యాక్టివ్ కాలేకపోతున్నారు. మరోసారి అజ్ఞాతంలోకి అంటే ఎప్పటికైనా మళ్లీ అరెస్టు జరిగే అవకాశం ఉంది. అందుకే జగన్మోహన్ రెడ్డి గన్నవరం విషయంలో ఒక నిర్ణయానికి రాబోతున్నట్లు ప్రచారం సాగుతోంది. వంశీని సైడ్ చేసి కొత్త నేతను తెచ్చే ఆలోచనలో ఉన్నట్లు సమాచారం.వల్లభనేని వంశీ విషయంలో జరిగిన వ్యవహారం పై ఎవరూ నోరు మెదపడం లేదు. పైగా సానుభూతి చూపించడం లేదు. నిజంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీతో పాటు జగన్మోహన్ రెడ్డిని అభిమానించి.. సంప్రదాయ రాజకీయానికి అలవాటు పడిన ఏ ఒక్క నేత అప్పట్లో వల్లభనేని వంశీ వాడిన భాష, వ్యాఖ్యలను ఇష్టపడలేదు. వైయస్సార్ పార్టీ ఓటమికి ఇటువంటి నేతలే కారణం అన్న అభిప్రాయం కూడా ఉంది. అయితే ఇప్పుడు వల్లభనేని వంశీ మోహన్ కోసం వెయిట్ చేసే ఉద్దేశం జగన్మోహన్ రెడ్డికి లేదు. అందుకే ప్రత్యామ్నాయ నేతను సిద్ధం చేస్తున్నట్లు తెలుస్తోంది.గన్నవరంలో ప్రత్యామ్నాయ నాయకులు చాలామంది ఉన్నారు. వారందరూ యాక్టివ్ అవుతున్నారు. ఇంకోవైపు కాంగ్రెస్ పార్టీకి చెందిన మహిళా నేత ఒకరు సిద్ధంగా ఉన్నట్లు తెలుస్తోంది. అప్పటికే బలమైన నాయకత్వం ఉండగా గన్నవరం టిక్కెట్ ఇచ్చారు చంద్రబాబు 2014లో వల్లభనేని వంశీ మోహన్ కు. 2019లో సైతం రెండోసారి టిక్కెట్ ఇచ్చారు. రెండుసార్లు టికెట్ ఇచ్చి గెలిపించుకున్న చంద్రబాబుపై అనుచితంగా మాట్లాడారు వల్లభనేని వంశీ మోహన్. కానీ ఇప్పుడు ఎవరికోసమైతే ఇదంతా చేశారో అదే జగన్మోహన్ రెడ్డి ఇప్పుడు గన్నవరం నియోజకవర్గం గురించి సీరియస్గా ఆలోచిస్తున్నారు. తప్పకుండా గన్నవరం నియోజకవర్గానికి కొత్త ఇన్చార్జ్ రావడం ఖాయం అని ప్రచారం నడుస్తోంది. చూడాలి మరి ఏం జరుగుతుందో.

## తిరుమల తరహాలో చెంచులకు శ్రీశైలంలో ప్రాధాన్యం

**కర్నూలు :** శ్రీశైలం దేవస్థానం కీలక నిర్ణయం తీసుకుంది. శ్రీశైలంలో చెంచులకు ఉచితంగా మల్లికార్జునస్వామి స్పర్శ దర్శనం కల్పిస్తున్నారు. చెంచులకు ఉచిత స్పర్శ దర్శనాన్ని శ్రీశైలం దేవస్థానం బోర్డు ఛైర్మన్ రమేష్ నాయుడు, శ్రీశైలం దేవస్థానం ఈవో శ్రీనివాసరావు ప్రారంభించారు. ప్రతి మంగళవారం రోజున 500 మంది చెంచులు శ్రీశైలం మల్లన్న స్పర్శ దర్శనం చేసుకున్నారు. ఈ సందర్భంగా ప్రతి నెలా ఒకరోజు చెంచులకు ఉచితంగా స్పర్శ దర్శనం కల్పించనున్నట్లు వివరించారుతిరుమల.. ప్రపంచ ప్రసిద్ధిగాంచిన ఆధ్యాత్మిక క్షేత్రం. ప్రపంచవ్యాప్తంగా ఉన్న హిందువులకు పవిత్ర పుణ్య క్షేత్రం. జీవితంలో ఒక్కసారైనా తిరుమల కోనేటి రాయుడి దర్శనం చేసుకోవాలని ప్రతి మనసూ తపిస్తూ ఉంటుంది. అలాగే తిరుమల శ్రీవారి వైభవాన్ని, తిరుమల ఆధ్యాత్మిక వాతావరణాన్ని కళ్లారా చూడాలని ప్రతి వ్యక్తి కోరుకుంటాడు. ఈ నేపథ్యంలోనే శ్రీవారి దర్శనానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తిరుమల తిరుపతి దేవస్థానం చర్యలు చేపడుతూ వస్తోంది. దేవుడి దర్శనం మొదలుకొని వసతి వరకూ ప్రతి విషయంలోనూ అత్యంత జాగ్రత్తతో వ్యవహరిస్తూ వస్తోంది. అలాగే స్థానికులకు తిరుమల శ్రీవారిని మరింత చేరువ చేయాలనే ఉద్దేశంతో తిరుపతి వాసులకు.. శ్రీవారి దర్శనం ఉచితంగా కల్పిస్తోంది.ప్రతి నెలలో ఓ రోజు స్థానికులకు శ్రీవారి దర్శన భాగ్యం కల్పిస్తోంది. ప్రతి నెలా మెదటి మంగళవారం స్థానికులకు శ్రీవారి దర్శనం అవకాశాన్ని టీటీడీ కల్పిస్తోంది. అయితే తిరుమల తిరుపతి దేవస్థానం తరహాలోనే శ్రీశైలం దేవస్థానం కూడా కీలక నిర్ణయం తీసుకుంది. శ్రీశైలంలో చెంచులకు ఉచితంగా స్పర్శ దర్శనం కల్పిస్తోంది. ప్రతి నెలలో ఒకరోజుచెంచులకు ఉచితంగా శ్రీశైలం మల్లన్న స్పర్శ దర్శనం కల్పిస్తున్నారు. చెంచులకుఉచిత స్పర్శ దర్శనాన్ని శ్రీశైలం దేవస్థానం బోర్డు ఛైర్మన్ రమేష్‌నాయుడు, ఈవో శ్రీనివాసరావు ప్రారంభించారు. మంగళవారం రోజున సుమారుగా 500 మంది చెంచు గిరిజనులు శ్రీశైలంలో స్పర్శ దర్శనం చేసుకున్నారు.శ్రీశైలం దేవస్థానం పాలకమండలి నిర్ణయం మేరకు ప్రతి నెలా ఒకరోజు చెంచులకు ఉచితంగా స్పర్శ దర్శనం కల్పిస్తామని ఆలయ అధికారులు చెప్తున్నారు. స్వామిని గిరిజనులకు మరింత చేరువ చేయాలనే మంచి ఉద్దేశంతోనే ఈ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించారు. ప్రతి నెలలో ఓ రోజు చెంచులలో కొంతమందిని ఎంపిక చేసి.. వారికి స్పర్శ దర్శనం కల్పించనున్నట్లు వెల్లడించారు. ఇందుకోసం ఐటీడీఏ సహకారం తీసుకుంటామని.. ఐటీడీఏ సహకారంతో ఉచిత స్పర్శ దర్శనానికి చెంచు గిరిజనులను ఎంపిక చేస్తామన్నారు. దర్శనంతో పాటుగా వారి రాకపోకలకు, వసతి ఏర్పాట్లు కూడా చేయనున్నట్లు వివరించారు.

# భగత్ సింగ్ కాలనీలో ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్లను అందజేసే కార్యక్రమంలో మంత్రి నారాయణ

**డిసెంబర్ 31 నెల్లూరు జిల్లా ప్రతినిధి (ప్రజాజ్యోతి):** రానున్న 5 సంవత్సర కాలంలో నెల్లూరులో సుమారు 5000 మంది నిరుపేదలకు ఇళ్ల పట్టాలు పంపిణీ చేయడమే లక్ష్యమని రాష్ట్ర పురపాలక శాఖ మాత్యులు డాక్టర్ పి .నారాయణ అన్నారు.

బుధవారం ఉదయం నెల్లూరు పట్టణంలోని 54వ డివిజన్లోని భగత్ సింగ్ కాలనీలో ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్లను అందజేసే కార్యక్రమంలో మంత్రి పాల్గొన్నారు. పింఛను దారులకు పింఛన్లు అందజేసిన తదుపరి పాత్రికేయులతో మాటాడుతూ ప్రతి నెల ఒకటో తారీఖున పండుగ వాతావరణంలో పింఛనులు అందజేయడం జరుగుతుందని ప్రభుత్వం ఏర్పడిన నాడే పింఛన్లను 3000 నుండి 4000 రూపాయలకు తక్షణమే పెంచడం జరిగిందన్నారు. అదేవిధంగా వికలాంగులకు 6000 రూపాయలు, మంచం మీద ఉన్న పేషెంట్లకు 16 వేల రూపాయలు అందించడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఒకటో తారీఖున ఏదైనా కారణాల చేత సెలవు వచ్చినట్లయితే ముందు రోజే పింఛన్లు పంపిణీ చేయమని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు గారు ఆదేశించి ఉన్నారని అందులో భాగంగా నేడు పింఛన్లు పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా 6000 మంది సిబ్బందితో 3,03,465 మందికి సుమారుగా 133.59 కోట్ల రూపాయలు నేడు చెల్లించనున్నామని ఆయన తెలిపారు. ప్రభుత్వం ఏర్పడిననాటి నుండి మ్యానిఫెస్టోలో చెప్పిన విధంగా అన్ని కార్యక్రమాలు రాష్ట్రంలో 10 లక్షల రూపాయలు పైచిలుకు ఆర్థిక లోటు అప్పులు ఉన్నప్పటికీ అభివ ృద్ధి సంక్షేమ కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని అందులో భాగంగా తల్లికి వందనం కార్యక్రమంలో సుమారు 65 లక్షల మందికి పదివేల కోట్ల రూపాయలు వారి వారి అకౌంట్లో జమ చేయడం జరిగిందన్నారు. ఆగస్టు 15న ఉచిత బస్సు మహిళలకు ఏర్పాటు చే యడం జరిగిందని తెలిపారు. గతంలో 204 అన్న క్యాంటీన్లు పనిచేసేవని వాటిని మళ్ళా పునః ప్రారంభించి రెండు లక్షల పైచిలుకు పేదలకు అన్నా క్యాంటీన్ల ద్వారా నిర్దేశిత ధరలకు ఆహారాన్ని అందిస్తున్నామని మరో 70 అన్న క్యాంటీన్లు త్వరలో ప్రారంభించనున్నామని ఆయన తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు 175 నియోజకవర్గాలలో 175 ఎం.ఎస్ .ఎం. ఈ పార్కులు ఏర్పాటు చేయనున్నామని అందులో భాగంగా భగత్



సింగ్ కాలనీలో ఎం ఎస్ ఎం ఈ పార్క్ ని త్వరలో ప్రారంభించనున్నామని ఆయన తెలిపారు. తద్వారా 53 ,54 డివిజన్లోని నిరుద్యోగులకు ఉపాధి అవకాశం ఏర్పడుతుందని తెలిపారు. అంతేకాకుండా రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చుటలో భాగంగా మత్స్యకారులకు 20 వేల రూపాయలు, ఆటో డ్రైవర్లకు 15 వేల రూపాయలు, ఇమాములకు పదివేల రూపాయలు, మౌజం, పాస్టర్లకు ఐదు వేల రూపాయలు ఇస్తున్నామని ఆయన తెలిపారు. డీఎస్సీ ద్వారా సుమారు 16 ,000 మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించినట్లు ఆయన ఈ సందరరేగా వెల్లడించారు. విశాఖపట్నంలో ఇటీవల జరిగిన పారిశ్రామిక వేత్తల సమ్మిట్ ద్వారా 13.5, లక్షల ఎం ఓ యులు నిర్వహించగా తద్వారా అంచలవారీగా 16 లక్షల మందికి ఉపాధి అవకాశం ఏర్పడనుందని ఆయన తెలిపారు.రాష్ట్ర వక్ౕబోర్డు చైర్మన్ అబ్దుల్ అజీజ్ మాట్లాడుతూ పేదల కళ్ళల్లో ఆనందం చూడాలని ఉద్దేశంతోటి రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్లను ఒకరోజు ముందుగా అందించడం జరిగిందన్నారు. గతంలో పలుమార్లు రెండు రోజులు ముందుగా పింఛన్లు అందజేయడం జరిగిందని అని గుర్తు చేశారు. ప్రజలు నూతన సంవత్సరాన్ని ఘనంగా నిర్వహించుకునే విధంగా పింఛన్లు అందజేయడం జరిగిందన్నారు. నగర ఇన్చార్జి మేయర్ శ్రీ రూపు కుమార్ యాదవ్ మాట్లాడుతూ నేడు కార్పొరేషన్ పరిధిలో సుమారు 46 వేల మందికి 20 కోట్ల రూపాయలు మేరా సామాజిక పెంచిన అందజేయనున్నామని తెలిపారు. పేదవాళ్లు ఇబ్బందులను ద ృష్టిలో ఉంచుకొని పెన్షన్లను నాలుగువేల రూపాయలకు పెంచడం జరిగిందన్నారు. పురపాలక శాఖ మాత్యులు శ్రీ పొంగూరు నారాయణ వక్ౕబోర్డ్ చైర్మన్ అబ్దుల్ అజీజ్ తో చర్చించి ముస్లిం మైనారిటీల అభ్యున్నతికి నగరంలోని మూలపేట పరమేశ్వరి నగర్ వద్ద సుమారు 5 ఎకరాల విస్తీర?ంలో అంతర్జాతీయ ప్రమాణాలతో ఇంటర్నేషనల్ స్కూలు ఏర్పాటు చేయుటకు ప్రణాళికలు సిద్ధం చేశారన్నారు.నగరపాలక సంస్థ కమిషనర్ నందన్, హెల్త్ ఆఫీసర్ కనకాద్రి, ఏపీ ఎస్పీడీసీఎల్ ఎస్సీ వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు..తొలుత భగత్ సింగ్ కాలనీలోని నురూల్ హుదా మదరసా వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## అనుమసముద్రంపేటలో రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి శ్రీ ఆనం రామనారాయణ రెడ్డి గారి పర్యటన





అనుసముద్రంపేట దర్గాను సందర్శించి ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్న మంత్రి ఆనం రామనారాయణరెడ్డి, నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి గారు. మంత్రి, ఎంపీకి సాదర స్వాగతం పలికిన స్థానిక ప్రజాప్రతినిధులు, దర్గా కమిటీ సభ్యులు. దర్గాని దర్శించుకుని ఖాజా నాయబ్ రసూల్, దొరసానమ్మల సమాధుల వద్ద చాదర్ వస్త్రాలను సమర్పించి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించిన మంత్రి, ఎంపీ.

నూతన సంవత్సరం కానుకగా ఒకరోజు ముందుగానే పింఛన్ల పంపిణీ : మంత్రి ఆనం రామనారాయణరెడ్డి

అనుసముద్రంపేటలో ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్లను పంపిణీ చేసిన మంత్రి ఆనం రామనారాయణరెడ్డి, ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్సీ బీద రవిచంద్ర. ఒకటో తేదీ నూతన సంవత్సరం కావడంతో రాష్ట్రమంతా ఒకరోజు ముందుగానే పింఛన్ల పంపిణీ ప్రారంభించాం.నెల్లూరు జిల్లాలో 3,03,465 మందికి రూ. 133.59 కోట్లతో పింఛన్లు పంపిణీ. ఇప్పటివరకు జిల్లాలో 86 శాతానికి పైగా పూర్తయిన పింఛన్ల పంపిణీ కార్యక్రమం. ప్రతి లబ్ధిదారుని ఇంటి వద్దకు వెళ్లి సంతోషంగా పింఛన్లు పంపిణీ చేస్తున్న అధికార యంత్రాంగం. పేదల సంక్షేమ కార్యక్రమాలే తమ ప్రభుత్వ ప్రధాన అజెండా : మంత్రి ఆనం రామనారాయణరెడ్డి.

## సమాజ సేవతో సంతృప్తి గుమ్మల అబ్రహం



**డిసెంబర్ 31( ప్రజా జ్యోతి ఏమ్మిగనూరు అర్బన్ ప్రతినిధి ):** గుడిలో మన కానుకను హుండీలోకి వేసిన నేరుగా ఒక పేదవాడికి మన కానుక ఇచ్చిన దేవుడికి ఇచ్చినట్లే అని ప్రతి ఒక్కరు ఉన్నదాంట్లో కొంత సమాజ సేవ చేయాలని ఎమ్మిగనూరు మండలంలోని కలుగోట్ల, నాగులాపురం గ్రామంలో దాదాపు 250 మందికి వితంతు మహిళలకు ఉచితంగా దుస్తులు పంపిణీ చేశారు.అనంతరం గ్రామ సర్పంచ్ గుమ్మల చిట్టెమ్మ,గుమ్మల అబ్రాహాము గార్లు మాట్లాడుతూ ప్రజలకు సేవ చేసే అవకాశం రావటం అద ృష్టంగా భావిస్తున్నాను. మనము ఉన్నదాంట్లో కొంత సేవ కార్యక్రమాలకు వెచ్చించాలన్నారు.అలాగే నూతన సంవత్సరంలో అందరూ కూడా నూతన వస్త్రాలు ధరించాలనే సంకల్పంతో దేవుడు నాకిచ్చిన ఈ యొక్క అవకాశాన్ని గుర్తు చేసుకుంటూ సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ సంవత్సరం అంత దేవుడు ఇచ్చే సకల ఆశీర్వాదములతో ఎటువంటి కష్ట, నష్ట, సుఖాలు లేకుండా ప్రజలందరూ సంతోషాలతో గడపాలని వారు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో స్థానిక క్రీస్తు సంఘం సంఘ కాపరి ఎస్.ఆనంద్ రాజు ,క్రీస్తు సంఘం పెద్దలు ఏ.ర ంగస్వామి, కె.ప్రసాద్,కలగొట్ల టిడిపి గ్రామ ఎస్సీ సెల్ అధ్యక్షుడు సుమాల మోహన్, కల గొట్ల గ్రామ టిడిపి ఆర్గనైజింగ్ సెక్రటరీ సుమాల సురేష్, మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

# అధోగతిని అధిగమించి అభివృద్ధి వైపు పయనిస్తూ..





ఏడాది చంద్రన్న పాలన, సూపర్ సిక్స్ పథకాలతో, సూపర్ సక్సెస్..

నియోజకవర్గ వ్యాప్తంగా 39వేల 665 పెన్షన్లు, ప్రతి నెల పంపిణీ..

దాదాపు సుమారు రెండు కోట్ల రూపాయలతో, 39 వేల కుటుంబాలకు లబ్ధి..

వ్యవసాయం,పారిశ్రామిక రంగం తోనే ఉదయగిరి అభివ ృద్ధి..

తక్కెళ్ళపాడు ఎస్సీ కాలనీ పింఛన్ల పంపిణీలో ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్..

**వింజమూరు డిసెంబర్ 31 (ప్రజా జ్యోతి న్యూస్) :** గత వైసీపీ ప్రభుత్వంలో అస్తవ్యస్తంగా తయారైన పాలనను గాడిలో పెట్టి అదోగతిని అధిగమించి సంక్షేమ అభివ ృద్ధి వైపు చంద్రన్న పాలన కొనసాగుతుందని ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ తెలిపారు. బుధవారం వింజమూరు మండలం ఊటుకూరు పంచాయతీ తక్కెళ్ళపాడు ఎస్సీ కాలనీ నందు జరుగుతున్న పింఛన్లు పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే కాకర్ల సురేష్ పాల్గొన్నారు. పెన్షన్ దార్ల ఇంటి వద్దకు వెళ్లి వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకుని ఆయన చేతుల మీదుగా పింఛన్లను పంపిణీ చేశారు. అదేవిధంగా గ్రామంలో 370 మీటర్ల సిసి రోడ్ అవసరముందని గ్రామస్తులు తెలి యపరచగా రోడ్డుకు ఆమోదం తెలిపి, అధికారులతో మాట్లాడి రోడ్డును మంజూరు చేయించారు. అదేవిధంగా నీటి సమస్య వివరించగా సంబంధిత అధికారులకు సమస్యను పరిష్క రించాలని ఆదేశించారు. నియోజకవర్గ వ్యాప్తంగా 13 వేలకు పైగా ఇళ్ల నిర్మాణం పూర్తి చేయడమే లక్ష్యంగా పర్వేక్షణ జరు గుతున్నట్లు తెలిపారు. ఈ సందరరేగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్, సారథ్యంలో రాష్ట్రం అన్ని రంగాలలో అభివ ృద్ధి చెందుతుందని తెలిపారు. విశాఖ పట్టణానికి గూగుల్ డేటా సెంటర్ రావడం మన రాష్ట్ర అద ృష్టం అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు పింఛన్లు పంపిణీ కార్యక్రమం వేగవంతంగా జరుగుతుందని అందులో నేను కూడా పాలు పంచుకోవడం ఆనందంగా ఉందన్నారు. నియోజకవర్గంలో పారిశ్రామిక రంగాన్ని అభివ ృద్ధి చేసి ఉపాధి కల్పనకు క ృషి చేస్తున్నట్లు తెలిపారు. అందులో తొలి అడుగు పడిందని దీని తర్వాత మరిన్ని అడుగులు పడతాయన్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా 39,665 పెన్షన్లు పంపిణీ జరుగుతుందన్నారు. ప్రతి నెల సుమారు రెండు కోట్ల రూపాయలు ప్రభుత్వం ద్వారా 39 వేల కుటుంబాలకు లబ్ధి చేకూర్తుందన్నారు. ఎన్నికలలో ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ ఒకటిన్నర సంవత్సరం కాలంలో చంద్రన్న పాలన సూపర్ సిక్స్ పథకాలతో సూపర్ సక్సెస్ అయిందన్నారు. నూతన సంవత్సర వేడుకలను శాంతియుతంగా జరుపుకోవాలని, వేడుక సంతోషాన్ని ఇవ్వాలే గాని, సమస్యలు రాకూడదని, ఆ విధంగా అందరం ముందుకు నడవాలని, భోగి,సంక్రాంతి, కనుమ, పండుగ సుఖసంతోషాలు భోగభాగ్యాలను ఇవ్వాలని మనసారా కోరుకుంటూ.. నూతన సంవత్సరం మరియు సంక్రాంతి శుభాకాంక్షలు నియోజకవర్గ ప్రజలకు నాయకులకు అధికారులకు అనధికారులకు ఎమ్మెల్యే తెలియజేశారు. గ్రామానికి చేరుకున్న ఎమ్మెల్యే శ్రీ కాకర్ల సురేష్ గారిని గ్రామ నాయకులు జనసేన నాయకులు శాలువాలుతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ గూడా నర్సారెడ్డి, ఎంపీపీ ఆనంగి రమణయ్య, క్లస్టర్ ఇంచార్జ్, చేబ్రోలు వసంతరావు, కో క్లస్టర్, పాములపాటి మాల్యాద్రి, సొసైటీ డైరెక్టర్ కోడూరు నాగిరెడ్డి, సీనియర్ నాయకులు, ఏగినేని శ్రీనివాసులు నాయుడు, కొండపల్లి వెంకటేశ్వర్లు నాయుడు, దుద్దుగుంట శ్రీనివాసులు రెడ్డి, గ్రామ నాయకులు, నాగభూషణం, అంకి పెద్దయ్య, నాగేశ్వరావు, ఎంపీడీవో శ్రీనివాసులు రెడ్డి, ఈ ఓ పి ఆర్ డి కొప్పర్తి రామారావు, పంచాయతీ సెక్రెటరీ, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ భరోసా లబ్ధిదారులకు ముందస్తు సాయం

తెలుగుదేశం నేతల ఆధ్వర్యంలో జమ్మలబండలో పెన్షన్ పంపిణీ

పెన్షన్ ముందే - అవ్వతాతల ముఖాల్లో చిరునవ్వు





**గుడిబండ, (ప్రజా జ్యోతి) డిసెంబరు 31 :** గుడిబండ :మండలం పరిధిలోని జమ్మలబండ పంచాయతీలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమాన్ని ఒకరోజు ముందుగానే నిర్వహించారు. టీటీడీ పాలక మండలి సభ్యులు, మడకశిర ఎమ్మెల్యే, సత్యసాయి జిల్లా అధ్యక్షులు ఎంఎస్ రాజు, రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ ఎమ్మెల్సీ, నియోజకవర్గ ఇన్చార్జ్ గుండుమల తిప్పేస్వామి ఆదేశాల మేరకు రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ మూర్తి సూచనలతో ఈ కార్యక్రమం చేపట్టారు.ఈ సందరరేగా మండల ప్రధాన కార్యదర్శి శ్రీనాథ్ మూర్తి ఆధ్వర్యంలో అవ్వతాతలు, వికలాంగులకు పెన్షన్ డబ్బులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు భోజన్న, ఈ.యస్. మంజునాథ్, వార్డు మెంబర్ తిప్పేస్వామి, శివలింగప్ప, పుట్ట లింగప్ప, ఫీల్డ్ అసిస్టెంట్ రమేష్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.లబ్ధిదారులు ముందుగానే పెన్షన్ అందుకోవడంతో సంతోషం వ్యక్తం చేశారు.

## ప్రత్తిపాడు నియోజకవర్గ MLA శ్రీ మతి వరుపుల సత్య ప్రభ రాజా గారు ఆదేశాల మేరకు.



ఈ రోజు ప్రత్తిపాడు గ్రామం లో ఈ నెలలో వచ్చిన సామాజిక పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గుని ఇంటింటికి పెన్షన్ అందజేసిన %చీణూ% కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గున్నారు....

## అనంతసాగరంలో ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ.



**అనంతసాగరం డిసెంబర్ 31,ప్రజా జ్యోతి న్యూస్:** ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ కార్యక్రమంలో భాగంగా బుధవారం అనంతసాగరం మండలం కొత్తపల్లిలో మండల తెలుగు రైతు అధ్యక్షులు చల్లా చంద్రశేఖర్ రెడ్డి, గౌరవరంలో టీడీపీ మండల ప్రధాన కార్యదర్శి, సర్పంచ్ శాఖమూరి సుబ్బారావు, చిలకలమర్రిలో జిల్లా టీడీపీ పార్లమెంట్ కార్యదర్శి మునగపాటి సునీత పాల్గొని లబ్ధిదారులకు ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ చేశారు..

# ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమం.



**వరికుంటపాడు డిసెంబర్ 31 (ప్రజా జ్యోతి న్యూస్) :** వరికుంటపాడు మండలంలోని కాకొల్లువారిపల్లి గ్రామంలో, ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు గారు కూటమి ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఎన్టీఆర్ భరోసా పెన్షన్ కార్యక్రమం. .ఉదయగిరి నియోజకవర్గ శాసన సభ్యులు గౌరవనీయులు కాకర్ల సురేష్ గారి ఆదేశాల మేరకు వరికుంటపాడు మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు చంద్రా మధుసూదనరావు గారు, తెలుగుదేశం పార్టీ క్రైస్తవ విభాగ నెల్లూరు పార్లమెంటు అధ్యక్షులు, డా.ఓబుళాపురం ప్రసన్నకుమార్ గారి సూచలతో,టిడిపి యువ నాయకులు ఓబులాపురం దేవానంద్ రెడ్డి మరియు సచివాలయం సిబ్బంది, ఉదయం 6:00 గంటల నుండి పెన్షన్ దారుల ఇంటి వద్దకు వెళ్లి పెన్షన్ పంపిణీ చేయడం జరిగింది. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి నిర్వాసితుడికి న్యాయం జరిగే వరకు పోరాటం

### జిల్లా కమిటీ సభ్యులు మేకల నాగేశ్వరావు స్పష్టం



**కూనవరం,డిసెంబర్ 31 (ప్రజాజ్యోతి) :** కూనవరం మండలంలోని శ్రీ మార్త శ్రీరామ్మూర్తి భవన్‌లో సీపీఎం పార్టీ మండల కమిటీ సమావేశం ఆవుల ఉపేంద్ర అధ్యక్షతన బుధవారం నిర్వహించారు.ఈ సమావేశంలో జిల్లా కమిటీ సభ్యులు మేకల నాగేశ్వరావు ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,మండలంలోని ప్రతి నిర్వాసితుడికి న్యాయం జరిగే వరకు సీపీఎం పార్టీ నిర్విరామంగా పోరాటం చేస్తుందని స్పష్టం చేశారు.మండలంలో మొత్తం 48 గ్రామాలు ముంపు ప్రభావానికి లోనవుతుంటే, కేవలం 9 గ్రామాలకే ముంపు గ్రామాలుగా గుర్తించడం అన్యాయమని విమర్శించారు. వాస్తవ పరిస్థితులను పరిగణలోకి తీసుకుని అన్ని గ్రామాలకు సమాన న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.కొన్ని గ్రామాల్లో అనర్హులను అర్హులుగా గుర్తించడం వల్ల నిజమైన అర్హులు తీవ్రంగా నష్టపోతున్నారని పేర్కొన్నారు. ఇప్పటివరకు నిర్మించిన ఆర్ అండ్ ఆర్ కాలనీలు నివాసయోగ్యంగా లేవని,కనీస మౌలిక సదుపాయాలైన తాగునీరు,విద్యుత్, రహదారులు కూడా లేవని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రతి ఏటా వచ్చే వరదలతో ఈ ప్రాంత ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ప్రభుత్వం వెంటనే మండలంలోని అన్ని గ్రామాలకు ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీతో పాటు సమగ్ర పరిహారం అందించాలన్నారు. అలాగే 18 సంవత్సరాలు నిండిన ప్రతి యువతి, యువకుడికి ప్రత్యేక ప్యాకేజీ ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఈ డిమాండ్లు నెరవేరకపోతే రానున్న కాలంలో నిర్వాసితుల తరపున తీవ్ర ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు.ఈ సమావేశంలో జిల్లా కమిటీ సభ్యులు పాయం సీతారామయ్య,మండల కార్యదర్శి బాబు బొర్రయ్య, ఆవుల మురళి,సీనియర్ నాయకులు తలగాని నాగరాజు, సర్పంచ్ బొగ్గా వెంకమ్మ, ఎంపీటీసీ జయసుధ,కర్నాటి శ్రీనివాసరావు,మడెం బాబు, తెల్లం తమ్మయ్య, కొండా ఈశ్వర్లు, ఉయిక కన్నయ్య, గుండం బాబురావు,మడకం రమ్య తదితరులు పాల్గొన్నారు.


# సామాజిక భద్రతే ప్రభుత్వ లక్ష్యం.

### జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా



**నెల్లూరు, డిశంబర్ 31 నెల్లూరు జిల్లా ప్రతినిధి ప్రజాజ్యోతి :**సామాజిక భద్రతే ప్రభుత్వ లక్ష్యమని ఎటువంటి పని చేయలేని స్థితిలో ఉన్నవారు, నిరాదరణకు గురైన అభాగ్యులను ఆదుకునేందుకే ప్రభుత్వం ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్లను అందిస్తున్నట్లుగా జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా తెలిపారు.బుధవారం నగరంలోని 34వ వార్డు ప్రగతినగర్ లోని మంచానికే పరిమితమైన ఉన్న రోగి సయ్యద్ జాన్ బి కు ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్ మొత్తం పదిహేను వేల రూపాయలను కలెక్టర్ అందజేశారు. అలాగే గౌతమి నగర్ పరిధిలోని దివ్యాంగుడు జమీర్ కు ఆరు వేల రూపాయలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సామాజిక పెన్షన్లను అందించడం లాంటి సంక్షేమ కార్యక్రమాలను ప్రభుత్వ భాధ్యతగా భావించి అందజేస్తుందన్నారు. ఎటువంటి పని చేయలేని స్థితిలో ఉన్నవారిని, నిరాదరణకు గురైన అభాగ్యులను ఆదుకోవడం కోసమే సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నామన్నారు. నూతన సంవత్సరం రాక సందర్భంగా ఒక రోజు ముందుగానే పెన్షన్ అందజేయడంతో లబ్ధిదారులు ఆనందపరవసులయ్యారు.

# ప్రజల అందరికి నూతన సంవత్సర శుభాకాంక్షలు



**డోన్ ప్రజా జ్యోతి:** నూతన సంవత్సర సందర్భంగా డోన్ నియోజకవర్గ శాసనసభ్యులు కోట్ల జయసూర్య ప్రకాష్ రెడ్డి డోన్ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నేడు ఉదయం 9:00 గంటల నుండి అందుబాటులో ఉంటారు.ఈ సందర్భంగా ఉమ్మడి కర్నూలు జిల్లా ప్రజలు, అధికారులు, నాయకులు, పార్టీ కార్యకర్తలు, అభిమానులు శుభాకాంక్షలు తెలియజేయుటకు విచ్చేసే వారందరికీ ఒక చిన్న విన్నపం దయచేసి పూల దండలు, పూల బొకేలు, శాలువాలు లేదా బాణసంచాలు తీసుకురావద్దని మనవి.వాటికి బదులుగా, మీ అభిమానాన్ని వ్యక్తపరచే విధంగా విద్యార్థులకు ఉపయోగపడే ఎగ్జామ్ ప్యాడ్స్, నోటుబుక్స్, పెన్నులు, కామ్ బాక్స్‌లు తదితర వస్తువులు అందిస్తూ నూతన సంవత్సర వేడుకల్లో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా కోరుచున్నాము.

# నూతన సంవత్సరం వేడుకలపై గుడిబండ పోలీసుల కఠిన నిబంధనలు

### మద్యం సేవించి వాహనాలు నడిపితే కేసులు - ఎస్సై రాజకుల్లాయప్ప హెచ్చరిక
### నూతన సంవత్సరం రాత్రి ప్రత్యేక చెకింగ్ - వాహనాలు సీజ్

**గుడిబండ, డిసెంబర్ 31 (ప్రజా జ్యోతి):** గుడిబండ: మండల కేంద్రంలో 2026 నూతన సంవత్సర వేడుకలను శాంతియుతంగా, సురక్షితంగా జరుపుకోవాలని కోరుతూ గుడిబండ పోలీసు శాఖ పలు కఠిన నిబంధనలను అమలు చేస్తోంది. ప్రజల ప్రాణాలు, ఆస్తుల భద్రత ద ృష్టిలో ఉంచుకుని ట్రాఫిక్ నియమాలను తప్పనిసరిగా పాటించాలని ఎస్సై రాజకుల్లాయప్ప విజ్ఞప్తి చేశారు. విలేకరులతో మాట్లాడిన ఆయన, మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల ప్రాణాపాయకర రోడ్డు ప్రమాదాలు సంభవించే అవకాశముందని తెలిపారు. అటువంటి ఘటనలను అరికట్టేందుకు జిల్లా వ్యాప్తంగా ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు వెల్లడించారు. మద్యం సేవించి వాహనం నడిపితే మోటారు వాహనాల చట్టం - 1988 సెక్షన్ 185 ప్రకారం కేసులు నమోదు చేస్తామని, మొదటి నేరానికి ?10,000 జరిమానా లేదా 6 నెలల జైలు, పునరావ ృత నేరానికి ?15,000 జరిమానా లేదా 2 సంవత్సరాల జైలు విధిస్తామని హెచ్చరించారు. డ్రైవింగ్ లైసెన్సు సస్పెన్షన్ లేదా రద్దు కూడా జరిగే అవకాశం ఉందని పేర్కొన్నారు.నూతన సంవత్సరం రాత్రి ప్రత్యేక చెకింగ్ నిర్వహించనున్నట్లు ఎస్సై తెలిపారు. డ్రంక్ డ్రైవింగ్, ర్యాష్ డ్రైవింగ్, బైక్ రేసింగ్, వీలింగ్, స్టంట్లు, అధిక శబ్దం చేసే సైలెన్సర్ల వినియోగం వంటి ఉల్లంఘనలకు పాల్పడితే వాహనాలను సీజ్ చేసి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. మైనర్లు వాహనాలు నడిపితే వాహనాలను సీజ్ చేయడంతో పాటు తల్లిదండ్రులపై కూడా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.హెల్మెట్, సీటుబెల్ట్ ధరించడం తప్పనిసరి అని, స్పీడ్ లిమిట్ మించితే చర్యలు తప్పవని తెలిపారు. పటాకులు కాల్చడం, డీజేలు ఏర్పాటు చేయడం, మద్యం సేవించి గొడవలు, రోడ్లపై కేకులు కట్ చేయడం, ట్రిబుల్ రైడింగ్, అధిక శబ్దంతో వాహనాలు నడపడం వంటి చర్యలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.ట్రాఫిక్ నిబంధనలకు విరుద్ధంగా వీడియోలు, రీల్స్ సోషల్ మీడియాలో పోస్ట్ చేసినా కేసులు నమోదు చేస్తామని జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ ఐపీఎస్ సూచించినట్లు ఎస్సై తెలిపారు. "నూతన సంవత్సర వేడుకలను బాధ్యతాయుతంగా, శాంతియుతంగా, సురక్షితంగా జరుపుకోవాలి. మీ భద్రతే మా లక్ష్యం" అని ఎస్సై రాజకుల్లాయప్ప ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

### జిల్లా కలెక్టర్ - ఎమ్మెల్యే

**బాపట్ల డిసెంబర్ 31 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి) :** పేదలు, నిరుపేదల జీవన భద్రతే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పథకాలను సమర్థవంతంగా అమలు చేస్తోందని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ వాసుదేవ తెలిపారు. ఇంకొల్లు మండలం ఇంకొల్లు గ్రామ పంచాయతీ కార్యాలయంలో బుధవారం నిర్వహించిన ఎన్టీఆర్ భరోసా పథకం నగదు పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా లబ్ధిదారులకు పింఛన్లు పంపిణీ చేయడంతో పాటు, పంచాయతీ కార్యాలయ ఆవరణలో దాతల సహకారంతో రూ.4 లక్షల వ్యయంతో నిర్మించిన నూతన వేదికను పర్చూరు శాసన సభ్యులు ఏలూరి సాంబశివరావుతో కలిసి ప్రారంభించారు. అనంతరం ప్రభుత్వ పాఠశాల ప్రాంగణంలో మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణపై సందేశం ఇచ్చారు.కలెక్టర్ మాట్లాడుతూ, వ ృద్ధులు, వికలాంగులు, విధవలకు పింఛన్లు వారి ఆత్మగౌరవంతో జీవించేందుకు దోహదపడుతున్నాయన్నారు. వ ృద్ధ తల్లిదండ్రులను పిల్లలు నిర్లక్ష్యం చేయకుండా పరామర్శించాలన్నారు. నూతన సంవత్సరంలో బాపట్ల జిల్లా పరిపాలనా పరంగా మరింత బలోపేతం అవుతుందన్నారు. జిల్లాలో మండలాల సంఖ్య 20కు చేరడం, అద్దంకి నియోజకవర్గంలో ఆర్డీవో కార్యాలయం ఏర్పాటు కావడం శుభపరిణామమని పేర్కొన్నారు.వ్యవసాయ రంగంపై మాట్లాడుతూ, బ్లాక్ బర్లీ పొగాకును ప్రభుత్వం ప్రణాళికాబద్ధంగా కొనుగోలు చేసిందని, మిగిలిన పరిమిత పరిమాణంపై ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపుతున్నామని తెలిపారు. రైతులు ప్రత్యామ్నాయ పంటల వైపు దృష్టి సారించాలని, ముఖ్యంగా మొక్కజొన్న సాగు లాభదాయకమని సూచించారు. పత్తి రైతుల సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుని గుంటూరు కొనుగోలు కేంద్రంలో కొనుగోలు ప్రారంభించామని తెలిపారు. యూరియా ఆర్ఎస్‌కేలు, రైతు సహకార సంఘాల్లో అందుబాటులో ఉందన్నారు.మార్టూరు మండలంలో ఎంఎస్ఎంఈ పార్కు ఏర్పాటు, ఇంకొల్లు మండలంలో ఆటోనగర్ ఏర్పాటు చర్యల్లో ఉన్నామని తెలిపారు. ప్రతి నెలా ఉద్యోగ మేళాలు నిర్వహించి యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న పర్చూరు శాసనసభ్యులు ఏలూరి సాంబశివరావు మాట్లాడుతూ, ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సమర్థంగా అమలు చేస్తున్నారని తెలిపారు. నూతన సంవత్సరం సందర్భంగా ముందుగానే పింఛన్లు పంపిణీ చేయడం అభినందనీయమన్నారు. శాశ్వత తాగునీటి సమస్య పరిష్కారం, ఆరోగ్య కేంద్రం నిర్మాణం, పర్చూరు--ఇంకొల్లు రోడ్డు అభివ ృద్ధికి చర్యలు తీసు కోవాలని కలెక్టర్‌ను కోరారు.మాల కార్పొ రేషన్ చైర్మన్ విజయకుమార్, చీరాల ఆర్డీవో చంద్రశేఖర్, ఉప కలెక్టర్ లవన్న, మండల ప్రత్యేక అధికారి రమేష్ బాబు, ఏఎంసీ చైర్మన్ వెంకట్రావు అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



# జిల్లా అభివృద్ధే ప్రధాన లక్ష్యంగా సమగ్ర చర్యలు

### జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల

**డిసెంబర్ 31 నెల్లూరు జిల్లా ప్రతినిధి ప్రజాజ్యోతి :** జిల్లా అభివ ృద్ధిని లక్ష్యంగా తీసుకుని వ్యవసాయం, రెవెన్యూ, పరిశ్రమలు, గ ృహ నిర్మాణం తదితర కీలక రంగాల్లో సమగ్ర చర్యలు చేపడుతున్నట్లు జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల తెలిపారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని తిక్కన ప్రాంగణంలో జేసి మొగిలి వెంకటేశ్వర్లు, డిఆర్వో విజయ కుమార్ ..లతో కలసి ఆయన ప్రెస్ మీట్ నిర్వహించారు.ఈ కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ప్రైమరీ సెక్టార్ విభాగంలో తాను కలెక్టర్గా బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి ఇప్పటివరకు చాలా మార్పులు తీసుకుని వచ్చామని ముఖ్యంగా అగ్రికల్చరల్ విభాగంలో ఛాంపియన్ ఫార్మర్ అనే కాన్సెప్టును తీసుకురావడం జరిగింది అన్నారు. ఈ విషయం రాష్ట్ర ముఖ్యమంత్రి ద ృష్టికి వెళ్లి రాష్ట్రస్థాయిలో అమలు చేసే విధంగా జరిగిందన్నారు. వ్యవసాయ శాఖలో శాస్త్రవేత్తల సలహాలను సూచనలను రైతులు తీసుకునే విధంగా తన చర్యలు తీసుకోవడం జరిగిందని వాట్సాప్ నెంబర్లను కూడా అందుబాటులో ఉంచడం జరిగింది అన్నారు. రైతులు ఏ పంటలు వేయాలి, ఏ రకమై పెస్టిసైట్స్ ,ఫర్టిలైజర్లు వాడాలి తదితర అంశాలలో నిపుణత కలిగిన శాస్త్రవేత్తలు సలహాలు అందిస్తారని తదనుగుణంగా రైతులు అధిక దిగుబడులతో పాటు ఆర్థిక లబ్ధి పొందవచ్చు అన్నారు. జిల్లాలో ధాన్య సేకరణ ప్రక్రియ 15 ఫిబ్రవరి-2026 నుంచి మార్చి 31 వరకు ఉంటుందని తదుపరి ఏప్రిల్ -1,2026 నుంచి మే -2026 వరకు ప్రభుత్వం నుండి అనుమతితో ధాన్య సేకరణ జరుగుతుందన్నారు.

**ప్రజా సమస్యల పరిష్కార వేదిక:** ప్రజా సమస్యల పరిష్కార వేదికపై ప్రతి సోమవారం నిర్వహించే గ్రీవెన్స్ డే రోజు అధిక శాతం రెవెన్యూ విభాగం మరియు భూ సంబంధిత సమస్యలు వస్తూ ఉంటాయని రాష్ట్రంలో ప్రజా సమస్యల పరిష్కారంలో నెల్లూరు జిల్లా ఏడో స్థానంలో ఉందన్నారు. పి జి ఆర్ ఎస్ లో వచ్చే అర్జీలను పరిష్కరింపదగినవి తక్షణమే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. కొన్ని కొన్ని సమస్యలు చాలా పురాతనమైన కూడా వస్తూ ఉంటాయని ఆయన ఈ సందర్భంగా తెలియజేశారు. వచ్చే నెల నుండి గ్రామాలలో క్షేత్రస్థాయిలో పర్యటించడం జరుగుతుందని ఆయన తెలిపారు.

**గ్రీన్ ఫీల్డ్ విమానాశ్రయం ఏర్పాటు::** జిల్లాలోని దగదర్తి వద్ద ఏర్పాటు చేయనున్న గ్రీన్ ఫీల్డ్ విమానాశ్రయనికి సంబంధించి భూ సేకరణ ప్రక్రియ పూర్తి అయిందని ఆయన తెలిపారు. ఈ ప్రక్రియలో గత కలెక్టర్ శ్రీ ఓ. ఆనంద్ గారు క ృషి చాలా ఉందని తదుపరి తాను పదవీ బాధ్యతలు చేపట్టిన నుంచి దానిని ముందుకు తీసుకుని వెళ్లడం జరిగిందన్నారు. ఈ విషయము క్యాబినెట్ లో కూడా చర్చించడం జరిగిందన్నారు. భూసేకరణ విషయంలో కొన్ని కోర్టు కేసులు ఉన్నప్పటికీ మరియు ప్రైవేట్ నుంచి ప్రైవేట్ సమస్యలు ఉన్నప్పటికీ వాటిని అధిగమించి భూసేకరణ ప్రక్రియ చేయడం జరిగిందన్నారు. అది ఒక గొప్ప విజయం అని తెలిపారు.



**ఇండోసోల్ పరిశ్రమ::** ఇండో సెల్ పరిశ్రమ స్థాపన గురించి మాట్లాడుతూ పరిశ్రమ స్థాపనకు 1200 ఎకరాలు అందజేయడం జరిగిందని భూసేకరణ సమస్యలను పరిష్కరించడం జరిగిందన్నారు. బిపిసిఎల్ సంస్థ ఏర్పాటుకు 6000 ఎకరాలు సేకరించామని అందులో సేకరించిన 3000 ఎకరాలు నియోజకవర్గ పునర్విభజనలో భాగంగా ఒంగోలు జిల్లా కందుకూరుకు చెందినవని మిగతా 3000 ఎకరాలు నెల్లూరులోని కావలి డివిజన్లో రెండు గ్రామాల్లో ఉన్నాయని ఆయన తెలిపారు. రానున్న రోజులలో భూసేకరణ ప్రక్రియను వేగవంతం చేసి ఫిబ్రవరి మార్చినాటికి సంస్థకు అందజేయడం జరుగుతుందన్నారు. పెండింగ్లో ఉన్న సమస్యలను త్వరితగతిన పరిష్కరించడం జరుగుతుందన్నారు. అంతేకాకుండా రానున్న రోజులలో మరిన్ని ప్రాజెక్టులు వచ్చే విధంగా క ృషి చేయడం జరుగుతుందని తెలిపారు.

**పేదలకు సొంత ఇల్లు ఏర్పాటు:-** పేదల సొంత ఇల్లు ఏర్పాటుకు ఏర్పడిన పలు సమస్యలను రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ.నారా చంద్రబాబు నాయుడు ద ృష్టికి ద ృష్టికి తీసుకురావడం జరిగింది అన్నారు. ప్రజలకు ఇబ్బంది లేకుండా అవసరమైన చర్యలు తీసుకోమని ముఖ్యమంత్రి చెప్పారన్నారు. రానున్న 15/ 20 రోజులలో సమస్యలను అధిగమించి రానున్న ఉగాది నాటికి అందరికీ ఇల్లులు అందేలా క ృషి చేయడం జరుగుతుందన్నారు. కలెక్టర్ సిస్టం శాశ్వతమైనదని అందులో కలెక్టర్ పోస్టు తాత్కాలికమన్నారు. తాను వచ్చిన 100 రోజులలో జిల్లా అభివ ృద్ధికి క ృషి చేయడం జరిగింది అన్నారు. ఇంకా రెండు సంవత్సరాల కాల పరిమితులు 600 రోజులు ఉన్నాయని, రానున్న రోజులలో జిల్లా అభివ ృద్ధికి తన వంతు క ృషి చేయడం జరుగుతుందన్నారు. జిల్లా అభివ ృద్ధికి పాత్రికేయులు తమ వంతు సలహాలను అందించాలని ఈ సందర్భంగా ఆయన కోరారు. పలువురు పాత్రికేయులు మాట్లాడుతూ మ్యుటేషన్, ఫైల్స్ క్లియరెన్స్, పరిష్కార వేదికలో వచ్చే సమస్యల పరిష్కారం, ఇథనాల్ పరిశ్రమల ఏర్పాటు తదితర అంశాలపై ప్రశ్నలు సంధించారు. దీనిపై కలెక్టర్ స్పందిస్తూ తమ ద ృష్టికి వచ్చిన వాటిని పరిష్కరించడం జరుగుతుందని పాత్రికేయులు సూచించిన సలహాలను పరిగణలోకి తీసుకోవడం జరుగుతుందని తదనగుణంగా అవసరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. జిల్లాలో అధికారులతో మంచి టీం ఉన్నదని అనుభవజ్ఞులైన అధికారులు ఉన్నారని ఆయన జిల్లా యంత్రాంగాన్ని కొనియాడారు.ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ మొగిలి. వెంకటేశ్వర్లు, జిల్లా రెవెన్యూ అధికారి విజయ్ కుమార్, పలువురు పాత్రికేయులు తదితరులు పాల్గొన్నారు.. కార్యక్రమం అనంతరం నూతన సంవత్సర%శీ% సందర్భంగా పాత్రికేయులకు శుభాకాంక్షలు తెలుపుతూ నూతన సంవత్సర డైరీ లు అందజేశారు.

# వరుస దొంగతనాల నిందితుడి అరెస్ట్

# రూ.16 లక్షల చోరీ సొత్తు రికవరీ

**గుంటూరు డిసెంబర్ 31 (ప్రజాజ్యోతి ప్రతినిధి):** గుంటూరు జిల్లా కొల్లిపర పోలీస్ స్టేషన్ పరిధిలో వరుసగా చోటు చేసు కున్న నాలుగు దొంగతనాల కేసులను ఛేదించిన పోలీసులు అంతరాష్ట్ర దొంగను అరెస్ట్ చేసి భారీ మొత్తంలో చోరీ సొత్తును స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసులో మొత్తం రూ.16 లక్షల విలువైన 96 గ్రాముల బంగారు ఆభరణాలు, 500 గ్రాముల వెండి ఆభరణాలు, రూ.5 వేల నగదును రికవరీ చేసినట్లు జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ ఐపీఎస్ తెలిపారు. మం గళవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఎస్పీ మాట్లాడుతూ, కొల్లిపర మండలం మున్నంగి గ్రామానికి చెందిన మర్రి శివగోపి ఇంట్లో ఈ నెల 19న జరిగిన దొంగతనంపై ఫిర్యాదు అందిన వెంటనే కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు చెప్పారు. సీసీ కెమెరాల ఆధారంగా అనుమానాస్పదంగా బైక్‌పై తిరుగుతున్న వ్యక్తిని గుర్తించి, సాంకేతిక పరిజ్ఞానం సహాయంతో నిందితుడిని గుర్తించినట్లు వివరించారు. ఈ దర్యాప్తులో పెనుగొండ మల్లికార్జున రెడ్డి ఏ మల్లి (23), భీమవరం గ్రామం, వత్సవాయి మండలం, ఎన్టీఆర్ జిల్లా నివాసి ఈ దొంగతనాలకు పాల్పడినట్లు తేలింది. అతడిని అదుపులోకి తీసుకుని విచారించగా, కొల్లి పరతో పాటు తెనాలి రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో రెండు, మేడికొండూరు పోలీస్ స్టేషన్ పరిధిలో ఒక దొంగతనం చేసినట్లు ఒప్పుకున్నాడు. బీటెక్ చదివిన నిందితుడు ఆన్‌లైన్ బెట్టింగులకు అలవాటు పడి అప్పుల్లో కూరుకుపోయి, సుల భంగా డబ్బు సంపాదించాలనే ఉద్దేశంతో దొంగతనాలకు పాల్పడినట్లు పోలీసుల విచా రణలో వెల్లడైంది. ఇంటికి తాళం వేసి వెళ్లిన ఇళ్లను లక్ష్యంగా చేసుకుని, అవసరమైతే తాళాలు పగలగొట్టి చోరీలు చేసేవాడని తెలిపారు. ఈ కేసును సమర్థంగా ఛేదించిన తెనాలి డీఎస్పీ బి. జనార్ధనరావు, తెనాలి రూరల్ సీఐ ఎస్‌కే నాయబ్ రసూల్, కొల్లిపర ఎస్సై ప్రసాద్ సహా పోలీసు బృందాన్ని జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు. ప్రజలు ఇంటికి తాళం వేసి బయటకు వెళ్లే సమయంలో స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వాలని, వీలైనంతవరకు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని ఎస్పీ సూచించారు.




# రాయచోటి జిల్లా కేంద్రం మార్పుపై అన్నమయ్య జిల్లా విచ్చిన్నం చేయడం రాజకీయ కుట్రలపై భగ్గుమన్న ప్రజలు

### ఉద్యమ జ్వాలలతో దద్దరిల్లిన రాయచోటి-- ఉప్పెనలా తరలివచ్చిన జనసంద్రం

### వైఎస్ఆర్ సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన శాంతియుత ర్యాలీకి వేలాదిగా తరలివచ్చిన ప్రజలు విశేష స్పందన

### ఆత్మఘోష ర్యాలీ భారీ సక్సెస్

**రాయచోటి డిసెంబర్ 31 ప్రజా జ్యోతి :** రాయచోటి జిల్లా కేంద్రాన్ని రద్దు చేయాలన్న ప్రభుత్వ నిర?యానికి వ్యతిరే కంగా రాయచోటి ప్రాంత ప్రజలు ఉవ్వెత్తున ఎగసిపడ్డారు. జిల్లా కేంద్రాన్ని కాపాడుకోవాలన్న సంకల్పంతో వేలాదిగా ప్ర జలు రోడ్లపైకి వచ్చి, రాయచోటిని ఉద్యమ కేంద్రముగా మార్చేశారు. ప్రజాగర్జనతో పట్టణం మారుమోగింది. జిల్లా కేంద్ర తొలగింపు నిర?యాన్ని నిరసిస్తూ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన శాంతియుత ర్యాలీ సంచలనం సృష్టించింది. రాయచోటి పట్టణం ఎస్.ఎన్. కాలనీ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నుంచి చెక్‌పోస్ట్ శివాలయం, బంగ్లా వరకు సాగిన ఈ భారీ ర్యాలీలో జనసంద్రం వెల్లువెత్తింది. ఈ ఉద్యమానికి స్వచ్ఛందంగా ప్రజలు తరలిరావడం గమ నార్హం. యువత, విద్యార్థులు, మేధావులు, విద్యావం తులు, వ్యాపారస్తులు, అన్ని వర్గాల ప్రజలు, వైఎస్ఆర్ సీపీ శ్రేణులు భుజాలు కలిపి జిల్లా కేంద్ర రద్దు నిర?యాన్ని తీవ్రంగా ఖండించారు. రాయచోటి జిల్లా కేంద్రం మా హక్కు -- దాన్ని లాక్కోనివ్వం" అంటూ నినాదాలతో పట్టణం దద్దరిల్లింది. ప్రభుత్వ నిర?యం ప్రజా ఆకాంక్షలకు విరుద్ధమని, వెంటనే ఈ నిరయాన్ని వెనక్కి తీసు కోవాలని నిరసనకారులు ఘా టుగా డిమాండ్ చేశారు. రాయచోటి జిల్లా కేంద్రాన్ని తొలగించాలన్న ప్రయత్నం ప్రజా వ్యతిరేక చర్యగా అబి వరిస్తూ, అవసరమైతే ఉద్య మాన్ని మరింత ఉధృతం చేస్తామని నాయకులు హెచ్చరి ంచారు. ప్రజల సంకల్ప బలాన్ని తక్కువ అంచనా వేస్తే పరిణామాలు తప్పవని ప్రజాగర్జన స్పష్టంగా హెచ్చరించింది. నినాదాలతో దద్దరిల్లిన రాయచోటి రాయచోటి ముద్దు మదనపల్లె వద్దు, వెనుక బడిన ప్రాంతంగా జిల్లా కేంద్రంగా ఏర్పడినరాయచోటికి అన్యాయం చేయొద్దు, రాయచోటి జిల్లా మన హక్కు, జిల్లా కేంద్రంగా రాయచోటి రద్దు నిర?యం ప్రజలకు ద్రోహం,రాయచోటిని జిల్లా కేంద్రంగా తీసేస్తే ఊరుకోం ఊరుకోం!,కావాలి..కావాలి జిల్లా కేంద్రంగా రాయచోటి కావాలి,చరిత్రలో లేని అన్యాయం.. రాయచోటి పై ప్రయోగం,క్యాబినెట్ నిర?యం మారాలి..జిల్లా కేంద్రంగా రాయచోటి నిలవాలి,చంద్రబాబు గారు ఎన్నికల హామీని నెరవేర్చండి.. రాయచోటిని కొనసాగిస్తామన్న మాట నిలబెట్టుకోండి, రాయచోటి గొంతు నొక్కవద్దు..ప్రజల ఓ కను పరీక్షించొద్దు, ఈ నినాదాలతో కలిగిన ప్లే కార్డులను ర్యాలీలో ప్రజలు ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ సీపీ హిందూపురం పరిశీలకులు రమేష్ కుమార్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ ఫయాజ్ బాష, వైఎస్ఆర్ సిపి రాష్ట్ర కార్యదర్శి దేవనాధ రెడ్డి, ఎస్ ఈ సి సభ్యులు ఆవుల విషు?వర్ధన్ రెడ్డి, అఖిల భారత పంచాయితీ పరిషత్ సేక్రటరీ చిదంబర్ రెడ్డి, పార్లమెంటరీ రాష్ట్ర కార్యదర్సులు గొర్ల ఉపేంద్రారెడ్డి, పోలు సుబారెడ్డి, లక్కిరెడ్డిపల్లె ఎంపిపి మద్దిరేవుల సుధర్శన్ రెడ్డి, రామాపురం జెడ్ పి టి సి మాసన వెంకట రమణ,జిల్లా సాధన సమితి గౌరవాధ్యక్షుడు డా బయారెడ్డి, అధ్యక్షుడు నాగిరెడ్డి, సభ్యులు వి ఆర్ రెడ్డి, మండల కన్వీనర్లు మిట్టపల్లె యదుభూషన్ రెడ్డి (గాలివీడు), గోవర్ధన్ రెడ్డి (చిన్నమండెం), నవాజ్ (మున్సిపాలిటీ),ఉదయ్ కుమార్ రెడ్డి (సంబేపల్లె), గడికోట జనార్దన్ రెడ్డి (రామాపురం) , మాజీ ఎంపిపి లు అంపాబత్తిన రెడ్డెయ్య , మోటకట్ల బరుగు రెడ్డెన్న, రాయచోటి మున్సిపల్ వైస్ చైర్మన్ లు దశరథ రామిరెడ్డి, ఫయాజుర్ రెహమాన్, రాష్ట్ర కార్యదర్శి బసిరెడ్డి సిద్దారెడ్డి, వైఎస్ఆర్ సిపి మైనారిటీ జిల్లా ప్రధాన కార్యదర్శి బేపారి మహమ్మద్ ఖాన్, బిసి సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి విజయ భాస్కర్, ట్రైకార్ మాజీ చైర్మన్ గుండా సురేంద్ర, సీనియర్ నాయకులు ఎస్ కె ఖాదర్ మోహిద్దీన్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఆవుల నాగభూషన్ రెడ్డి, మాజీ వైస్ ఎంపిపి రమేష్ రెడ్డి, ఎస్ సి సెల్ రాష్ట్ర కార్యదర్శి చుక్కా అంజనప్ప, జిల్లా విద్యార్థి సంఘ అధ్యక్షుడు జంగంరెడ్డి కిషోర్ దాస్, కౌన్సిలర్లు, ఎంపిటిసి లు, సర్పంచులు, నాయకులు, కార్యకర్త లు పెద్దఎత్తున పాల్గొన్నారు.




# నూతన సంవత్సరం ముందురోజే ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ

### ఇస్లాంపేటలో లబ్ధిదారులకు పెన్షన్లు అందజేసిన ఎమ్మెల్యే నరేంద్ర వర్మ రాజు



**బాపట్ల డిసెంబర్ 31 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి) :** బాపట్ల పట్టణం ఇస్లాంపేటలో నిర్వహించిన ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో బాపట్ల నియో జకవర్గ శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు పాల్గొని లబ్ధిదారులకు పెన్షన్లు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ,నూతన సంవత్సరం జనవరి 1వ తేదీని పురస్కరించుకుని, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు పెన్షన్లను ఒకరోజు ముందుగానే, డిసెంబర్ 31వ తేదీన రాష్ట్ర ప్రభుత్వం పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 7 గంటల వరకు అధికార యంత్రాంగం సమన్వయంతో గ్రామాలు, పట్టణాలు, వార్డులు, పంచాయతీల్లో ఇంటింటికి వెళ్లి లబ్ధిదారులకు పెన్షన్లు అందజేస్తున్నామని చెప్పారు. ప్రజల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్య మని, వృద్ధులు, వికలాంగులు, వితంతువులు, పేద వర్గాలకు ఆర్థిక భరోసా కల్పించడమే ఎన్టీఆర్ భరోసా పథకం ముఖ్య ఉద్దేశమని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులందరికీ అందేలా నిరంతరం పర్యవేక్షణ కొనసాగిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బాపట్ల మున్సిపల్ కమిషనర్ రఘునాథరెడ్డి, బాపట్ల నియోజకవర్గ పరిశీలకులు బొంతు సాంబిరెడ్డి, బాపట్ల పట్టణ అధ్యక్షుడు గొలపల శ్రీనివాసరావు, వార్డు ప్రెసిడెంట్లు, అలాగే తెలుగుదేశం, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్ని ఇబ్బందులు ఉన్నా ఒకటి నే పింఛన్లు అందిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు

### పేదలకు పింఛన్ల పంపిణీ అత్యంత సంతృప్తిని ఇచ్చే కార్యక్రమం

### ముఖ్యమంత్రివర్యులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారికి యువతరం నాయకుడు భావితరాల భవిష్యత్తు నాయకుడు ఐటి విద్యాశాఖ మంత్రివర్యులు శ్రీ నారా లోకేష్ బాబుకు

### రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖ మంత్రివర్యులు శ్రీ మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గారికి మరియు రాష్ట్ర ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తూ అందరూ ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని అల్లాను తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి గాజుల ఖాదర్ బాషా ప్రార్థించారు

### గాజుల ఖాదర్ బాషా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి కుప్పం పరిశీలకులు



**రాయచోటి డిసెంబర్ 31 ప్రజా జ్యోతి :** రాష్ట్ర పార్టీ ఆదేశానుసారం గౌరవ మంత్రివర్యులు మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గారి ఆధ్వర్యంలో వీరభద్ర స్వామి దేవాలయం వీధి అమ్మవారి శాల వీధి నాదన వీధి నందు పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి గాజుల ఖాదర్ భాషా గారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారికి అభివృద్ధి పట్ల ఉన్న చిత్తశుద్ధి ఇతరులకు ఎవరికీ లేదని తెలిపారు ఎన్నో ఇబ్బందులు ఉన్నా రాష్ట్రం ఆర్థిక పరిస్థితుల్లో ఉన్నా కూడా ఒకటవ తేదీ మరియు ఆదివారం గాని పండగ దినాలు వస్తే ఒక దినం ముందుగానే పింఛన్లు అందిస్తున్న ఘనత గౌరవ ముఖ్యమంత్రివర్యులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారికి దక్కుతుందని తెలిపారు. ఏ క్కడ లేని విధంగా 50 వేల కోట్లకు పైగా ఒక పింఛన్లకే కూటమి ప్రభుత్వం పంపిణీ చేస్తుందన్నారు ప్రతి ఇంటికి సంక్షేమంలో రోల్ మోడల్ గా నిలిచారని రాష్ట్ర ప్రగతి కోసం చంద్రబాబు ఎంతో కృషి చేస్తున్నారని తెలిపారు వృద్ధులు వితంతువులు వికలాంగులు దీరకాల వ్యాధిగ్రస్తులు ఎంతో సంతోషంగా ఉన్నారని చెప్పారు.

# పోలవరం జిల్లా ఏర్పాటు హర్షనీయం

## బిజెపి చింతూరు డివిజన్




**చింతూరు డిసెంబర్ 31 ప్రజా జ్యోతి :** పోలవరం పేరుతో రంపచోడవరం కేంద్రంగా 12 మండలాలను పోలవరం జిల్లాగా రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి చంద్రబాబు గారి కూటమి ప్రభుత్వము ఏర్పాటు చేయడం పట్ల బిజెపి చింతూరు డివిజన్ కమిటీ తన హర్షాన్ని వ్యక్తం చేశారు ఈరోజు బిజెపి ఎస్టీ మార్చ రాష్ట్ర నాయకులు పాయం వెంకయ్య పార్టీ జిల్లా కార్యదర్శి మోదుగు పెరమయ్యే పార్టీ మాజీ మండలాధ్యక్షులు డివిఎస్ రమణారెడ్డి సీనియర్ నాయకులు శ్రీమతి గంధం జయలక్ష్మి తదితరులు చింతూరులో పత్రికా విలేకరుల సమావేశంలో తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు సీనియర్ నాయకులు కట్ట ముత్తయ్య బిజెపి జనసేన తెలుగుదేశం ఆధ్వర్యంలో గత ఎన్నికల వాగ్దానాన్ని నెరవేర్చారన్నారు రాష్ట్రంలో పోలవరం నిర్వాసితులకు కూటమి ప్రభుత్వం న్యాయం చేసిందన్నారు పేదలకు ఇండ్ల కాలనీల నిర్మాణంతో పాటు కేంద్ర ప్రభుత్వం 90% సబ్సిడీతో పశువులు మరియు కోళ్లు మరియు గేదెలను పేదలకు ఇస్తుందన్నారు కొంతమంది తమ ఉనికి కోసం కూటమి ప్రభుత్వంపై నిందలు మోపడం మానుకోవాలన్నారు ఈ కార్యక్రమంలో బిజెపి యువ నాయకులు ముటా మల్లేష్ శ్యామల లక్ష్మణరావు ఏరా అంకుశం రాజకుమార్ శ్యామల జోగారావు తదితరులు పాల్గొన్నారు

# 22 వార్డులు ఎన్టీఆర్ భరోసా

### సామాజిక భద్రత పింఛన్ పంపిణీ చేసిన కూటమి నాయకులు



**గుంతకల్లు డిసెంబర్ 31 (ప్రజా జ్యోతి):** ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం మరియు ఆయన సోదరుడు టిడిపి గుంతకల్లు మండలం ఇన్చార్జి గుమ్మనూరు నారాయణ స్వామి ఆదేశాల మేరకు గుంతకల్లు పట్టణంలోని 22వ వార్డు ఇన్చార్జి మాజీ కౌన్సిలర్, గుంతకల్లు పట్టణ ఉపాధ్యా యురాలు గుత్తి యాస్మిన్, మాజీ పట్టణ ప్రధాన కార్యదర్శి గుజిరి మమ్మద్ ఖాజా,కె. వలి భాష , వి.రహంతుల్లా, గుజిరి సేపుల్ల, కొలిమి రామాంజనే యులు,గుజిరి సురేష్, మజ్దూ ర్ ఆధ్వర్యంలో బుధవారం ఉదయం 6 గంటల నుండే సచివాలయం సిబ్బంది అధికారులుతో ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రత పింఛన్ పంపిణీ చేయడం జరిగినది. వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ప్రజల అవసరాలకు ప్రాధాన్యత ఇస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ భరోసా పింఛని కార్యక్రమంలో పాల్గొన్న రాజంపేట పార్లమెంట్ ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి పిల్లిండ్ల మహేష్



**రామాపురం డిసెంబర్ 31 ప్రజా జ్యోతి :** శ్రీ మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి రాష్ట్ర రవాణా యువత మరియు క్రీడల శాఖ మంత్రివర్యులు ఆదేశం మేరకు పింఛని కార్యక్రమంలో సరస్వతి పల్లె గ్రామప ంచాయతీ కార్యదర్శి అతని సిబ్బ ందితో కలిసి పాల్గొన్న రాజంపేట పార్లమెంట్ ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి పిల్లిం డ్ల మహేష్ ఆయనతోపాటు ఈ కార్యక్రమంలో పాల్గొన్న టిడిపి కార్యకర్తలు వెంకట రమణ నారాయణస్వామి నాగులయ్య గంగులయ్య ఆది నారాయణ ప్రియతమ నాయ కుడు మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇచ్చిన మాట కోసం కట్టుబడి ఉంటాడని అందుచేత నెలకు సంబంధించి రూపాయలు మరియు 4000 రూపాయలు కలిపి ఇవ్వడం జరుగుతుంది ఈ ఘనత మన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకే దక్కుతుందని ఆయన పేర్కొన్నారు ఈ పింఛన్ కార్యక్రమము సరస్వతి గ్రామంలోని సరస్వతి పల్లి హరిజనవాడ పింఛని కార్యక్రమంలో పాల్గొని ప్రారంభించడం జరిగింది సరస్వతి పల్లె గ్రామపంచాయతీ కార్యదర్శి జగదీష్ అతని సహచరులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు

# ఆలయాల్లో తప్పిదాలు జరిగితే ఎంతటి వారైనా కఠిన చర్యలు తప్పవు

## ద్రాక్షారామం, సింహాచలం, నంద్యాల ఆలయాల్లో జరిగిన ఘటనలపై విచారణకు ఆదేశించాం.

### రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి...



**ఏఎస్ పేట/ఆత్మకూరు డిసెంబర్ 31, ప్రజా జ్యోతి న్యూస్:** ఆలయాల విషయంలో ఎలాంటి నిర్లక్ష్యం సహించబోమని, తప్పులు చేసిన వారు ఎవరైనా కఠిన చర్యలు తప్పవని మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి స్పష్టం చేశారు. రాష్ట్రంలో ఇటీవల ద్రాక్షారామం, సింహాచలం, నంద్యాల ఆలయాల్లో జరిగిన ఘటనలపై బుధవారం ఉదయం అనుమసముద్రంపేటలో రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి పాత్రికేయులతో మాట్లాడారు. ద్రాక్షారామం, సింహాచలం, నంద్యాల ఘటనలపై ప్రభుత్వం వెంటనే స్పందించి తగిన చర్యలు చేపట్టిందని, పూర్తి స్థాయిలో విచారణ జరిపి చర్యలు తీసుకున్నామని మంత్రి ఆనం రామనారాయణరెడ్డి తెలిపారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ఇలాంటి ఘటనలు పునరావ ృతం కాకుండా పటిష్ట చర్యలు చేపట్టాలని ఇప్పటికే అధికారులకు ఆదేశాలు ఇచ్చినట్లు పేర్కొన్నారు. ఆయా జిల్లాలకు చెందిన మంత్రులు కూడా పరిస్థితిని సమీక్షించి జిల్లా కలెక్టర్లు, ఎస్పీలకు తగిన ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు.కోనసీమ జిల్లాలోని ప్రసిద్ధ ద్రాక్షారామం భీమేశ్వర ఆలయం వెలుపల శివలింగాన్ని ధ్వంసం చేసిన వ్యక్తిని ఆలయంలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల ఆధారంగా పోలీసులు గుర్తించారని తెలిపారు. ఆలయంలోని ఒక వ్యక్తిపై వ్యక్తిగత కక్షతో అర్ధరాత్రి సమయంలో ఈ దుశ్చర్యకు పాల్పడినట్లు విచారణలో తేలిందన్నారు. దేవాదాయ శాఖ అధికారులు వెంటనే మరో నూతన శివలింగాన్ని ప్రతిష్ఠించి పూజా కార్యక్రమాలు నిర్వహించినట్లు చెప్పారు.నంద్యాల శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో వెండి వస్తువుల స్థానంలో నకిలీ వెండి వస్తువులు ఉంచిన ఘటనపై కర్నూలు దేవాదాయ శాఖ డిప్యూటీ కమిషనర్‌ను విచారణాధికారిగా నియమించామని తెలిపారు. వెండి ఆభరణాలు తిరిగి స్వామివారికి చేరే వరకు తప్పు చేసిన వారిని ఎంతమాత్రం వదిలిపెట్టబోమని స్పష్టం చేశారు. సిం హాచలం అప్పన్న ఆలయంలో ప్రసాద వితరణ సమయంలో ప్రసాదంలో పురుగు వచ్చిన విషయాన్ని గుర్తించి తెలిపిన భక్తుడితో దురుసుగా ప్రవర్తించిన ప్రసాద కౌంటర్ ఉద్యోగిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఈవోకు ఆదేశాలు ఇచ్చినట్లు తెలిపారు. ఇప్పటికే ఈ ఘటనపై ఎఫ్ఐఆర్ నమోదు చేసినట్లు మంత్రి పేర్కొన్నారు.ఆలయాల పరిరక్షణ, సామాన్య భక్తుల భద్రత తమ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని మంత్రి ఆనం రామనారాయణరెడ్డి స్పష్టం చేశారు. ఆలయాల్లో ఏ చిన్న పొరపాటు జరిగినా వెంటనే సరిదిద్దుతూ భక్తులకు సంతృప్తికరమైన దర్శన ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు.

**రాష్ట్రానికి సరికొత్త ముక్కోటి శోభ....**ఈ ఏడాది ముక్కోటి ఏకాదశి సందర్భంగా రాష్ట్రంలో ఎన్నడూ లేని విధంగా వైష్ణవాలయాలు భక్తులతో కిటకిటలాడాయని మంత్రి తెలిపారు. గత ఏడాది 5.40 లక్షల మంది భక్తులు దర్శనం చేసుకోగా, ఈ ఏడాది 7.62 లక్షల మంది భక్తులు రాష్ట్రవ్యాప్తంగా వైష్ణవాలయాల్లో స్వామివారిని దర్శించుకున్నారని వెల్లడించారు.రాష్ట్రంలోని 32 ప్రధాన ఆలయాల్లో అత్యంత వైభవంగా ముక్కోటి ఏకాదశి వేడుకలు నిర్వహించినట్లు తెలిపారు. తిరుమలలో లక్కీ డిప్ ద్వారా టోకెన్లు పొందిన 68 వేల మంది భక్తులు స్వామివారిని దర్శించుకున్నారని చెప్పారు. భక్తులకు దేవాదాయ శాఖ తరపున అన్ని ఏర్పాట్లు చేపట్టినట్లు పేర్కొన్నారు.నేడు ద్వాదశి రోజున కూడా రాష్ట్రంలోని ప్రధాన ఆలయాల్లో వైకుంఠ ఏకాదశి దర్శనాలు కొనసాగుతున్నాయని, మరో ఎనిమిది రోజుల పాటు ఉత్తర ద్వార దర్శనం కొనసాగుతుందని మంత్రి తెలిపారు. హిందూ ధర్మం, సనాతన సంప్రదాయాలు, ఆగమ శాస్త్రాలను పాటిస్తూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారి ఆదేశాలు, సూచనల మేరకు దేవాలయాలను ఆధ్యాత్మిక నిలయాలుగా తీర్చిదిద్దుతూ భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నామని మంత్రి ఆనం రామనారాయణరెడ్డి తెలిపారు.ఈ సమావేశంలో ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్సీ బీద రవిచంద్ర తదితరులు పాల్గొన్నారు

## ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ



**గుంతకల్లు డిసెంబర్ 31 (ప్రజా జ్యోతి):** గుంతకల్లు నియోజకవర్గ ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం మరియు గుంతకల్లు మండల ఇన్చార్జ్ గుమ్మనూరు నారాయణ స్వామి ఆదేశాల మేరకు నక్కన దొడ్డి పంచాయతీ ఎన్. కొట్టాల గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్ని వ ృద్ధులు, వితంతు వులు, వికలాంగులకు పింఛన్ పంపిణీ చేసిన జి ఎన్ ఎస్ అసిస్టెంట్ అబ్బాస్.

## నూతన సంవత్సరానికి ముందస్తు శుభారంభం

**ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను ముందుగానే పంపిణీ చేసిన కూటమి ప్రభుత్వం**



**ఎటపాక,డిసెంబర్ 31 (ప్రజా జ్యోతి):**నూతన సంవత్సరానికి స్వాగతం పలుకుతూ కూటమి ప్రభుత్వం ప్రజలకు శుభవార్త అందించింది. ప్రభుత్వ ఆదేశాలతో పాటు నియోజకవర్గ ఎమ్మెల్యే మిరియాల శిరీష విజయభాస్కర్ ఆదేశాల మేరకు, ఎటపాక మండలం గౌరిదేవిపేట గ్రామ పంచాయతీ పరిధిలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను ముందుగానే పంపిణీ చేశారు.కొత్త సంవత్సరానికి ముందుగా ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేస్తూ,గౌరిదేవిపేట తెలుగుదేశం పార్టీ గ్రామ కమిటీ ఆధ్వర్యంలో సచివాలయ సిబ్బంది ద్వారా ఇంటింటికీ వెళ్లి పెన్షన్లను అందజేశారు.ఈ కార్యక్రమంతో లబ్ధిదారులు ఆనందం వ్యక్తం చేస్తూ ప్రభుత్వానికి క ృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎటపాక మండల మాజీ ప్రధాన కార్యదర్శి గొల్ల పల్లి అప్పలస్వామి, తెలుగుదేశం గ్రామ కమిటీ జనరల్ సెక్రటరీ గొల్లపల్లి వీర వెంకట కిరణ్ కుమార్,కార్యదర్శి మల్లా పద్మారావు,బూత్ కన్వీనర్ మేడిపల్లి రఘు, బుడగం హరి నాథ్,మేటికోటి విజయకుమార్,గడ్డ నాగరాజు, కొత్తపల్లి రాజశేఖర్తో పాటు తెలుగుదేశం ఎ ర్టీ కార్యకర్తలు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ప్రజా సంక్షేమమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం తీసుకుంటున్న ఈ ముందస్తు చర్యలు ప్రజల్లో విశేష స్పందనను పొందుతున్నాయి.

## ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ




**వరికుంటపాడు డిసెంబర్ 31 (ప్రజాజ్యోతి ప్రతినిధి)కె. సంతోష్ :** రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలోనే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సారధ్యంలోని కూటమి ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఎన్టీఆర్ భరోసా పెన్షన్ కార్యక్రమం ఒకరోజు ముందే ప్రభుత్వం ఆదేశాల మేరకు నిర్వహించారు. ఈ కార్యక్రమం స్థానిక శాసనసభ్యులు కాకర్ల సురేష్ నేత ృత్వంలో ప్రతి గ్రామంలో స్థానిక తెలుగుదేశం పార్టీ నేతల ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో స్థానిక యువనేత మార్నేని రామక ృష? తన స్వగ్రామంలో స్థానిక సచివాలయ సిబ్బంది నేత ృత్వంలో ముఖ్యఅతిథిగా పాల్గొని లబ్ధిదారులకు పెన్షన్ నగదు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా యువ నేత మారినేని రామక ృష? మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రతి అవ్వకు తాతకు దివ్యాంగులకు వితంతువులకు వివిధ అనారోగ్య సమస్యలు తో బాధపడుతూ మంచం మీద ఉన్నటువంటి వారికి రాష్ట్ర ప్రభుత్వం ఎన్టీఆర్ భరోసా పెన్షన్ నగదు అందించి ఎంతోమంది ప్రజలను ఆదుకుంటుందని అన్నారు. ప్రతి అవ్వ తాత ఒంటరి మహిళలకు, వితంతులకు, వ ృద్ధులకు అనేక మంది లబ్ధిదారులకు జీవితంలో భరోసాగా నిలుస్తున్నటువంటి ఏకైక పథకం ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పథకం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో సచివాలయం సిబ్బంది ఏఎన్ఎం స్టెల్లా లబ్ధిదారులు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ చేసిన ఎమ్మెల్యే బీవీ



**ఎమ్మిగనూరు డిసెంబర్1 ( ప్రజా జ్యోతి):** పట్టణంలో 5వ వార్డులో నిర్వహించిన ఎన్‌టీఆర్ భరోసా పెన్షన్ లబ్ధిదారులకు ఎమ్మెల్యే బి.వి. జయ నాగేశ్వర రెడ్డి, మున్సిపల్ కమిషనర్ గంగిరెడ్డి పంపిణీ చేశారు. వ ృద్ధులు, వికలాంగులు, వితంత ువులకు మరియు తదితరులకు ప్రభుత్వం అందిస్తున్న పెన్షన్లను నిరంతరాయంగా చేరేటట్లు ఉండాలని సూచించారు. తదుపరి ఎమ్మెల్యే వార్డులో నూతనంగా నిర్మించిన సీసీ రోడ్డును ప్రారంభించారు.ఎమ్మెల్యే వార్డులో నడుచుకుంటూ పలుచోట్ల పర్యటించి, రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ, తాగునీటి సరఫరా, లైటింగ్, మౌలిక వసతులు సంబంధించిన సమస్యలను ప్రత్యక్షంగా పరిశీలించి, వెంటనే పరిష్కరించేందుకు అధికారులను ఆదేశించారు.ప్రజలతో ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న ముఖ్య పథకాలైనఎన్టీఆర్ భరోసా పెన్షన్లు, తల్లికి వందనం, మెగా డీస్సీ, మహిళలకు స్త్రీశక్తి ఉచిత బస్ ప్రయాణం, రైతు భరోసా పథకం, వైద్య సేవలు మరియు ఇతర సంక్షేమ పథకాల గురించి వివరించారు.ఈ పథకాలు ప్రతి అర్హుడికి చేరేందుకు నిరంతరం క ృషి చేస్తామని ఎల్లప్పుడూ ప్రజలతో ఉంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్, పట్టణ అధ్యక్షులు మాచాని మహేష్, టౌన్, వార్డు నాయకులు, మునిసిపల్ కమీషనర్, సిబ్బంది,తదితరులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన మంత్రి నారాయణ



**డిసెంబర్ 31 నెల్లూరు జిల్లా ప్రతినిధి (ప్రజా జ్యోతి ):** జిల్లా మరియు రాష్ట్ర ప్రజలందరికీ మంత్రి నారాయణ గారు హ ృదయపూర్వక నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు ..ఈ నూతన సంవత్సరం మీ అందరి జీవితాల్లో సరికొత్త ఆనందాన్ని, విజయాలను తీసుకురావాలని కోరుకుంటున్నట్లు. ప్రతి ఒక్కరూ సుఖ సంతోషాలతో శ్రేయస్సుతో వర్ధిల్లాలని ఆకాంక్షిస్తూ, నూతన సంవత్సరంలో చేపట్టే ప్రతి పనిలోనూ విజయం వరించాలని శుభాభినందనలు తెలియజేశారు.

## గుడిబండలో నేడు అనంతరాజు జన్మదిన వేడుక --ఘనంగా నిర్వహణకు ఏర్పాట్లు

**జన్మదిన వేడుకను జయప్రదం చేయండి: జెడ్పీటిసి భూతరాజు పిలుపు**

**గుడిబండ, (ప్రజా జ్యోతి) డిసెంబర్ 31:** మడకశిర నియోజకవర్గంలోని కుంచిటి వక్కలిగ సంఘ అధ్యక్షుడు, రొళ్ళ జెడ్పీటిసి అనంతరాజు జన్మదిన వేడుక నేడు గుడిబండ మండలంలో వైయస్సార్సీపీ నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించనున్నారు.ఈ సందర్భంగా జెడ్పీటిసి బి.ఎన్. భూతరాజు మాట్లాడుతూ, “అనంతరాజు సేవా ద ృక్పథాన్ని గుర్తిస్తూ, ఆయన జన్మదినాన్ని ప్రజల భాగస్వామ్యంతో ఘనంగా జరపాలని నిర?యించాం” అని తెలిపారు. తిమ్మలాపురం బి.హెచ్. రాయుడు, ఎల్.కే. నరసింహప్ప, మోపురుగుండు మాజీ సింగిల్ విండో అధ్యక్షుడు చంద్రశేఖర్, కొంకల్లు కుమార్, సర్పంచ్ రంగస్వామి తదితరులు ఈ వేడుకకు ఏర్పాట్లు పర్యవేక్షిస్తున్నారు.వైయస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరై అనంతరాజు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కేక్ కట్, పూలమాలలు, అభినందనలు, సేవా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

## రోడ్డు భద్రతపై డీఎస్పీ భార్గవి అవగాహన ర్యాలీ



**ఎమ్మిగనూరు డిసెంబర్ 31 (ప్రజా జ్యోతి ):** స్థానిక పట్టణంలో డీఎస్పీ భార్గవి ఆధ్వర్యంలో బుధవారం రోడ్డు భద్రతా నియమాలపై అవగాహన ర్యాలీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థినిలు, కాలేజీ విద్యార్థులు తో సోమప్ప సర్కిల్ నుండి తాసిల్దార్ కార్యాలయం వరకు ర్యాలీగా నిర్వహించారు.ఈ సందర్భంగా డి.ఎస్.పి మాట్లాడుతూ మద్యం తాగి వాహనాలు నడపడం ప్రాణాంతకమని, హెల్మెట్, సీట్బెల్ట్ ధరించడం తప్పనిసరి అని ఆమె సూచించారు. అతి వేగాన్ని నియంత్రిస్తూ ట్రాఫిక్ నిబంధనలు పాటించడం ద్వారా ప్రమాదాలను అరికట్టవచ్చని పేర్కొన్నారు. ఎమ్మిగనూరు సబ్ డివిజన్ పరిధిలో నూతన సంవత్సర వేడుకల్లో అల్లర్లకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని డీఎస్పీ భార్గవి హెచ్చరించారు.అలాగే డిసెంబర్ 31 రాత్రి నుంచి ప్రజలకు ఇబ్బంది కలిగించే డీజేలు, టపాసులను నిషేధించాలని తెలిపారు. ప్రజలు శాంతి భద్రతలు కాపాడే విధంగా వేడుకలు జరుపుకోవాలని సూచించారు. చట్టాన్ని ఉల్లంఘించే వారిపై కఠినంగా వ్యవహరిస్తామని చెప్పారు. వేడుకలను ప్రశాంతంగా వేడుకలు జరుపుకోవాలని ఆమె కోరారు.ఈ కార్యక్రమంలో సీఐ, ఎస్ఐలు మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఉరవకొండ నియోజకవర్గం ప్రజానికానికి నూతన సంవత్సరం శుభాకాంక్షలు




**ప్రజా జ్యోతి జిల్లా బ్యూరో సుబ్బు:** వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి, ఉరవకొండ నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వర్ రెడ్డి, రాష్ట్ర విద్యార్థి విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రణయ్ రెడ్డి అన్నకి ఉరవకొండ నియోజకవర్గం, కూడేరు మండలం,మరుట్ల గ్రామ పంచాయతీ ప్రజానికానికి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులకు నూతన సంవత్సరం మరియు సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేసిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రచార కమిటీ అధ్యక్షులు చిన్నకొండప్పశ్రీనివాస్ నాయుడు.ఈ కార్యక్రమం లో వైసీపీ నాయకులు దొంగల బయప రెడ్డి,ఈశ్వర్ రెడ్డి, బోయ నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## నూతన సంవత్సర కానుకగా ముందస్తు పింఛన్లు

**లబ్ధిదారుల ఇంట ఆనందం – కూటమి ప్రభుత్వ సంక్షేమ ముద్ర**

**హామీలు అమలు చేస్తున్న పాలనకు నిదర్శనం ఎన్టీఆర్ భరోసా**

**మండల ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు**

**ఎటపాక టిడిపి మండల అధ్యక్షుడు బొల్లా పుల్లయ్య**



**ఎటపాక,డిసెంబర్ 31 (ప్రజాజ్యోతి) :**నూతన సంవత్సర శుభాకాంక్షలతో ముందస్తుగా నిర్వహించిన ఎన్టీఆర్ భరోసా పింఛన్ పంపిణీ కార్యక్రమం లబ్ధిదారుల్లో ఆనందోత్సాహాలను నింపింది.ఈ కార్యక్రమంలో భాగంగా ఎటపాక మండలం గన్నవరం గ్రామంలో టీడీపీ మండల అధ్యక్షులు బొల్లా బొల్లయ్య తన చేతుల మీదగా లబ్ధిదారులకు పింఛన్ల పంపిణీని విజయవంతంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పుల్లయ్య మాట్లాడుతూ, ఎన్టీఆర్ భరోసా పింఛన్లు అందుకుంటున్న లక్షలాది లబ్ధిదారులకు కూటమి ప్రభుత్వం నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తూ,ఒక రోజు ముందుగానే పింఛన్ సొమ్మును అందించినట్లు తెలిపారు.కొత్త ఏడాది ప్రతి కుటుంబానికి శుభఫలితాలు అందించాలని ఆకాంక్షిస్తూ, జనవరి 1న ఇవ్వాల్సిన పింఛన్లను డిసెంబర్ 31వ తేదీననే లబ్ధిదారుల ఇళ్ల వద్దకే అందజేశామని పేర్కొన్నారు.కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత దేశంలో ఎక్కడా లేని విధంగా ఇప్పటివరకు రూ.50 వేల కోట్లకు పైగా పింఛన్లపై ఖర్చు చేసినట్లు తెలిపారు.డిసెంబర్ నెలకు గాను 63.12 లక్షల మంది లబ్ధిదారులకు పింఛన్లు అందించేందుకు ప్రభుత్వం రూ.2743 కోట్లను విడుదల చేసినట్లు వెల్లడించారు.ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు,సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# 2025లో కూటమి ప్రభుత్వ పాలన చరిత్రాత్మకం

**--సంక్షేమం, అభివృద్ధిలో రికార్డు విజయాలు :**
**రాష్ట్ర జిసిసీ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్.**






**అనంతగిరి మండలం డిసెంబర్ 31. ప్రజా జ్యోతి న్యూస్. రిపోర్టర్ శంకర్.** : 2025 సంవత్సరంలో కూటమి ప్రభుత్వం ప్రజా సంక్షేమం, అభివృద్ధి రంగాల్లో సాధించిన విజయాలు రాష్ట్ర చరిత్రలోనే మైలురాయిగా నిలిచాయని, విలేకర్ల సమావేశంలో రాష్ట్ర గిరిజన సహకార సంస్థ (జిసిసీ) చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ పేర్కొన్నారు. ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపరచడమే లక్ష్యంగా కూటమి.ప్రభుత్వం చేపట్టిన పథకాలు దేశానికే ఆదర్శంగా నిలిచాయని ఆయన తెలిపారు. సూపర్ సిక్స్ పథకాలు ప్రజల నుంచి విశేష స్పందన పొందాయని, 'తల్లికి వందనం' కింద రూ.10,090 కోట్లను 67.27 లక్షల మంది విద్యార్థులకు అందించామని తెలిపారు. మహిళల ఆర్థిక స్వావలంబనకు శ్రీశక్తి పథకం కింద ఉచిత బస్సు ప్రయాణం ప్రారంభించగా, ఇప్పటికే 3.25 కోట్ల ప్రయాణాలు జరిగాయని, దీనికి రూ.1,144 కోట్ల వ్యయం జరిగిందని వివరించారు. దివ్యాంగులకు ఉచిత బస్సు ప్రయాణంతో పాటు ఎక్కడైనా పెన్షన్ తీసుకునే వెసులుబాటు కల్పించామని చెప్పారు.అన్నదాత సుఖీభవ పథకం ద్వారా 46 లక్షల మంది రైతులకు రూ.6,310 కోట్లు నేరుగా వారి ఖాతాల్లో జమ చేశామని, దీపం%--%2 కింద ఏడాదికి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు అందిస్తూ రూ.2,684 కోట్ల వ్యయంతో దాదాపు రెండు కోట్ల సిలిండర్లు పంపిణీ చేశామని తెలిపారు. ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పథకం కింద ఇప్పటివరకు రూ.50 వేల కోట్లకు పైగా ఖర్చు చేశామని, నెలకు సగటున రూ.2,750 కోట్లు పంపిణీ జరుగుతోందని చెప్పారు.మత్స్యకార భరోసా, నేతన్నలకు ఉచిత విద్యుత్, ఆటో డ్రైవర్లకు వార్షిక సాయం, అన్నా క్యాంటీన్ల ద్వారా కోట్లాది మందికి భోజన సౌకర్యం వంటి పథకాలు పేదల జీవితాల్లో వెలుగులు నింపాయని పేర్కొన్నారు. మైనారిటీలు, పాస్టర్లు, ఇమామ్‌లు, మౌజన్లు, పురోహితులు, నాయీ బ్రాహ్మణులు, జూనియర్ లాయర్లు, అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆశా వర్కర్లకు గౌరవ వేతనాలు, గ్రాట్యుటీలు అమలు చేయడం ద్వారా సామాజిక భద్రతను బలోపేతం చేశామని తెలిపారు.విద్య, ఉపాధి రంగాల్లో మెగా డీఎస్సీ ద్వారా 15,941 టీచర్ పోస్టుల భర్తీ, 5,757 కానిస్టేబుల్ నియామకాలు పూర్తయ్యాయని చెప్పారు. పరిశ్రమల రంగంలో సీఐఐ సమ్మిట్ ద్వారా రూ.13.25 లక్షల కోట్ల పెట్టుబడులు, 16 లక్షలకుపైగా ఉద్యోగాలు రానున్నాయని, విశాఖ ఐటీ హబ్, గూగుల్%--%రిలయన్స్ డేటా సెంటర్, టీసీఎస్, కాగ్నిజెంట్ వంటి ప్రాజెక్టులు రాష్ట్ర భవిష్యత్తును మార్చనున్నాయని అన్నారు.వ్యవసాయం, నీటి నిర్వహణ, రహదారులు, పారిశుధ్యం, స్వచ్ఛాంధ్ర కార్యక్రమం, పోలవరం%--%వెలిగొండ వంటి సాగునీటి ప్రాజెక్టులు, అమరావతి పునర్నిర్మాణం, విశాఖ%--%అమరావతి%--%తిరుపతి మూడు ప్రాంతాల సమతుల్య అభివృద్ధి ద్వారా రాష్ట్రం డబుల్ డిజిట్ వృద్ధి (11.28%) సాధించిందని తెలిపారు. కేంద్ర ప్రభుత్వంతో సమన్వయం, ప్రధాని నరేంద్ర మోదీ సహకారంతో అనేక జాతీయ ప్రాజెక్టులు రాష్ట్రానికి దక్కాయని చెప్పారు.మొత్తంగా 2025 సంవత్సరం కూటమి ప్రభుత్వ పాలనలో సంక్షేమం%--%అభివృద్ధి రెండింటికీ సమన్యాయం చేసిన ఏడాదిగా నిలిచిందని, రాబోయే రోజుల్లో మరింత వేగంగా ప్రజల కలలను సాకారం చేస్తామని రాష్ట్ర గిరిజన సహకార సంస్థ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి నరేంద్ర, మాజీ పార్లమెంట్ కోశాధికారి వంతల నాగేశ్వరరావు, జనసేన మండల అధ్యక్షులు చిట్టాం మురళి, బీజేపీ మండల అధ్యక్షులు సోమరాజు, మాజీ మండల అధ్యక్షులు బుజ్జిబాబు, మాజీ ప్రధాన కార్యదర్శి ఆనందరావు, స్టేట్ లేబర్ బోర్డు డైరెక్టర్ జోగులు, పార్లమెంట్ కార్యదర్శి సుందరరావు, స్టేట్ ఎస్సీ సెల్ ఆర్గనైజేషన్ కార్యదర్శి నిర్మల, మాజీ ఉపాధ్యక్షుడు దొన్ను, సీనియర్ నాయకులు వీరమళ్ళు, శివ, గ్రామ అధ్యక్షుడు శ్యాం, టీడీపీ నాయకులు లక్ష్మణరావు, జగన్ దేముడు, గంగులు రమేష్, గణేష్, నగేష్, శ్యామ్, బాలు, చిరంజీవి, రవీంద్ర, గంగన్న, చంద్రరావు, రంజిత్, వెంకటి ఆనంద్, సోమన్న, నగేష్ తదితర కూటమి నాయకులు పాల్గొన్నారు.

# వెలుగు కార్యాలయంలో ఏపీఎం తిప్పన్నకు ఘనంగా వీడ్కోలు

**తిప్పన్న సేవలకు వెలుగు సిబ్బంది ఘన సన్మానం**




**గుడిబండ, (ప్రజా జ్యోతి) డిసెంబర్ 31** :గుడిబండ మండలంలోని వెలుగు కార్యాలయంలో 19 నెలలపాటు సేవలందించిన ఏరియా ప్రాజెక్ట్ మేనేజర్ (ఏపీఎం )తిప్పన్న పదవీ విరమణ పొందారు. ఈ సందర్భంగా గుడిబండ వెలుగు సిబ్బంది ఆధ్వర్యంలో ఆయనకు ఘనంగా వీడ్కోలు కార్యక్రమం నిర్వహించారు.తిప్పన్న సేవలను గుర్తించిన సిబ్బంది, "ఆయన చేసిన కృషి ఎప్పటికీ మరువలేనిది. ఆయన ద్వారా ఎన్నో విషయాలు నేర్చుకున్నాం. మార్గదర్శకుడిగా ఆయన మాకు ఎంతో తోడ్పడ్డారు" అని పేర్కొన్నారు. కార్యక్రమంలో తిప్పన్నను శాలువా కప్పి సత్కరించి, ఆయన సేవలకు కృతజ్ఞతలు తెలిపారు. డిపిఎంలు రామ్మోహన్, సత్యనారాయణ, అరుణకుమారి, రామిరెడ్డి, బ్యాంకు మేనేజర్ మల్లయ్య, ఎపిఓ జగదీష్, ఎపిమాస్ గోపాల్ రాజ్, రొళ్ళ ఏపీఎం నాగరాజు, ఐదు మండలాల ఏపీఎంలు, సిసిలు, ఎఫ్పిఓ సిబ్బంది, యానిమేటర్లు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయుల ఔదార్యంతో క్రీడా దుస్తుల వితరణ



**ఆళ్లగడ్డ ప్రజా జ్యోతి న్యూస్ డిసెంబర్ 31 :** ఆళ్లగడ్డ మండలం కోట కందుకూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు వరమ్మ సోషల్ ఉపాధ్యాయుని , కన్నయ్య హిందీ ఉపాధ్యాయులు క్రీడలను ప్రోత్సహిస్తూ విద్యార్థులకు క్రీడా దుస్తులను వితరణ చేయడం జరిగినది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడలు శారీరక మానసిక ఆనందానికి ప్రతీక అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శకుంతలమ్మ,ఉపాధ్యాయులు కిరణ్, నాగేశ్వర్ రెడ్డి, కృష?వేణి, నాగభూషణ్ రెడ్డి, సంజీవరాయుడు, రమణయ్య, రామకృష?,వ్యాయామ ఉపాధ్యాయులు బుచ్చిబాబు, రవి వారిని ప్రశంసించారు.

# ప్రకృతి వ్యవసాయంతో పండించిన పంటలతో ఆరోగ్యం.



**రుద్రవరం ప్రజా జ్యోతి న్యూస్ డిసెంబర్ 31 :** రుద్రవరంలోని రుద్రమదేవి మహిళా సమాఖ్య భవనంలో ప్రకృతి వ్యవసాయం మండల స్థాయి సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిపిఎం శ్రీనివాసులు మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయంలో విజయ గాథలు మరియు మెలకువలు భూసారం మరియు వాతావరణంలో మార్పులు పంటలపై ప్రభావం తెగుళ్లు మరియు పురుగులు సస్యరక్షణపై సమీక్షించడం జరిగినది. సహాయ వ్యవసాయ సంచాలకులు విజయ శేఖర్ మాట్లాడుతూ కూరగాయలు విషపూరితంగా మారి ఆరోగ్యాలు నాశనం అవుతున్నాయి .కావున ప్రతి ఒక్కరూ తమ ఇంటి దగ్గర ఖాళీ స్థలంలో కూరగాయల కిచెన్ గార్డెను వేసుకోవాలని సూచించారు. కావున రసాయన పురుగు మందులు తగ్గించి ప్రకృతి వ్యవసాయం వైపు మొగ్గు చూపాలని తెలియజేశారు. ఎన్ ఎం ఎన్ ఎఫ్ గ్రామాలలో కే ఏపీగురించి సమీక్షించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అడిషనల్ డిపిఎం సలాం మండల వ్యవసాయ అధికారి సుమతి ఏపీఎం వసంతగ్రామ వ్యవసాయ సహాయకులు, గ్రామ ఉద్యానవన సహాయకులు, ఎటిఎం హరి బాబు, ఎంప్టీ, ఎఫ్ఎం టి,యూనిట్ ఇన్చార్జ్ లు, సిడిఎఫ్, ఐ సి ఆర్ పి లు, టీ ఐ సీఆర్పీలు, వివో ఏలు, సీసీలు రైతులు హాజరు కావడం జరిగింది.

# 12 పిఆర్సి కమిషన్ నియమించి 30% ఐ ఆర్ ప్రకటించాల్సిందే




**రామాపురం డిసెంబర్ 31 ప్రజా జ్యోతి :** అన్నమయ్య జిల్లా రామాపురం మండలంలోని నీలకంఠరావుపేట ప్రభుత్వ పాఠశాల తెలుగు నందు ప్రధానోపాధ్యాయులు వనజా రెడ్డి మరియు ప్రభుత్వం ఉన్నత పాఠశాల ఉర్దూ ప్రధానోపాధ్యాయుడు చేతులు మీదుగా పిఎస్టియు డైరీ మరియు స్టిక్కర్ క్యాలెండర్ విడుదల సందర్భంగా రాష్ట్ర పిఎస్టియు మైనారిటీ కన్వీనర్ సయ్యద్ మజురుల్ హక్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం మేనిఫెస్టోలో పెట్టిన విధంగా 12వ పిఆర్సి మరియు ఐ ఆర్ ఇస్తామని ప్రకటించింది ఉద్యోగులు మరియు ఉపాధ్యాయులను ఐఆర్ 30% ప్రకటించాల్సిందే అని డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా పిఎస్టియు డైరీ ఆవిష్కరణలో సతీష్ రెడ్డి మరియు సనావుల్లా శ్యాంసుందర్ హౌస్ పీర్ మహబూబ్ బాషా యూనిస్ వెంకటసుబ్బయ్య ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# అనారోగ్యంతో ఇస్సాకు మృతి

**నివాళులర్పించిన టిడిపి మండల నాయకులు రైస్ మిల్ నారాయణరెడ్డి**



**నందవరం డిసెంబర్ 31(ప్రజా జ్యోతి):** హాలహర్వి గ్రామంలో టిడిపి నాయకులు జి. దుబ్బన్న మామ ఇస్సాకు అనారోగ్యంతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న టిడిపి మండల నాయకులు రైస్ మిల్ నారాయణరెడ్డి మృతి చెందిన ఇస్సాకు భౌతికయానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం ఆ కుటుంబ సభ్యులను పరామర్శించి,ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.మృతి చెందిన కుటుంబానికి తెలుగుదేశం పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని తెలిపారు.అనంతరం మృతి చెందిన కుటుంబానికి ఐదు వేల రూపాయలు ఆర్థిక సాయం అందించారు.ఈ కార్యక్రమంలో గ్రామ టీడీపీ అధ్యక్షులు ఎర్రన్న,టిడిపి మండల కార్యదర్శి యం ప్రభుదాసు,నాయకులు చిన్న దావీదు, సురేష్,ఆటో ఆనంద్,ప్రతాప్ ,జాన్ ,జాకోబ్,కుటుంబ సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే ఎదుటే కార్యకర్తకు అవమానం



**నందవరం డిసెంబర్ 31(ప్రజా జ్యోతి):** మండల కేంద్రంలో సంక్షేమ పథకాలలో భాగంగా ఎమ్మెల్యే బి. వి జయ నాగేశ్వర్ రెడ్డి. ఎన్టీఆర్ సుజల స్రవంతి తాగునీటి కోసం ఏర్పాటు కోసం నందవరం ఎస్సీ కాలనీలో శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే బీవీ జయ నాగేశ్వర్ రెడ్డి. ఇందులో భాగంగా పూలమాలతో రెడీగా ఉన్న మాచాపురం గ్రామానికి చెందిన సుధాకర్ రెడ్డి మరికొందరు కార్యకర్తలు ఎమ్మెల్యే కి పూలమాలలు వేయడానికి వస్తున్న సమయంలో మండల కన్వీనర్ మాచాపురం మాజీ సర్పంచ్ ఖాసిం వలి వాళ్ళను గమనించి సుధాకర్ రెడ్డిని తోసి వేయడం జరిగింది అని పాత్రికేయులు సమావేశంలో వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నందవరం పర్యటనలో భాగంగా ఎమ్మెల్యే బీవీ జయ నాగేశ్వర్ రెడ్డికి పూలమాలతో సత్కరించాలని ఎస్సీ కాలనీలలో ఎన్టీఆర్ సృజల స్రవంతి పథకానికి భూమి పూజ కోసం వస్తున్నారని రావవడంతో మన ప్రియతమ ఎమ్మెల్యే బి వి జయ నాగేశ్వర్ రెడ్డి పూలమాల చేయడానికి దగ్గరికి వెళ్లడంతో అక్కడే ఉన్న మాజీ సర్పంచ్ మండల కన్వీనర్ ఖాసీం వలి నన్ను తో చేయడం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. మేము కూడా టిడిపి పార్టీ కండవు కప్పుకొని పార్టీలో చేరామని ఎమ్మెల్యే బీవీ జయ నాగేశ్వర్ రెడ్డి సమక్షంలో టిడిపి పార్టీ కండువా కప్పుకొని పార్టీలో చేరమన్నారు. మమ్మల్ని ఈ విధంగా అవమాన పరచడం చాలా బాధగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు ఈ విషయం ఎమ్మెల్యే బి వి గారికి తెలియజేసి మాకు న్యాయం చేయాలని కోరారు. అలాగే గ్రామంలో సర్పంచ్ ఇండిపెండెంట్గా పోటీ చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో యోసేపు, శాంతి రాజు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రజల ఆకాంక్షల మేరకు మదనపల్లి కేంద్రంగా ఏర్పాటైన నూతన అన్నమయ్య జిల్లా అన్ని రకాలుగా అభివృద్ధి చెందుతుంది

**జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్**

**మదనపల్లి కేంద్రంగా ప్రారంభమైన నూతన అన్నమయ్య జిల్లా**





**మదనపల్లె,డిసెంబర్ 31 ప్రజా జ్యోతి :** ప్రజల ఆకాంక్షల మేరకు మదనపల్లి కేంద్రంగా ఏర్పాటైన నూతన అన్నమయ్య జిల్లా అన్ని రకాలుగా అభివృద్ధి చెందుతుం దని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ పేర్కొన్నారు. బుధవారం ఉదయం నూతన అన్నమయ్య జిల్లా కలెక్టరేట్ కార్యాలయాన్ని అధికారికంగా జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ ప్రారంభించారు. ముందుగా జిల్లా కలెక్టర్ పోలీస్ గౌరవ వందనాన్ని స్వీకరించారు. నూతన కలెక్టరేట్ కారంభానికి ముందు కలెక్టరేట్ ఆవరణలో గల మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా మదనపల్లి సబ్ కలెక్టర్ చల్లా కళ్యాణి జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ కు సాదర స్వాగతం పలికారు. అనంతరం నూతన జిల్లా కలెక్టరేట్ ను జిల్లా కలెక్టర్ పరిశీలించి అధికారులకు మరియు సిబ్బందికి తగు సూచనలు చేశారు.

# వేపరాల గ్రామంలో పొలం పిలుస్తుంది



**మైలవరం (ప్రజా జ్యోతి వీసీ పుల్లయ్య న్యూస్):** మైలవరం మండలంలోని వేపరాల గ్రామం పొలం పిలుస్తోంది కార్యక్రమం లో జిల్లా డాట్ సెంటర్ కోర్డినేటర్ డాక్టర్ శ్రీమతి కృష? ప్రియా మాట్లాడుతూ కంది పంటలోప్రధాన చీడ పీడలు మారుగా మచ్చల పురుగు / గూడు పురుగు ఇది ముఖ్యంగా పూత ప్రారంభ దశలో ఆశిస్తుంది. ఇది ఆకులను లేదా పూతను గుడుగా చేసుకుని మరియు కాయలు లోని గింజలు తింటుంది.దీని నివారణకు వేప నూనె 1500 %జూజూఎ%- 600 మిల్లి లేదా క్లోరి పైరిఫాస్-500 మిల్లి లేదా లామ్డ సైహలోత్రిన్ -200 మిల్లి ఎకరానికి లూఫే న్యూరాన్( %ూబతీశీఅ) -200 ఎశ్రీ% లేదా మేటాక్సీఫనోజడ్ ( లైగర్ ) -200%ఎశ్రీ%/ ఎకరానికి లేదా కోరాజెన్ -60%ఎశ్రీ% లేదా %ఝుతీఝఓఱఎవ 300 ఎశ్రీ%/ ఎకరానికి లేదా జీతార 300 %ఎశ్రీ% ఎకరానికి పిచికారీ చేసుకోవాలి. అదే విధంగా కందిలో పూత రాలకుండా ఉండటానికి నాప్తాలిన్ అసెటిక్ ఆసిడ్ ( %చీూూ) - 40 ఎశ్రీ% మరియు బోరాన్- 250 గ్రాములు ఎకరానికి పిచికారీ చేసుకోవాలి. అని తెలిపినారు.ఈ కార్యక్రమం లో డాక్టర్ శ్రీమతి మానస సబ్జెక్టు మ్యాటర్ స్పెషలిస్ట్ (ఉద్యాన పంటలు)కేవీకే, మండల వ్యవసాయ అధికారి గురు భాస్కర్, గ్రామ వ్యవసాయ సహాయకులు మాధవ రెడ్డి అభ్యుదయ రైతులు పాల్గొన్నారు

# ఏఎస్ పేట దర్గాను సందర్శించిన మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి..ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి



**ఆత్మకూరు డిసెంబర్ 31,ప్రజా జ్యోతి న్యూస్:** ఏఎస్ పేట దర్గాను బుధవారం మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి,ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా శ్రీశ్రీశ్రీ హజరత్ ఖాజా నాయబ్ రసూల్ అమ్మాజన్ హబీబున్నిసా వారి సమాధులకు పూల్ చద్దర్ సమర్పించి దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు.అనంతరం ఎన్టీఆర్ భరోసా పింఛన్ల లబ్ధిదారులకు పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులు బీదా రవిచంద్ర, జిల్లా టీడీపీ నాయకులు గిరి నాయుడు తదితరులు పాల్గొన్నారు...

## మానవత్వం చాటుకున్న ఎస్ఐ లోకేష్.

పాత్రికేయ రాజన్నకు పదివేల ఆర్థిక సాయం అందించిన ఎస్ఐ. ఎస్ఐ లోకేష్ కు కృతజ్ఞతలు తెలిపిన పాత్రికేయ కుటుంబ సభ్యులు.



**కంబదూరు మండలం : డిసెంబర్ 31,(ప్రజా జ్యోతి),రిపోర్టర్ ఖాన్.:** కంబదూరు మండలం తిమ్మాపురం గ్రామ వాసి,ఇటీవల ప్రమాదవశాత్తు ద్విచక్ర వాహనంలో గాయపడ్డ పాత్రికేయుడు రాజన్నకు కంబదూరు ఎస్సై లోకేష్,తిమ్మాపురం గ్రామంలో,రాజన్న ను పరిమర్శించి తనవంతు సాయంగా పదివేల రూపాయలు ఆర్థిక సాయంగా ఎస్సై లోకేష్ అందజేశారు.గత కొద్ది రోజుల క్రితం ప్రమాదవశాత్తు పాత్రికేయుడు రాజన్న ద్విచక్ర వాహనంలో కిందపడి తలకు తీవ్ర గాయాలు అయ్యాయని,చికిత్స కొరకు బెంగళూరు వెళ్లి తిరిగి వారి స్వగ్రామంలో విశ్రాంతి తీసుకుంటున్న పాత్రికేయుడి నుంచి సమాచారం అందుకున్న ఎస్సై లోకేష్ వారి స్వగ్రామానికి వెళ్లి పదివేల రూపాయలు ఆర్థిక సహాయం అందించి,పాత్రికేయ కుటుంబానికి ఎస్ఐ లోకేష్ భరోసా కల్పించారు.అనంతరం మండల ఎస్సై లోకేష్ నిరుపేద కుటుంబానికి సంబంధించిన పాత్రకేయ నివాసానికి వెళ్లి ఆర్థిక సాయం అందించడంతో ఎస్ఐ లోకేష్ కు రాజన్న కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.అదే విధంగా ఆపద అన్న వారికి తన వంతు సాయం చేయడానికి ఏమాత్రం ఆలోచించకుండా సహాయం అందించడంలో ముందుకు వెళ్తున్నారు ఎస్సై లోకేష్.మండల చుట్టూ ప్రక్కల కూడా ఒక మంచి వ్యక్తిగా తమ మానవత్వాన్ని చాటుకుంటున్న వ్యక్తి ఎస్సై లోకేష్ అని స్థానికుల ప్రజలు హర్షాన్ని వ్యక్తపరుస్తున్నారు.

## పెన్షన్ ఇచ్చాం!..పేదలకు అండగా నిలిచాం



**వి.ఆర్.పురం,డిసెంబర్ 31(ప్రజా జ్యోతి)**పేదల ఆర్థిక ఇబ్బందులు గుర్తించాం,పెన్షన్ల పంపిణీలో కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,ఉప ముఖ్య మంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్,ఒకరోజు ముందుగానే బుధవారం డిసెంబర్31 నే పేదలకు పెన్షన్ల పంపిణీ కార్యక్రమాలకి శ్రీకారం చుట్టామని కూటమి నాయకులు ములకాల సాయికృష?, ముత్యాల ఆదినారాయణ, చెప్పారు.బుధవారం వారు మాట్లాడుతూ పేదలకు కొత్త సంవత్సరం వికలాంగులకు,వితంతువులకు,వృద్ధులకు,ప్రధాన్యతాక్రమంలో భాగంగా,ఒక్కరోజు ముందుగానే పెన్షన్ ప్రతీ ఒక్కరికీ ఇంటి వద్దనే అందించామని వివరించారు.నూతన సంవత్సరం ప్రతీఒక్క పెన్షనర్లలో సంతోషం చూడాలని అనే సంకల్పంతో కూటమి ప్రభుత్వం అదుతేమైన నిర?యం తీసుకుందని విజన్ ఉన్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,పేదలపట్ల మమకారం కలిగిన ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్,త్రయం అదుతేంగా ఉందని వారు స్పష్టంచేశారు.పెన్షన్ పెంచిన ఘనత ఫస్ట్ తారీకున ఇచ్చిన ఘనత కూటమి ప్రభుత్వానికే సాధ్యమని వారు వివరించారు.

## ప్రణాళిక బద్ధంగా భూముల సమస్యలకు పరిష్కార మార్గం

బ్రహ్మ దేవి టిడిపి నాయకులు.



**ముత్తుకూరు ,డిసెంబర్ 31 (ప్రజా జ్యోతి)** ప్రణాళిక బద్ధంగా రైతుల భూముల సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం పరిష్కారం చేస్తుందని బ్రహ్మదేవి అధికార పార్టీ నాయకులు అన్నారు. బుధవారం ఈ పంచాయతీలో జరిగిన భూముల సమస్యల పరిష్కారం కార్యక్రమంలో రెవెన్యూ శాఖ అధికారులు పాల్గొని రైతులతో పాటు గ్రామస్తుల నుంచి అర్జీలు తీసుకున్నారు. స్థానిక టిడిపి నాయకులు సమక్షంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఎనిమిది అర్జీలను అధికారులు స్వీకరించారు. ఈ సందర్భంగా ఉప తాసిల్దార్ రాజేష్ మాట్లాడారు. నాలుగు సార్లు గ్రామ సభ నిర్వహించగా ఇప్పటివరకు 23 అర్జీలు గ్రామస్తులు అందజేయగా అన్నిటికీ పరిష్కారం చేసే విధంగా అధికారులు కృషి చేస్తారని తెలిపారు. అధిక భాగం భూముల సమస్యలపైన అర్జీలు రైతులు ఇచ్చారని తెలిపారు. కార్యక్రమంలో వీఆర్వో నారాయణ తదితరులు పాల్గొన్నారు

## ఎమ్మెల్యే సోమిరెడ్డి చేతుల మీదగా ఉత్తమ కార్యకర్త అవార్డు.

కృతజ్ఞతలు తెలిపిన ఉత్తమ కార్యకర్త శంకర్.



**ముత్తుకూరు, డిసెంబర్ 31 (ప్రజాజ్యోతి)** అంకితభావంతో పని చేస్తూ సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకు టిడిపి సీనియర్ కార్యకర్త సాగిరాజు శంకర్ కు తెలుగుదేశం పార్టీ ఉత్తమ సేవా కార్యకర్త అవార్డును అందజేసింది. బుధవారం సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి పార్టీ కార్యాలయంలో తన చేతుల మీదుగా అందజేశారు. పార్టీలో మరింతగా పనిచేస్తూ ప్రజాసేవకు అంకితం కావాలని ఆకాంక్షిస్తూ ప్రశంసా పత్రాన్ని పార్టీ అధిష్టానం తరుపున ఎమ్మెల్యే ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీకి ఉత్తమ సేవా కార్యకర్త ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. మండల పార్టీ నాయకత్వం కూడా అభినందించింది.

# మంచిప్రభుత్వం...మంచి పధకాలు.
# ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుతోనే సాధ్యం.

### జడ్పీ.టి.సి వాళ్ళ రంగారెడ్డి...



**వి.ఆర్.పురం,డిసెంబర్31(ప్రజాజ్యోతి)**మంచి ప్రభుత్వం, మంచి పథకాలు,నలభై ఏళ్ల పై బడిన అనుభవం,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని అంచనాలకు మించి అభివృద్ధి సాధిస్తుందంటే అది ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఆలోచనలేనని జడ్పీ.టి.సి.వాళ్ళ రంగారెడ్డి,సూచించారు.బుధవారం తనని వాసంలో ప్రజాజ్యోతి ప్రతినిధితో కొద్దిసేపు చిట్ చాట్ చేశారు. జడ్పీ.టి.సి ఆశక్తికర విషయాలు మాట్లాడారు.వేధింపు రాజకీయాలకు స్వస్తిపలికి రాష్ట్రం అభివృద్ధి దిశగా పయనిస్తుందని ఆశాభావం వ్యక్తంచేశారు.వేలాది ఉద్యోగ అవకాశాలు,లక్షల మంది నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు రాష్ట్రం, ఐ.టి.(ఇంఫ్రమేషన్ టెక్నాలజీ దిశగా)రంగానికి ఆంధ్రా కేరాఫ్ గా మారబోతోందని వివరించారు.గతంలో రత్నాలు సంపూర?ంగాఉన్న రాయలసీమ,అన్నపూర? గా పిలువబడే ఆంధ్రా! అమరావతి పేరు ప్రతిష్టలు నలుదిక్కులా కీర్తింప జేసిన మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,చరిత్రలోనే బలమైన ముఖ్యమంత్రిగా నూతన చరిత్ర సృష్టిస్తున్నారని చెప్పారు.70 ఏళ్ల వయస్సు పైబడినా వయస్సులో 40 ఏళ్ల యువ శాసన సభ్యులు,మంత్రులు,పార్లమెంట్ సభ్యులతో !కలిసిపనిచేస్తూ రాష్ట్రాన్ని దేశంలోనే అగ్రగామిరాష్ట్రంగా తీర్చిదిద్దే ప్రయత్నంచేస్తున్నారని ఆయన వివరించారు.ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,కి ఏజెన్సీ,అంటే అందునా విలీన మండలాలు అంటే అమితమైన ప్రేమ ఉన్నాయని,ఆప్రేమ గౌరవంతోనే శబరి నదిపై భారీ వంతెన నిర్మాణం చేశారని గుర్తు చేశారు.అధికారంలో ఒకసారి,ప్రతి పక్షంలో ఉండగా ఒకసారి,రెండు పర్యాయాలు ఏజెన్సీ వరరామచంద్రాపురం,మండలంలో విజిట్ చేశారని తెలిపారు.ఈ ప్రాంతంలో రోడ్లు,చిన్నా,పెద్దా వంతెనలు, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, అయాంలోనే, చంద్రబాబు నాయుడు,ప్రభుత్వంలోనే అభివృద్ధి చేశారని తెలిపారు.2019 నుండి 2024 వరకు అభివృద్ధి కుంటుపడిందని ఆరోపించారు. మళ్లీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,రాకతో అభివృద్ధి జరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.ఇచ్చిన మాట ప్రకారం పోలవరం జిల్లా రంపచోడవరం,కేంద్రంగా!ఏర్పాటు చేసి జిల్లా కేంద్రానికి ధురాభారాన్ని తగ్గించి ఏజెన్సీ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచారని గుర్తు చేశారు.30 ఏళ్లుగా నేను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుతో,తెలుగుదేశం పార్టీలో, కార్యకర్తగా పని చేస్తున్నానని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,లాంటి ముఖ్యమంత్రి ని చూడలేదని,చూడలేనని చెప్పారు. ఇచ్చిన మాటను,ప్రతీ కార్యకర్తను,ముఖ్యమంత్రి గుండెల్లో పెట్టుకుంటారని సూచించారు. విజన్ అంటే చంద్రబాబు నాయుడు,అని కొత్తగా చెప్పాల్సింది ఏమీ లేదని అన్నీ వర్గాలకు న్యాయం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుతోనే,సాధ్యమని ఆయన తెలిపారు.పోలవరం నిర్వాసితులకు అండగా కూటమి ప్రభుత్వం నిలిచిందని, ప్రతీ ఒక్క కుటుంబానికి న్యాయం జరుగుతుందని,ఆందోళన చెందాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు.ఈ సందర్భంగా మండల ప్రజలకు,కార్యకర్తలకు తెలుగుదేశం పార్టీ అభిమానులకు,వ్యాపారులకు,అధికారులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

## బేకరీ షాపులపై ఆకస్మిక తనిఖీ



**ఎమ్మిగనూరుడిసెంబర్31(ప్రజా జ్యోతి):** స్థానిక పట్టణంలో పలు బేకరీ షాపులలో ఫుడ్ సేఫ్టీ అధికారులు రాజగోపాల్ రెడ్డి ముమ్మరంగా తనిఖీలు నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బ్రేకరీ షాపులలో కేకులలో ఎక్స్పైరీ డేట్ కూల్ డ్రింక్స్, అధిక మోతాదులో కేకులలో కలరు ఎక్కువ కలుపుతున్నారని ఫిర్యాదు రావడంతో తనిఖీ లు నిర్వహిస్తున్నాము. పట్టణంలో సాయి కేక్, ఎస్ ఎల్ వి కేక్ లలో కేకులను షాంపుల్స్ అలాగే మాజా కూల్ డ్రింక్ బాటిల్ లో ఎక్స్పరి డేట్ అయిపోయినందున వాటిని సీజ్ చేసి శాంపుల్స్ సేకరించాము, అలాగే పెద్దకడబూరు మండలం చింతూరు గ్రామంలో ఓ దుకాణంలో బోయ నాగేష్ అనే దుకాణంలో దాలు మట్టి జహంగీర్ గులాబ్ జామ్ పలు వస్తువులపై ఎక్స్పైరీ డేట్ అయిందని ఫిర్యాదు చేయడంతో వాటిని కూడా శాంపిల్స్ సేకరించి రిపోర్టు వచ్చిన తర్వాత వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. కేకులలో ఎక్కువగా కలర్ కలపడం వలన పిల్లలకు జీర వ్యవస్థ, శ్వాస కోస వ్యాధులు వచ్చే అవకాశం ఉంటాయి అని తెలిపారు.

## రాష్ట్ర స్థాయి కబడ్డీ టోర్నమెంట్ పోటీలలో పాల్గొననున్న సరోజినీ నాయుడు పాఠశాల విద్యార్థులు



**గుంతకల్లు డిసెంబర్ 31 (ప్రజా జ్యోతి):** పట్టణంలోని డాక్టర్ సరోజినీ నాయుడు పురపాలక ఉన్నంత పాఠశాలకు చెందిన తొమ్మిదవ తరగతి విద్యార్థినీ లు ఎన్. ఉమామహేశ్వరి,బి. జ్యోత్స్నవి అనంతపురం జిల్లా సీనియర్ కబడ్డీ జట్టులో స్థానం పొంది, 2026 జనవరి 2 నుండి జనవరి 5 వరకు పశ్చిమగోదావరి జిల్లా వీరవాసరంలో జరిగే నష్ట స్థాయి కబడ్డీ టోర్నమెంటులో పాల్గొంటారని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎస్. శంకరయ్య తెలిపారు. ఈ సందర్భంగా ప్రధానఉపాధ్యా యుడు శంకరయ్య విద్యార్థు లకు శిక్షణ ఇచ్చిన వ్యాయామ ఉపాధ్యాయురాలు విజయప్రశాంతికి శుభాకాంక్షలు తెలిపారు.

## గుడిబండ మండలంలో యూరియా అందుబాటులో - రైతులు సద్వినియోగం చేసుకోవాలి

**గుడిబండ, (ప్రజా జ్యోతి) డిసెంబర్ 31:** గుడిబండ మండలంలోని రైతులకు పంటల సాగు కోసం అవసరమైన యూరియా ఎరువు ప్రస్తుతం అందుబాటులో ఉందని మండల వ్యవసాయ అధికారి శ్రీ విరా నరేష్ తెలిపారు. మండలంలోని సి.సి.గిరి, కొంకళ్లు, రాళ్లపల్లి, తాలికెర, మోరుబాగల్ రైతు సేవా కేంద్రాలలో యూరియా నిల్వలు సిద్ధంగా ఉన్నాయని ఆయన పేర్కొన్నారు.రైతులు తమ ఆధార్ కార్డు లేదా పాస్‌బుక్‌తో సంబంధిత రైతు సేవా కేంద్రాలను సంప్రదించి అవసరమైన యూరియాను పొందవచ్చని అధికారులు సూచించారు. పంటల ఆరోగ్య వృద్ధికి, దిగుబడుల పెరుగుదలకు యూరియా కీలకమైందని, అందువల్ల ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వ్యవసాయ శాఖ విజ్ఞప్తి చేసింది.రైతులు ఎరువుల కొరత లేకుండా ముందస్తుగా అవసరమైన యూరియాను పొందాలని, ఏవైనా సందేహాలుంటే సంబంధిత కేంద్రాలను సంప్రదించాలని అధికారులు సూచించారు.

## ప్రతి ఒక్కరి జీవితంలో నూతన సంవత్సరం వెలుగులు నింపాలి

విద్యార్థుల్లో సంతోషం నింపేందుకు సంవత్సరాంతపు సంబరాలు..
శ్రీ ఆదిత్య స్కూల్ చైర్మన్ కడియాల వెంకట్, ప్రిన్సిపల్ రాజ్యలక్ష్మీ



**ఎటపాక,డిసెంబర్ 31(ప్రజాజ్యోతి):**విద్యార్థుల్లో సంతోషం నింపేందుకు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని,ప్రతి ఒక్కరి జీవితంలో నూతన సంవత్సరం వెలుగులు నిండాలని శ్రీ ఆదిత్య స్కూల్ చైర్మన్ కడియాల వెంకట్, ప్రిన్సిపల్ రాజ్యలక్ష్మీ అన్నారు.ఎటపాక మండలం తోటపల్లి శ్రీ ఆదిత్య స్కూల్ ఆవరణలో బుధవారం సంవత్సరాంతపు వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఇందులో భాగంగా విద్యార్థులకు లక్కీ డిప్ ప్రోగ్రామ్ చేపట్టారు.ప్రత్యేకంగా నిర్వహించిన లక్కీ డిప్ లో అదృష్టం వరించిన వారికి బహుమతులు అందజేశారు.ఈ సందర్భంగా వెంకట్ మాట్లాడుతూ,ప్రతి సంవత్సరం పాఠశాలలో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతోందన్నారు.నూతన సంవత్సరాన్ని విద్యార్థులు సంతోషంగా ఆహ్వానించేందుకు ఇది దోహదపడుతుందన్నారు. ఇందుకోసం విద్యార్థులు ప్రదర్శించిన నృత్యాలు అందరినీ ఆకట్టుకున్నాయి .లక్కీ డిప్ బహుమతులు అందజేసే ప్రక్రియ ఆకర్షణగా నిలిచింది.అనంతరం అన్నీ తరగతుల విద్యార్థులు కేక్ కట్ చేసి అందరికీ పంచారు.ఈ కార్యక్రమంలో ఇంచార్జీ మల్లిక,శ్రీనివాస్, సంధ్య,ప్రసన్న, నాగేశ్వరావు,జ్యోష?,శ్రీను, నాగేంద్రమ్మ,వరలక్ష్మి,నమ్రత, రమాదేవి,వాసవి ,శివానిఇమాన్సి,వెంకటలక్ష్మిజయంతి,శివాదేవి,విద్యార్థులతల్లిదండ్రులు,గ్రామస్తులు పాల్గొన్నారు.

# నూతన సంవత్సరం--2026 జిల్లా ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేసినఆళ్లగడ్డ డిఎస్పి శ్రీ కె. ప్రమోద్



**ఆళ్లగడ్డ ప్రజా జ్యోతి న్యూస్ డిసెంబర్ 31:** నూతన సంవత్సరం 2026 ను ప్రజలందరూ బాధ్యతాయుతంగా, శాంతియుతంగా జరుపుకోవాలని ఆళ్లగడ్డ డిఎస్పి కె. ప్రమోద్ పిలుపునిచ్చారు.ప్రజల భద్రత, శాంతిభద్రతల పరిరక్షణ దృష్ట్యా నూతన సంవత్సరరా ఆళ్లగడ్డ సబ్ డివిజన్ వ్యాప్తంగా కొన్ని ఆంక్షలు మరియు భద్రతా చర్యలు అమలు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.ముఖ్య ఆంక్షలు,చర్యలు:- ఆళ్ళగడ్డ సబ్ డివిజన్ వ్యాప్తంగా నిరీ?త సమయానికి హొటళ్ళు, మద్యం దుకాణాలు, బార్లు, ఇతర వాణిజ్య సంస్థలు మూసివేయబడతాయని ముఖ్య పట్టణాలు, ప్రధాన రహదారులపై ప్రత్యేక పోలీస్ బృందాలతో విస్తృత తనిఖీలు నిర్వహించబడతాయని డిసెంబర్ 31 రాత్రి మరియు జనవరి 1 తేదీల్లో సబ్ డివిజన్ అంతటా పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.ఆళ్లగడ్డ సబ్ డివిజన్ వ్యాప్తంగా డీజేలు, లౌడ్స్పీకర్ల వినియోగం, శబ్ద కాలుష్యం, అశ్లీల నృత్యాలు పూర్తిగా నిషేధించబడ్డాయని,నిబంధనలు ఉల్లంఘిస్తే కేసులు నమోదు చేయబడతాయని బహిరంగ ప్రదేశాల్లో కేక్ కటింగ్, డాన్సులు, పార్టీలు, రంగులు పూయడం, టపాకాయలు కాల్చడం పూర్తిగా నిషేధించబడిందని - బైక్ రేసింగ్, అధిక వేగంతో వాహనాలు నడపడం, మద్యం సేవించి వాహనాలు నడపడం, మైనర్లకు వాహనాలు ఇవ్వడం లేదా వారు నడపడం వంటి చర్యలకు పాల్పడితే చట్టపరమైన చర్యలతో పాటు డ్రైవింగ్ లైసెన్స్ రద్దుకు సిఫారసు చేయబడుతుంది. మైనర్లకు వాహనాలు ఇస్తే మోటార్ వెహికల్ యాక్ట్ ప్రకారం వారి తల్లిదండ్రుల పైన కూడా కేసులు నమోదు చేయబడతాయని -మహిళల భద్రత ను దృష్టి లో ఉంచుకొని మఫ్టీ టీం లు ఏర్పాటు చేయడం జరుగుతుందని,డిసెంబర్ 31 రాత్రి ఎవరైనా మహిళల పై అసభ్యంగా ప్రవర్తించిన , వారిపై చెడు కామెంట్లు చేసిన వారిపై చట్ట పరంగా కఠిన చర్యలు తీసుకొనబడతాయని తెలిపారు.అలాగే - ప్రైవేట్ ప్రదేశాల్లో జరిగే కార్యక్రమాలకు ముందస్తు పోలీస్ అనుమతి తప్పనిసరి గా తీసుకోవాలని- డిసెంబర్ 31 రాత్రి 8 :00 గంటల నుండి బందోబస్తు ఏర్పాటు చేయడం జరుగుతుందని- సబ్ డివిజన్ వ్యాప్తంగా ముఖ్యమైన ప్రాంతాల్లో డ్రోన్ల ద్వారా నిఘా ఏర్పాటు చేయబడింది.చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవు. అత్యవసర సమయం లో డయల్ 100 కానీ 112 కు గాని ఫోన్ చేసి సమాచారం ఇవ్వగలరని,- యువత తొందరపాటు చర్యలకు పాల్పడి కేసుల్లో ఇరుక్కొని తమ విలువైన భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని సూచించారు.- నూతన సంవత్సరం ప్రతి కుటుంబానికి పండుగలా ఉండాలి కానీ విషాదానికి దారి తీయకూడదు అని ఆళ్లగడ్డ డి ఎస్ పి కే ప్రమోద్ తెలిపారు.

# కూటమి ప్రభుత్వ అభివృద్ధిని ప్రస్తావిస్తూ ప్రొద్దుటూరు ఎమ్మెల్యే ప్రెస్ మీట్

ప్రొద్దుటూరు ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసిన ఎమ్మెల్యే వరదరాజుల రెడ్డి



**డిసెంబర్ 31 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్** ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి బుధవారం స్థానిక నెహ్రూ రోడ్డు లోని టిడిపి కార్యాలయంలో ఆయన విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ 2026 నూతన సంవత్సరం ప్రజలకు సకల శుభాలు కలగాలని కోరుకుంటూ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కూటమి ప్రభుత్వ పాలనలో రాష్ట్రం లో పారిశ్రామికీకరణ, రాజధాని నిర్మాణం, ఒకవైపు అభివ ృద్ధి, మరో వైపు సంక్షేమం అందిస్తున్నదని వివరించారు. సూపర్ సిక్స్ హామీ లైన తల్లికి వందనం, మహిళలకు, దివ్యాంగులకు ఫ్రీ బస్సు, అన్నదాత సుఖీభవ, దీపం 2 వంటి పతకాలు అందించడంతో పాటు, అన్నా క్యాంటీన్ లు ఏర్పాటు చేసి పేదలకు అండగా నిలిచామన్నారు. ప్రొద్దుటూరు లో మరో అన్నా క్యాంటీన్ ఏర్పాటు చేయనున్నారు. ప్రొద్దుటూరు లో మైదుకూరు రోడ్డు సుందరీకరణ, కొర్రపాడు రోడ్డు, యర్రగుంట్ల రోడ్డు విస్తరణ, బుడ్డాయపల్లె, పొట్టిపాడు రోడ్డు నిర్మాణం చేపట్టామని, ఇప్పటి వరకు ప్రొద్దుటూరు నియోజకవర్గంలో దాదాపు 72 కోట్ల రూపాయల అభివ ృద్ధి పనులు జరిగాయని, మరో 18 లక్షల మేర పనులు జరుగుతు న్నాయని వివరించారు. డ్రైనేజీ సమస్య పరిష్కారం కోసం 360 కోట్ల రూపాయల నిధులు మంజూరు కానున్నాయని తెలిపారు. వైసీపీ వారు కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివ ృద్ధి, సంక్షేమం గుర్తించరా? - పట్టణ టిడిపి అధ్యక్షులు చల్లా రాజగోపాల్ యాదవ్! వైసీపీ వారు కూటమి చేస్తున్న అభివ ృద్ధి, సంక్షేమం గుర్తించరా అని పట్టణ టిడిపి అధ్యక్షులు చల్లా రాజగోపాల్ యాదవ్ ప్రశ్నించారు. రాష్ట్రంలో అభివ ృద్ధి, సంక్షేమం రాజధాని నిర్మాణం, పారిశ్రామికీకరణ జరుగుతోంటే ప్రజలకు మేలు జరిగితే ఓర్వలేని వైసీపీ వారు విమర్శలు చేయడం సరికాదని వివరించారు. వారిలా మద్యపాన నిషేధం అని, కల్తీ మద్యం అందించడం, ఫించన్ వెయ్యి రూపాయల పెంపుకు 5 సంవత్సరాలు తీసుకుని ప్రస్తుతం విమర్శించడం దారుణమన్నారు. నూతన సంవత్సరం నుండి కూటమి ప్రభుత్వం చేస్తున్న మంచిని తెలపడంతో పాటు, వైసీపీ వారిని సరైన సమాధానం ఇవ్వాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ బచ్చల పుల్లయ్య, టిడిపి జిల్లా కార్యదర్శి తలారి పుల్లయ్య, మాజీ కౌన్సిలర్లు చౌడం వెంకట కొండయ్య, ఇ.వి. సుధాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం నిర్వీర్యం..

ఇది గ్రామీణ పేద ప్రజలపై దాడే!
ప్రొద్దుటూరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్



**డిసెంబర్ 31 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్** గ్రామీణ పేద ప్రజల జీవనాధారాలను దెబ్బతీసేలా కేంద్ర ప్రభుత్వం విధానాలు అమలవుతున్నాయని ప్రొద్దుటూరు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఇరాన్ భాష ఆరోపించారు. బుధవారం ఈ విషయమై ఆయన మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాలకు కేంద్ర ప్రభుత్వ నిర?యాలు శాపంగా మారాయని ఆయన మండిపడ్డారు. గ్రామీణ పేదల జీవితానికి భరోసాగా నిలిచిన మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకాన్ని కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం నిర్వీర్యం చేస్తోందని తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ఈ పథకం కేవలం సంక్షేమ పథకం కాదని, పని చేయాలనుకునే ప్రతి గ్రామీణ కుటుంబానికి గౌరవప్రదమైన జీవనం కల్పించేందుకు తీసుకువచ్చిన హక్కు ఆధారిత చట్టమని స్పష్టం చేశారు. దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర రెడ్డి 2006లో ఈ పథకాన్ని అమలు చేశారని గుర్తు చేశారు. అప్పట్లో వేతనాల ఖర్చును కేంద్ర ప్రభుత్వం 100 శాతం భరించగా, మౌలిక సదుపాయాలు/మెటీరియల్ ఖర్చులకు కేంద్రం 75 శాతం, రాష్ట్రం 25 శాతం నిధులు అందించి ఈ పథకం విజయవంతంగా కొనసాగిందన్నారు. కానీ బీజేపీ ప్రభుత్వం ఉపాధి హామీ పథకాన్ని కేంద్రం 60 శాతం, రాష్ట్రాలు 40 శాతం భరించే విధానంగా మార్చి, రాష్ట్రాలపై భారీ ఆర్థిక భారం మోపుతోందని ఇరాన్ భాష ఆరోపించారు. ఈ విధానం కొనసాగితే రానున్న కాలంలో ఉపాధి హామీ పథకం నిర్వీర్యమయ్యే ప్రమాదం ఉందని హెచ్చరించారు. ఈ విధానం కొనసాగితే రానున్న కాలంలో ఉపాధి హామీ పథకం నిర్వీర్యమయ్యే ప్రమాదం ఉందని హెచ్చరించారు. ఉపాధి హామీ పథకం బలంగా అమలైతే గ్రామాల్లో పనులు ఉంటాయని, వలసలు తగ్గుతాయని, గ్రామీణ ఆర్థిక వ్యవస్థ నిలబడుతుందని తెలిపారు. అయితే నేటి పరిస్థితుల్లో కేంద్ర ప్రభుత్వం తీసుకుంటున్న విధానాల వల్ల ఈ పథకం కాగితాలకే పరిమితమైందని విమర్శించారు. నిధుల కొరత పేరుతో పనులు నిలిపివేయడం, పనిదినాలు తగ్గించడం, వేతనాల చెల్లింపుల్లో జాప్యం చేయడం ద్వారా పేద వర్గాలను ఇబ్బందులకు గురిచేస్తున్నారని అన్నారు.

# పేదలకు భరోసాగా ముఖ్యమంత్రి సహాయనిధి

- బాధితులకు సి.ఎం.ఆర్.ఎఫ్ చెక్కులను
అందజేసిన ఎమ్మెల్యే కూన రవికుమార్ సతీమణి కూన ప్రమీల



**పొందూరు ,ప్రజా జ్యోతి న్యూస్ :** అనారోగ్య సమస్యలతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న పేదల కుటుంబాలకు భరోసాగా ముఖ్యమంత్రి సహాయనిధి నిలుస్తుందని ఆమదాలవలస ఎమ్మెల్యే కూన రవికుమార్ సతీమణి ,పొందూరు మండల మాజీ ఎంపీపీ కూన ప్రమీల అన్నారు. పొందూరు మండలం బురిడి కంచరాం , ధర్మపురం , రాపాక గ్రామాలలో అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న వారికి చికిత్స నిమిత్తం సి.ఎం.ఆర్.ఎఫ్ చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బాధలో ఉన్న కుటుంబాలను ఆదుకోవడమే ప్రభుత్వ ధ్యేయమని , ఎవరైనా కష్టాల్లో ఉన్నారని తెలిస్తే వారి అర్జీలను పరిశీలించి ఎమ్మెల్యే కూన రవికుమార్ ముఖ్యమంత్రి సహాయ నిధి మంజూరు అయ్యేందుకు ప్రత్యేక చొరవ కనబరుస్తున్నారని తెలిపారు. చికిత్స కోసం భారీ ఖర్చులు భరించలేని స్థితిలో ఉన్న వారికి ప్రభుత్వం అందిస్తున్న ఈ ఆర్థిక సహాయం ఎంతో ఊరట కలిగిస్తుందని తెలిపారు. ఎవరైనా అనారోగ్యం లేదా ప్రమాదాల భారిన పడి ఆర్థికంగా నష్టపోయి ఇబ్బందులకు గురి అవుతున్నట్లయితే తమ ద ృష్టికి తీసుకురావాలని పేర్కొన్నారు. ప్రజల సంక్షేమం కోసం కూటమి ప్రభుత్వం అహర్నిశలు క ృషి చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల పార్టీ అధ్యక్షులు చిగిలపల్లి రామ్మోహన్, పి. ఏ.సి.ఎస్ అధ్యక్షులు వండాన మురళీ ,తదితరులు పాల్గొన్నారు

# ప్రజా సంక్షేమానికి కూటమి ప్రభుత్వం పెద్దపీట

- పెంచిన పింఛన్లతో పేదల సంక్షేమానికి నూతన దిశ
- టిడిపి మండల పార్టీ అధ్యక్షులు చిగిలపల్లి రామ్మోహన్



**పొందూరు ,ప్రజాజ్యోతి న్యూస్ :** పేదల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందని టిడిపి మండల పార్టీ అధ్యక్షులు చిగిలపల్లి రామ్మోహన్ అన్నారు.పొందూరు మండల కేంద్రంలో ఎన్టీఆర్ భరోసా ఫించన్లు పంపిణీ కార్యక్రమంలో భాగంగా ఇంటింటికీ వెళ్ళి లబ్ధిదారులకు ఫించన్లు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికారంలోకి రాగానే ఇచ్చిన మాట ప్రకారం ఒక్కసారిగా ఫించన్లు పెంచిన ఘనత కూటమి ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. పెరిగిన పింఛన్లతో ఆర్థిక సహాయం లభిస్తుందని ,దీంతో ప్రజల రోజువారీ అవసరాలకు తీర్చుకునేందుకు ఉపయోగకరంగా ఉంటుందన్నారు. ఇంటి వద్దకే ఫించన్లు పంపిణీ చేయడం ద్వారా సమయపాలన తో పాటు అవినీతికి ఆస్కారం లేకుండా పారదర్శక వ్యవస్థకు శ్రీకారం చుట్టిందన్నారు. అర్హులైన ప్రతీ ఒక్కరికీ ఫించన్ అందించడమే కాకుండా ,పెండింగ్ లో ఉన్న ఫించన్ సమస్యలను పరిష్కరించడం , కొత్తగా అర్హత సాధించిన వారికి తక్షణమే ఫించన్లు మంజూరు చేయడం జరుగుతుందన్నారు. సంక్షేమం ,అభివ ృద్ధి రెండు కలలుగా భావిస్తూ చంద్రబాబు నాయుడు పాలన సాగిసున్నారన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ రేగిడి లక్ష్మీ , మండల ఉపాధ్యక్షులు బాడాన శేషగిరి ,పంచాయతీ కార్యదర్శి జగదీశ్వర రావు ,కాలేపు శ్రీనివాస రావు , దండా మురళీ పలువురు కార్యకర్తలు ,నాయకులు పాల్గొన్నారు.

# సంక్షేమమే అన్నీ వర్గాలకు క్షేమదాయకం..!

పింఛన్ పంపిణీ కార్యక్రమంలో
మాజీ జడ్పీ.టి.సి ముత్యాల రామారావు



**వి.ఆర్.పురం, డిసెంబర్31(ప్రజాజ్యోతి)** కూటమి ప్రభుత్వంఅందిస్తున్న సంక్షేమమే అన్ని వర్గాలకు క్షేమదాయకంగా మారిందని,మాజీ జడ్పీ.టి.సి,ముత్యాల రామారావు, వివరించారు.బుధవారం వరరామచంద్రాపురంలో పర్యటించి,వ ృద్దులు,దివ్యాంగులు, వితంతువు,తదితరులకు పింఛన్ నగదును ఆయన అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు సంక్షేమ పథకాలను అందించడంలో చంద్రబాబునేత ృత్వంలోని కూటమి ప్రభుత్వం ఎక్కడ రాజీపడటం లేదని,పేర్కొన్నారు.ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు,అంటేనే విజనరీ సంక్షేమం,అభివ ృద్ధి,అని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలోమాజీ సొసైటీ చైర్మన్ ముత్యాల చంద్రశేఖర్,జనసేనపార్టీ అధ్యక్షుకార్యదర్శిలు ములకాల సాయికృష,బాగుల అంజన్ రావు,కూటమి పార్టీ నాయకులు,కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

# అనాధ పిల్లలతో డిఎస్పి నూతన సంవత్సర సంబరాలు



**ఆళ్లగడ్డ ప్రజా జ్యోతి న్యూస్ డిసెంబర్ 31 :** ఆళ్లగడ్డ సబ్ డివిజన్ పోలీస్ శాఖ వారి ఆధ్వర్యంలో నూతన సంవత్సరం ను పురస్కరించుకొని ఆళ్లగడ్డ పరిధి లోని పెద్దచింతకుంట రోడ్ వద్ద నున్న బాల సదనం నందు భోజన కార్యక్రమాన్ని ఆళ్లగడ్డ డీస్పీ శ్రీ కె. ప్రమోద్ ఏర్పాటు చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఆళ్లగడ్డ డీఎస్పీ ప్రమోద్ విద్యార్థులకు స్వయంగా భోజనం వడ్డించారు. అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేస్తూ వారితో స్నేహపూర్వకంగా మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పట్టణ సీఐ యుగంధర్ బాబు, రూరల్ సీఐ రమణ సబ్ డివిజన్లోని ఎస్ఐలు పాల్గొన్నారు.

# బాధ్యతాయుతంగా, క్రమశిక్షణతో విధులు నిర్వర్తించి పదవీ విరమణ పొందడం అభినందనీయం

మీ సేవలు చిరస్మరణీయం
పదవీ విరమణ పొందిన ప్రొద్దుటూరు వన్ టౌన్ ఎస్.ఐ
కె.పి.బి వెంకట రెడ్డి, చిన్నచౌకు ఎ.ఎస్.ఐ ఎ.ఎస్ ప్రసాద్ లను
ఘనంగా సన్మానించి ఆత్మీయ వీడ్కోలు పలికిన వై.ఎస్.ఆర్
కడప జిల్లా ఎస్.పి షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఐ.పి.ఎస్





**డిసెంబర్ 31 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్ :** సుదీర్ఘకాలంపాటు పోలీస్ శాఖకు విశేష సేవలందించి పదవీ విరమణ పొందడం అభినందనీయమని జిల్లా ఎస్.పి షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఐ.పి.ఎస్ పేర్కొన్నారు. బుధవారం జిల్లా పోలీస్ కార్యాలయంలోని 'పెన్నార్' పోలీస్ కానారేన్స్ హాలులో డిసెంబర్ నెలాఖరున పదవీ విరమణ పొందిన ప్రొద్దుటూరు వన్ టౌన్ ఎస్.ఐ కె.పి.బి వెంకట రెడ్డి, చిన్నచౌకు ఎ.ఎస్.ఐ ఎ.ఎస్ ప్రసాద్ లను జిల్లా ఎస్.పి షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఐ.పి.ఎస్ శాలువా కప్పి సన్మానించి జ్ఞాపికలు అందచేసి ఘనంగా వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్.పి మాట్లాడుతూ పోలీస్ శాఖలో చేరినప్పటినుండి ఇప్పటివరకూ శాంతిభద్రతల పరిరక్షణకై సేవ చేస్తూ పదవీ విరమణ పొందడం అద ృష్టమన్నారు. విధి నిర్వహణలో అందించిన సేవలే ఉద్యోగానంతరం కూడా గుర్తుండిపోయేలా మంచి పేరు ప్రఖ్యాతులు తెస్తాయన్నారు. పోలీస్ ఉద్యోగం కష్టం తో కూడుకున్నదని, మానసికంగా, శారీరకంగా ధ ృడంగా ఉంటేనే సమర్ధవంతమైన విధినిర్వహణ సాధ్యమవుతుందన్నారు. పదవీ విరమణ పొందుతున్న మీ గురించి బంధువులు, మిత్రులు మాట్లాడిన విధానం మీ పై మరింత గౌరవాన్ని పెంచుతుందన్నారు. విధి నిర్వహణలో అప్పటి కఠిన పరిస్థితుల్లో ఉద్యోగ బాధ్యతలు నిర్వర్తించడం సాధారణ విషయం కాదని, నిబద్ధత, అంకితభావంతో జిల్లా పోలీస్ శాఖకు అందించిన సేవలను శాఖ ఎప్పటికీ గుర్తుంచుకుంటుందన్నారు. ఎలాంటి రిమార్క్ లేకుండా మంచి సర్వీస్ తో పదవీ విరమణ పొందడం అభినందనీయమన్నారు. పదవీ విరమణ పొందిన తర్వాత కూడా మీరు పోలీసు కుటుంబంలో సభ్యులేనని, భవిష్యత్తులో ఎలాంటి సహాయం కావాలన్నా పోలీస్ శాఖ ఎల్లవేళలా తోడుగా ఉంటుందని జిల్లా ఎస్.పి గారు భరోసా ఇచ్చారు. సకాలంలో రిటైర్ మెంట్ బెనిఫిట్స్ అందేలా అన్ని చర్యలు తీసుకుంటామన్నారు. ఆరోగ్యంపట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని, కుటుంబ సభ్యులతో ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో గడపాలని ఆకాంక్షించారు. పదవీ విరమణ సందర్భంగా పదవీ విరమణ పొందుతున్న వారి జీవిత ఘట్టంలోని విశేషాలు, విధి నిర్వహణలో సాధించిన ఘనతలు, పొందిన అభినందనలను పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా ప్రదర్శించిన ఆడియో విజువల్ ప్రదర్శన ఆహుతులను విశేషంగా అలరించింది. సన్మాన గ్రహీతలు ఎస్.ఐ కె.పి.బి వెంకట రెడ్డి, చిన్నచౌకు ఎ.ఎస్.ఐ ఎ.ఎస్ ప్రసాద్ లు మాట్లాడుతూ వారి సర్వీస్ లోని ముఖ్య ఘటనలను, వారి ఉద్యోగ అనుభవాలను ఈ సందర్భంగా పంచుకున్నారు. విధి నిర్వహణలో చోటుచేసుకున్న కఠిన పరిస్థితులను వివరించారు. కార్యక్రమంలో అడిషనల్ ఎస్.పి (అడ్మిన్) కె.ప్రకాష్ బాబు, ఏ.ఆర్ అదనపు ఎస్.పి బి.రమణయ్య, మహిళా పి.ఎస్ డి.ఎస్.పి ఈ.బాలస్వామి రెడ్డి, ఆర్.ఐ లు శ్రీశైల రెడ్డి,సోమశేఖర్ నాయక్, ఆర్.ఎస్.ఐ వెంకటేశ్వర్లు, పోలీస్ అధికారుల సంఘం జిల్లా అధ్యక్షుడు దూలం సురేష్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఉప్పు శంకర్, పదవీ విరమణ పొందిన సిబ్బంది కుటుంబ సభ్యులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఆర్వో వాటర్ ప్లాంట్ ని ప్రారంభించిన ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి



**డిసెంబర్ 31 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్ :** రాజుపాలెం మండలం వాసుదేవపురం గ్రామం నందు 15వ ఫైనాన్స్ నిధులతో 2.08 లక్షల వ్యయంతో ఆర్వో వాటర్ ప్లాంట్ ని ప్రారంభించిన ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి. ఈ కార్యక్రమంలో రాజుపాలెం ఎంపీడీవో రామనాథ రెడ్డి, ఎమ్మార్వో మనోహర్ రెడ్డి, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# పైప్ లైన్ పనులకు భూమి పూజ చేసిన ఎమ్మెల్యే నంద్యాల



**డిసెంబర్ 31 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్ :** స్థానిక కుమ్మరికొట్టాల రిషి అపార్ట్మెంట్ వద్ద ప్రొద్దుటూరు మున్సిపాలిటీ పరిధిలోని మొత్తం 8 వార్డులకు కలిపి 4 కిలోమీటర్ల మేరకు పైప్ లైన్ పనులకు భూమి పూజ చేసిన ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి.మున్సిపాలిటీ కమిషనర్ రవిచంద్రారెడ్డి,రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ నల్లబోతుల నాగరాజు,తెలుగుదేశం పార్టీ కడప జిల్లా పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి వై.ఎస్ జబీబుల్లా,టౌన్ బ్యాంక్ చైర్మన్ బొగ్గుల సుబ్బారెడ్డి,రాజుపాలెం టీడీపీ అధ్యక్షుడు కృషా?రెడ్డి,టీడీపీ మాజీ పట్టణ అధ్యక్షుడు ఇవి సుధాకర్ రెడ్డి,మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ కొండయ్య,బోగా బాల వీరయ్య,వీరయ్య,మార్తల గురివి రెడ్డి,మున్సిపాలిటీ అధికారులు,వార్డు ప్రజలు పాల్గొన్నారు.


# విలేకరి రాజన్నకు ఆర్థిక సహాయం10 వేల రూపాయలు అందజేసిన ఎస్ఐ లోకేష్..



**కంబదూరు డిసెంబర్:31(ప్రజా జ్యోతి) న్యూస్ రిపోర్టర్ ఖాన్, :** గత వారం రోజుల క్రితం కళ్యాణదుర్గం .. కంబదూరు ప్రధాన రహదారి లో కామక్కపల్లి బోయలపల్లి గ్రామాల మధ్య గత వారం రోజుల క్రితం గాయ పడ్డ విలేకరి తిమ్మాపురం రాజన్న ను , బుధవారం ఎస్ఐ లోకేష్ కుమార్ తిమ్మాపురం గ్రామంలో పరామర్శించి , ఆరోగ్య పరిస్థితు లను అడిగి తెలుసుకుని 10 వేల రూపాయలను ఆర్థిక సాయం అందజేశారు .

# మండల ప్రజలకు.క్రైస్తవ సోదరులకు. మానవ హక్కుల నేర నిరోధక సంఘ ప్రతినిధులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన అనంతగిరి మండల నేర నిరోధక సంఘం ప్రతినిధులు.







**అనంతగిరి మండలం. డిసెంబర్ 31. ప్రజా జ్యోతి న్యూస్.రిపోర్టర్ శంకర్.** అల్లూరి సీతారామరాజు జిల్లా. అనంతగిరి మండలం ప్రజలకు. క్రైస్తవ సోదరులకు. క్రైస్తవ సంఘ పెద్దలకు. మానవ హక్కుల నేర నిరోధక సంఘం కేంద్ర. రాష్ట్ర. మండలప్రతినిధులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన అనంతగిరి మండల మానవ హక్కుల నేర నిరోధక సంఘం ప్రతినిధులు ప్రెసిడెంట్ వంతల రాజు. మండల సెక్రెటరీ చిట్టం రమేష్. మండల ట్రెజరర్ కొర్ర రాజు. మండల జాయింట్ సెక్రెటరీ పాంగి అప్పలస్వామి. మండల వైస్ ప్రెసిడెంట్ సోమల సోమేసులు తెలిపారు2026.సంవత్సరంలో ప్రజలందరూ సుఖ సంతోషాలతో జీవించాలని ప్రార్థన చేశారు

# కొత్తగా కడప జిల్లా...!



**డిసెంబర్ 31 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్ :** రాజంపేట నియోజకవర్గాన్ని కడప జిల్లాలో కలుపుతూ ప్రభుత్వం తుది నోటిఫికేషన్ ను విడుదల చేసింది. ఇప్పుడు కడప జిల్లా 40 మండలాలు 5 రెవెన్యూ డివిజన్లుగా, అందులో బద్వేల్, కడప, జమ్మలమడుగు, పులివెందుల, రాజంపేట గా ఏర్పాటయింది. బద్వేల్ రెవెన్యూ డివిజన్లో 9 మండలాలు, కడపలో 9, జమ్మలమడుగులో 10, పులివెందులలో 8, రాజంపేటలో 4 మండలాలు ఉంటాయి. అన్నమయ్య, నెల్లూరు, తిరుపతి, మార్కాపురం, అనంతపురం, సత్యసాయి జిల్లాలు కడప జిల్లా సరిహద్దుగా ఉంటాయి.

# నూతన సంవత్సరం ప్రతి ఒక్కరికి మంచి జరగాలని ఆశిస్తూ...టిడిపి మండల పార్టీ అధ్యక్షులు వీరంకి వీరస్వామి కితాబు...!!




**నందిగామ/జి.కొండూరు:( డిసెంబర్ 31,ప్రజా జ్యోతి బ్యూరో బి.నాగేశ్వరరావు జి.కొండూ రు):**నందిగామ మండలం కంచల గ్రామానికి చెందిన తెలుగుదేశం నందిగామ మండల పార్టీ అధ్యక్షులు వీరంకి వీరస్వామి..పత్రికా ప్రకటన ద్వారా తెలియజేస్తూ... 2026వ నూతన సంవత్సరం నందిగామ నియోజకవర్గంలోని అన్ని వర్గాల ప్రజలకు తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు, కుటుంబ సభ్యులకు,మిత్రులకు ఈ నూతన సంవత్సరం అన్ని విధాలుగా మంచి జరగాలని ప్రతి ఒక్కరూ సుఖ ఆరోగ్య సౌభాగ్యాలతో ఉండాలని కోరుతూ.... ప్రతి ఒక్కరికి నూతన సంవత్సర.... సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేస్తున్నట్లు వీరంకి వీరస్వామి తెలిపారు.ఈ సందరరేగానే ఆయన మాట్లాడుతూ.....నందిగామ నియోజకవర్గ శాసనసభ్యురాలు తంగిరాల సౌమ్య....ఆమె సుఖ ఆరోగ్య సౌభాగ్యాలతో ఉండాలని ఆశిస్తూ...నూతన సంవత్సర మరియు సంక్రాతి శుభాకాంక్షలు తెలియజేస్తున్నట్లు వీరంకి వీరస్వామి తెలిపారు.


# పెన్షన్ పంపిణీలో..ఎం.పి.డి.ఓ ఇమ్మానియల్..



**వి.ఆర్.పురం,డిసెంబర్31(ప్రజా జ్యోతి)**వరరామచంద్రాపురం మండలంలో మండల అభివృద్ధి అధికారి ఇమ్మానియల్, పెన్షన్ పంపిణీ చేశారు.బుధవారం ఈ సందరాన్నీ పురస్కరిం చుకొని ఆయన మాట్లాడుతూ,ప్రభుత్వం ఆదేశాలు అనుసరించి ఉదయం నుంచి సిబ్బంది,ప్రజాప్రతినిధులు,అనుకున్న దానికన్నా అదుతేఓగా పంపిణీ చేశామని తెలిపారు.టార్గెట్ మధ్యాహ్నం లోపే పూర్తి చేశామని చెప్పారు.మారుమూల ప్రాంతాల్లో సైతం పెన్షన్లు పంపిణీ జరిగిందని వివరించారు. అన్నీ ప్రభుత్వంశాఖల ఉద్యోగులు పాల్గొన్నారని సూచించారు.

# పేదల జీవితాల్లో వెలుగులు నింపుతున్న కూటమి ప్రభుత్వం

- ప్రజల గడప వద్దకే సంక్షేమం
- ఎన్టీఆర్ భరోసా ఫించన్లు పంపిణీ కార్యక్రమంలో ఆంధ్రరాష్ట్ర నాగవంశ వెలోరే కార్పొరేషన్ చైర్మెన్ ఎరుబోతు రమణారావు




**విజయవాడ , ప్రజాజ్యోతి న్యూస్:**పేదల జీవితాల్లో వెలుగులు నింపే దిశగా కూటమి ప్రభుత్వం చర్యలు చేపడుతుందని ఆంధ్రరాష్ట్ర నాగవంశ వెలోరే కార్పొరేషన్ చైర్మెన్ ఎరుబోతు రమణారావు అన్నారు. విజయవాడ సెంట్రల్ నియోజకవర్గం 57 వ డివిజన్ న్యూ రాజరాజేశ్వరీ పేట ( ఎన్టీఆర్ నగర్ ) నందు ఎన్టీఆర్ భరోసా ఫించన్ పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొని లబ్దిదారులకు ఫించన్లు అందజేశారు. ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ ప్రజా సంక్షేమానికి కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందన్నారు. అధికారంలోకి రాగానే ఇచ్చిన మాట ప్రకారం ఒక్కసారిగా ఫించన్లు పెంచిన ఘనత కూటమి ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. పెరిగిన పింఛన్లతో ఆర్థిక సహాయం లభిస్తుందని ,దీంతో ప్రజల రోజువారీ అవసరాలకు తీర్చుకునేందుకు ఉపయోగకరంగా ఉంటుందన్నారు. ఇంటి వద్దకే ఫించన్లు పంపిణీ చేయడం ద్వారా సమయపాలన తో పాటు అవినీతికి ఆస్కారం లేకుండా పారదర్శక వ్యవస్థకు శ్రీకారం చుట్టిందన్నారు. అర్హులైన ప్రతీ ఒక్కరికీ ఫించన్ అందించడమే కాకుండా ,పెండింగ్ లో ఉన్న ఫించన్ సమస్యలను పరిష్కరించడం , కొత్తగా అర్హత సాధించిన వారికి తక్షణమే ఫించన్లు మంజూరు చేయడం జరుగుతుందన్నారు. సంక్షేమం ,అభివృద్ధి రెండు కళ్ళుగా భావిస్తూ చంద్రబాబు నాయుడు పాలన సాగిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో కబీర్ ,నాగుల్ మీరా ,అప్పలనాయుడు , ఇమ్మాన్యువల్,రాజు ,శివ ,శృతి , లీల,రాణి ,సరోజినీ ,రేణుక ,కుమారి ,శైలజ ,సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహం ముందు ధర్నా

కూటమి ప్రభుత్వం విద్యార్థులను మోసం చేస్తుంది.
విద్యార్థుల యువతతో పెట్టుకుంటే ఏ ప్రభుత్వాలు కూడా నిలిచిన చరిత్ర లేదు.
ప్రశ్నించినందుకు ఏఐఎస్ఎఫ్ ఏఐవైఎఫ్ నాయకులపై రౌడీషీట్ కేసులు.
విశాఖపట్నంలో ఏఐఎస్ఎఫ్ ఏఐవైఎఫ్ నాయకులపై ఓపెన్ చేసిన రౌడీషీట్ ను వెంటనే ఎత్తివేయాలి.
విద్యారంగ సమస్యల పరిష్కరించమని రాష్ట్ర ప్రభుత్వం ఉద్యమాలు చేస్తే,విద్యార్థి యువజన నాయకుల పైన రౌడీషీట్ ఓపెన్ చేస్తారా.
గత ప్రభుత్వంలో తప్పుడు కేసులు పెట్టినవి మన ప్రభుత్వం అధికారంలోకి వస్తే ఎత్తేస్తానని హామీ ఇచ్చి నేడు ఉద్యమాల పాత కేసులు తోడి విద్యార్థి నాయకుల పై రౌడీ షీట్ ఓపెన్ చేస్తారా.
ఎమ్మెల్యేలు ఎంపీలు మినిస్టర్ల ముఖ్యమంత్రి పైన పదుల సంఖ్యలో కేసులు ఉన్నాయి వారి పైన రౌడీషీట్ ఓపెన్ చేస్తారా ఐజి గారు.



**కళ్యాణదుర్గం : డిసెంబర్ 31,(ప్రజా జ్యోతి),డివిజన్ ఇంఛార్జి శివశంకర్.:** కళ్యాణదుర్గం అర్బన్ విద్యార్థి యువజన ఉద్యమాలు అణిచివేయాలని రాష్ట్ర ప్రభుత్వం పైన ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు చేయాలని ఆందోళన చేస్తున్న ఏఐఎస్ఎఫ్ ఏఐవైఎఫ్ నాయకుల పైన విశాఖపట్నంలో రౌడీషీట్ ఓపెన్ చేయడాన్ని ఖండిస్తూ ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో కళ్యాణదుర్గం పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం ముందు నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది.ఈ సందరరేగా ఎఐఎస్ఎఫ్ అనంతపురం జిల్లా అధ్యక్షులు హనుమంత రాయుడు మాట్లాడుతూ,విద్యార్థులకు యువతకు ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం పైన పోరాటాలు నిర్వహిస్తున్నటువంటి ఏఐఎస్ఎఫ్ ఏఐవైఎఫ్ నాయకులపైన ఉద్యమాలకు సంబంధించిన పాత కేసులు తోడి నేడు విశాఖపట్నంలో ఐదు మంది విద్యార్థి యువజన నాయకుల పైన రౌడీషీట్ ఓపెన్ చేయడానికి ప్రభుత్వం పైన ప్రశ్నిస్తే,పాత కేసులు తోడి నేడు విద్యార్థి యువజన నాయకుల పైన రౌడీషీట్ ఓపెన్ చేయడాని ఖండించారు.గత రెండు సంవత్సరాల క్రితం వైసీపీ ప్రభుత్వం బైజు సంస్థతో చేసుకున్న ఒప్పందాన్ని రద్దు చేయాలని ఆందోళన చేసిన నాయకుల పైన అప్పటి ప్రభుత్వం కేసు పెట్టడం జరిగింది,నేడు రెండు సంవత్సరాల తర్వాత పాత కేసులు అన్నీ తోడి విద్యార్థి యువజన నాయకుల పైన విశాఖపట్నంలో రౌడీషీట్ ఓపెన్ చేశారని మండి పడ్డారు. వైయస్సార్సీపి ప్రభుత్వం విద్యార్థి యువజన నాయకుల పైన తప్పుడు కేసులు బనాయిస్తుంది మన ప్రభుత్వం అధికారంలోకి వస్తేనే పెట్టేటువంటి కేసులు తొలగిస్తామని అనేక సభలలో సమావేశాలలో ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు తన కుమారుడు నారా లోకేష్ ఎన్నికల సమయంలో విద్యార్థులకు యువజనలకు ఉపాధ్యాయులకు కార్మికులకు ఉద్యమాలు చేస్తున్నటువంటి అనేక సంఘాలకు హామీలు ఇచ్చారు నేడే ఖండించారు.తక్షణమే ఓపెన్ చేసిన రౌడీషీట్ ను ఎత్తివేయాలని డిమాండ్ చేశారు.ఈ రాష్ట్రంలో అధికారంలో ఉన్న ఎమ్మెల్యేలు ఎంపీలు మినిస్టర్లు ఎమ్మెల్సీలు ముఖ్యమంత్రితో సహా చాలామంది పైన పదుల సంఖ్యలో కేసులు ఉన్నాయి వాటి ఆధారంగా వారి పైన రౌడీషీట్ ఓపెన్ చేస్తారా ఐజి గారు.విద్యార్థులకు యువజనలకు ఎన్నికలలో ఇచ్చిన హామీలు అమలు చేయాలని రాష్ట్ర అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్ర ప్రభుత్వాన్ని ఎవరైతే తమ సమస్యలు పరిష్కరించాలని ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నారు.వాళ్లను అణిచివేయాలని ప్రభుత్వాన్ని ఈ రాష్ట్రంలో ప్రశ్నించేటువంటి వారు ఎవరు ఉండకూడదనేటువంటి నెపంతో రాష్ట్రంలో రెడ్బుక్ రాజ్యాంగాన్ని ఒక హిట్లర్ పరిపాలనను తలపిస్తూ రౌడీ షీట్లు పీడీ యాక్టు ఓపెన్ చేసి ఉద్యమాలను అణిచివేయాలని రాష్ట్ర ప్రభుత్వం చూస్తుందని మండిపడ్డారు,దేశ చరిత్రలో విద్యార్థులతో పెట్టుకున్నటువంటి ప్రభుత్వాలు ఏవి కూడా నిలిచినటువంటి దాఖలాలు లేవు చంద్రబాబు నాయుడు నువ్వు విద్యార్థులతో పెట్టుకుంటున్నావు మేమేమీ మర్డర్లో మానభంగాలో రేపులో చేయలేదు విద్యారంగంలో ఉన్నటువంటి సమస్యలు పరిష్కరించాలని ఉద్యమాలు చేస్తున్నటువంటి నాయకుల పైన మీ ప్రభుత్వం రౌడీషీట్ ఓపెన్ చేస్తున్నారు.మీ పార్టీకి సంబంధించినటువంటి ఎమ్మెల్యేలు ఎంపీలు మినిస్టర్లు ఇంతమంది మీద ఎన్ని కేసులు ఉన్నాయో వాళ్ల మీద నువ్వు రౌడీషీట్ ఓపెన్ చేసావా ఏ రోజైనా మీ ప్రభుత్వంలో ఉన్నటువంటి వారి కైతే ఒక రూలు ఎన్నికలలో ఇచ్చినటువంటి హామీలు అమలు చేయాలని మీ ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నటువంటి విద్యార్థి యువజన నాయకులకు ఒక రూల.విశాఖపట్నంలో ఏఐఎస్ఎఫ్ ఏఐవైఎఫ్ నాయకులపైన పెట్టిన రౌడీషీట్ ను వెంటనే ఎత్తివేయాలని డిమాండ్ చేశారు లేని పక్షంలో రాష్ట్రవ్యాప్తంగా పెద్ద పోరాటాలు నిర్వహిస్తామని ఈ సందరరేగా రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నియోజకవర్గ ఉపాధ్యక్షులు రజని మురళి సహాయ కార్యదర్శి నందకిషోర్ గురు ఏఐఎస్ఎఫ్ నాయకులు సాయి సంతోష్ వంశి శివకుమార్ మను కార్తీక్ అభి తదితరులు పాల్గొన్నారు.

# పంచాయతీ నిధులు దోచుకున్న వారిపై చర్యలు తీసుకుంటాం.

ఎమ్మెల్యే సురేంద్ర బాబు.
పంచాయతీ డెవలప్మెంట్ అధికారులు సొమ్మును దుర్వినియోగం చేస్తున్నారు.
ఆర్టీసీ డిపో మేనేజర్ నిర్లక్ష్యం కారణంగా గ్రామాలకు బస్సు సౌకర్యాలు లేవు.
బిటిపి కాలువ పనులు రోజు రోజుకు వేగంగా సాగుతున్నాయి.ఎమ్మెల్యే.
గ్రామానికి తారు రోడ్డు,కమ్యూనిటీ భవనాలను నిర్మించి పూర్తి చేస్తాం.
రెవెన్యూ మరియు పోలీసు అధికారుల పనితీరు బాగుంది.





**కంబదూరు మండలం : డిసెంబర్ 31,(ప్రజా జ్యోతి). రిపోర్టర్ ఖాన్.**కంబదూరు మండలం రాళ్లనంతపురం గ్రామంలో ఉత్తమ కార్యకర్తలకు ప్రశంసా పత్రాల పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు హాజరయ్యారు.గత ప్రభుత్వం ఐదేళ్లు పంచాయతీలకు ఎలాంటి నిధులు ఇవ్వకుండా నిర్వీర్యం చేస్తే ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గారి సహకారంతో నేడు ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడు,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ చొరవతో నిధులు విడుదల చేస్తుంటే వైసీపీ సానుభూతిపర సర్పంచులతో కొందరు పంచాయతీ డెవోలప్మెంట్ అధికారులు మాత్రం వాటిని దోచుకుతింటున్నారని అలాంటి వారిపై తప్పకుండా చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే అమిలినేని మాట్లాడుతూ వైసీపీ నాయకులతో కలసి పంచాయతీ డెవోలెప్మెంట్ అధికారులు మాత్రం పంచాయతీ నిధులు దుర్వినియోగం చేస్తున్నారని ఇదే పంచాయతీలో పన్నెండు లక్షల రూపాయలు వారి స్వంత ఖాతాలకు బదిలీ చేసుకున్నారని,వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని,అలాగే మన జిల్లా కలెక్టర్ కూడా వెంటనే స్పందించి సమస్యలు వేగంగా పరిష్కరిస్తున్నారని, మన డివిజన్ లో ఆర్డీఓ వసంత బాబు,కంబదూరు ఎస్సై లోకేష్ కూడా ప్రజల సమస్యల పట్ల ఎప్పుడు నిబద్దతగా పనిచేస్తున్నారని ప్రశంసించారు.పార్టీ కోసం నిరంతరం పనిచేస్తున్న కార్యకర్తలను గుర్తించి వారికి ప్రత్యేకంగా ఉత్తమ కార్యకర్త ప్రశంసా పత్రాలను అందించిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు,మంత్రి నారా లోకేష్ గారికే దక్కుతుంది అని,ఎల్లప్పుడూ కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటామని పేర్కొన్నారు.అలాగే కళ్యాణదుర్గం ఆర్టీసీ డిపో మేనేజర్ నిర్లక్ష్యం కారణంగా అనేక గ్రామాలకు బస్సు సౌకర్యాలు లేకుండా పోయాయని ఇదే విషయం రోడ్డు రవాణా శాఖ మంత్రి వర్యుల ద ృష్టికి తీసుకెళ్లామని త్వరలోనే పరిష్కారం అవుతాయాన్నారు. గ్రామానికి 3 కోట్ల రూపాయలతో తారు రోడ్డు ఆరు నెలల్లో పూర్తి చేసి,అలాగే రెండు కమ్యూనిటీ భవనాలను కూడా పూర్తి చేస్తామని, ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం బీటీపీ కాలువ పనులు చేపట్టామని అందుకు ఒక రోజుకు దాదాపు కోటి రూపాయలకు పైగా ఖర్చు అవుతోందన్నారు.గత ఐదేళ్లు రైతులకు ఇవ్వాల్సిన పరిహారం ఎవరికీ ఎంత ఇవ్వాలని అని కూడా సరైన పత్రాలు లేకపోవడం వలన వాటిని గుర్తించేందుకు పన్నెండు నెలల కాలం పట్టిందని త్వరలోనే రైతులకు మరో ఇరవై ఐదు కోట్ల రూపాయలు విడుదల కాబోతున్నాయని తెలిపారు.అదే విధంగా వేదిక వద్ద కొత్త సంవత్సర వేడుక కేక్ కట్ చేయడం జరిగింది.అనంతరం ముస్లిం సోదరుల ఆహ్వానం మేరకు మసీదు వద్దకు వెళ్లి అక్కడ మౌళిక సదుపాయాలు సరిగా లేవని అడగ్గా కొంచెం సమయం తీసుకుని ఏర్పాటు చేయిస్తానని హామీ ఇచ్చారు,అక్కడే ముస్లిం సోదరుడు మాజీ సర్పంచ్ ఇమామ్ సాబ్ కాంగ్రెస్ పార్టీ వీడి పసుపు కండువా కప్పుకుని టీడీపీలో చేరడం జరిగింది.ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్ ఎమ్మెల్యే చేతుల మీదుగా పంపిణీ చేయగా ఉపాధ్యాయ బ ృందం ఎమ్మెల్యే కి జ్ఞాపిక అందజేసి సన్మానించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కరణం రామ్మోహన్ చౌదరి,సీనియర్ నాయకుడు చౌలం మల్లికార్జున,మండల పార్టీ అధ్యక్షులు శివన్న,మార్కెట్ యార్డు చైర్మన్ గోళ్ళ లక్ష్మీదేవి రమేష్,మాజీ మార్కెట్ యార్డు చైర్మన్ కర్లకుంట రామాంజనేయులు,తెలుగురైతు రాష్ట్ర కార్యదర్శి అమిలినేని లక్ష్మీనారాయణ,సీనియర్ నాయకులు గాజుల శ్రీరాములు,ఆవుల తిప్పేస్వామి,దండా వెంకటేషులు ,లింగా సురేంద్ర,సింగిల్ విండో అధ్యక్షులు మల్లిపల్లి నారాయణ, బాబయ్య,మాజీ జడ్పీటీసీ కొల్లాపురప్ప,క్లస్టర్ ఇంచార్జులు నాగరాజు,సన్నతిమ్మరాయు డు, మాజీ ఉపసర్పంచ్ షఫీ, మండల ముస్లిం మైనారిటీ సెల్ అధ్యక్షుడు కార్పెంటర్ మెహబూబ్, మండలడీలర్ల సంఘం అధ్యక్షు రఫీ, లతో కలిసి పాల్గొన్నారు.

# రాజముద్రతో కొత్త పట్టా పాసుబుక్కులు

రీ సర్వే పూర్తయిన గ్రామాల్లో పిపిబిల మార్పిడి
వల్లూరులో పీపిబీల పంపిణీపై
- ఆర్డిఒ జాన్ ఇర్విన్
జనవరి 2 నుంచి రెవెన్యూ గ్రామసభలు
- తహసీల్దార్ శ్రీవాణి



**డిసెంబర్ 31 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్** వల్లూరు తహసీల్దార్ కార్యాలయాన్ని కడప ఆర్డిఒ జాన్ ఇర్విన్ బుధవారం తనిఖీ చేశారు. ఈ సందరరేగా మొదటి దశలో రీసర్వే పూర్తైన గ్రామాలలో పాత పట్టా పాసుబుక్కుల స్థానంలో కొత్త పట్టా పాసుబుక్కుల పంపిణీ అంశంపై చర్చించారు.ఆర్డీవో జాన్ ఇర్విన్ మాట్లాడుతూ.. రీసర్వే పూర్తయిన కొన్ని గ్రామాలలో రైతుల నుండి పాత పట్టా పాసుబుక్కులు స్వీకరించి, రాజముద్రతో ఉన్న కొత్త పట్టా పాసుబుక్కులను అందజేయనున్నట్లు తెలిపారు. ఈ ప్రక్రియ పూర్తిగా పారదర్శకంగా, రైతులకు ఇబ్బందులు లేకుండా నిర్వహించాలని రెవెన్యూ సిబ్బందికి సూచించారు. ప్రతి దరఖాస్తులు జాగ్రత్తగా పరిశీలించి రైతులకు పూర్తి సమాచారం ఇవ్వాలని ఆదేశించారు. ప్రభుత్వం తీసుకున్న ఈ నిర?యం రైతులకు ఎంతో ఉపయోగకరమన్నారు.తహసీల్దార్ శ్రీవాణి మాట్లాడుతూ.. వల్లూరు మండల పరిధిలోని ఏడు గ్రామాలలో జనవరి 2వ తేదీ నుంచి రెవెన్యూ గ్రామసభలు నిర్వహించనున్నట్లు తెలిపారు.జనవరి 2న వెంకటేశాపురం.
3న కుమారునపల్లి.5న ఇసుకపల్లి, అంకాయపల్లి.
6వ తేదిన కోదండ రామాపురం, పుత్త చిన్నయపల్లి..
7వ తేది నుంచి 9వ తేదీ వరకు జంగంపల్లిలో గ్రామసభలు నిర్వహిస్తామన్నారు.ఈ గ్రామసభలలో రైతుల నుండి పాత పట్టా పాసుబుక్కులు తీసుకుని, రాజముద్రతో కూడిన కొత్త పట్టా పాసుబుక్కులను పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. రైతులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. గ్రామసభల ద్వారా రైతుల సందేహాలకు సమాధానాలు ఇచ్చి, కొత్త పట్టా పాసుబుక్కుల పంపిణీని సజావుగా పూర్తి చేస్తామన్నారు. వారితోపాటు ఈ సమావేశంలో డిప్యూటీ తహసీల్దార్ లు లక్ష్మమ్మ , పార్వతి, సర్వేర్ సుబ్బన్న, రెవిన్యూ ఇన్స్పెక్టర్ సందీప్, వీఆర్వోలు రెవెన్యూ సిబ్బంది అంతా పాల్గొన్నారు.

# అవరోధాలను అవకాశాలుగా మల్చుకోవడం సీఎం చంద్రబాబుకే సాధ్యం

- ఏడాదిన్నర పూర్తయ్యేలోపు సూపర్ సిక్స్ సూపర్ సక్సెస్ సాధించింది
- రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించడమే సీఎం చంద్రబాబుకే సాధ్యం
- సంక్షేమం ,అభివృధి కూటమి ప్రభుత్వానికి రెండు కళ్ళు
- ఎన్డీయే ప్రభుత్వం మంచి ప్రభుత్వం అని నిరూపించుకుంది
- గ్రేటర్ విజయవాడ చేసే దిశగా ప్రభుత్వ చర్యలు
- ఎంపీ కేశినేని శివనాథ్
- గత వైసిపి ప్రభుత్వం రాష్ట్రాన్ని సర్వనాశనం చేసింది
- రాష్ట్రాన్ని తిరిగి గాడిలో పెట్టిన నాయకుడు చంద్రబాబు
- ప్రభుత్వం అధికారం చేపట్టాక ప్రతీ నియోజకవర్గంలో ఒక్కఅన్న క్యాంటీన్ ఏర్పాటు
- రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధి కూటమి ధ్యేయం
- టిడిపి ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షురాలు గద్దె అనూరాధ



**విజయవాడ ,ప్రజాజ్యోతి న్యూస్ :**అవరోధాల నుంచి అవకాశాలను వెతుక్కునే వారిలో చంద్రబాబు నాయుడు ముందుంటారని,అలా అవకాశాలు స ృష్టించి రాష్ట్రాన్ని అభివ ృద్ధి పథంలో నడిపించటం సీఎం చంద్రబాబుకే సాధ్యమని విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్, ఎన్టీఆర్ జిల్లా టిడిపి అధ్యక్షురాలు గద్దె అనురాధ అన్నారు. ఏడాదిన్నర కాలంలో ఎన్డీయే కూటమి సాధించిన విజయాలపై ఎంపీ కేశినేని శివనాథ్, ఎన్టీఆర్ జిల్లా టిడిపి అధ్యక్షురాలు గద్దె అనురాధ, జిల్లా ప్రధాన కార్యదర్శి చెన్నుబోయిన చిట్టిబాబు మంగళవారం గురునానక్ కాలనీలోని విజయవాడ పార్లమెంట్ కార్యాలయం, ఎన్టీఆర్ భవన్ లో మీడియా సమావేశం నిర్వహించారు. ముందుగా టిడిపి వ్యవస్థాపక అధ్యక్షుడు , దివంగత నేత మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు విగ్రహానికి పూల మాల వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఎంపీ కేశినేని శివనాథ్ మాట్లాడుతూ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షురాలుగా నియమితులైన గద్దె అనురాధ, ప్రధానకార్యదర్శి చెన్నుబోయిన చిట్టిబాబులకు శుభాకాంక్షలు తెలిపారు. ఏడాదిన్నర పూర్తయ్యే లోపు సీఎం చంద్రబాబు నాయకత్వంలో ఎన్డీయే కూటమి ప్రభుత్వం సూపర్ 6 పథకాలు సూపర్ హిట్ చేసి చూపిందన్నారు. ఎన్డీయే కూటమి ప్రభుత్వం మంచి ప్రభుత్వం, ప్రజా ప్రభుత్వం అనే పలకరింపు, అభినందనలు ప్రజలు నంచి వస్తున్నాయన్నారు. దివ్యాంగులకు ఉచిత బస్సు ప్రయాణం. ..ఎక్కడైనా పింఛను తీసుకునే సౌకర్యం కల్పించటం జరిగందన్నారు. అన్నదాత సుఖీ భవ పథకం ద్వారా 46 లక్షల మంది రైతులకు రూ.6.310 కోట్లు రైతుల ఖాతాల జమ చేయటం జరిగిందన్నారు. ఇలా పెన్షన్స్ , ఉచిత గ్యాస్ సిలిండర్స్ , ఇమామ్ , మౌజమ్స్, పాస్టర్స్ కి , డ్రైవర్లకు పదిహేనువేలు , గీతకార్మికులకు సహాయం ఇలా ఎన్నో చేసినట్లు వివరించారు.ముఖ్యమంత్రి తొలి సంతకం చేసిన మెగా డీఎస్సీ ద్వారా 15 వేల 941 టీచర్ల పోస్టుల భర్తీ అయ్యాయని, 5,757 కానిస్టేబుల్ పోస్టులు నియమాకం కూడా పూర్తి చేయటం జరిగిందన్నారు. అలాగే రాష్ట్రానికి భారీ పెట్టుబడులు తీసుకువచ్చి దాదాపు ఎనిమిదిలక్షల ఉద్యోగాలు సాధించేలా ముందడుగు వేశారన్నారు.ముఖ్యమంత్రిగా చంద్రబాబు కలకలంగా ఉండాలని ప్రజలు కోరుకుంటున్నట్లు తెలిపారు. ఎన్డీయే కూటమి ప్రభుత్వం హడావుడిగా నిర?యాలు తీసుకోదని, జనగణన పూర్తి అయిన తర్వాత గ్రేటర్ విజయవాడ పై సీఎం చంద్రబాబు నిర?యం తీసుకుంటారని తెలిపారు. గ్రేటర్ విజయవాడ చేసే ఆలోచనలో ప్రభుత్వం ఉందని స్పష్టంచేశారు. ఈ సందరరేగా గద్దె అనురాధ మాట్లాడుతూ గత ప్రభుత్వం విధ్వంసం వైపు రాష్ట్రాన్ని తీసుకువెళ్లితే సీఎం చంద్రబాబు నాయకత్వంలో రాష్ట్రం వికాసం నడుస్తుందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న సంక్షేమం, అభివ ృద్ధి చూసి సహించలేక వైకాపా నాయకులు మాట్లాడుతున్నారన్నారు. గత ప్రభుత్వం పేదలకు అన్నం పెట్టే అన్నక్యాంటీన్లు మూసివేస్తే ,ఎన్డీయే కూటమి అధికారంలో వచ్చిన తర్వాత ప్రతి నియోజకవర్గంలో ఒక అన్నక్యాంటీన్ ఏర్పాటు చేయటం జరిగిందన్నారు. వైకాపా ప్రభుత్వం రాష్ట్ర ఖజనాను ఖాళీ చేసిందని అయినా రాష్ట్రాన్ని అభివ ృద్ధిలో ముందుకు తీసుకువెళ్లారన్నారు .రైతులను ఏ మాత్రం ఇబ్బంది పెట్టకుండా రాష్ట్ర ప్రభుత్వం పంటను కొనుగోలు చేసి రైతుల ఖాతాలో నగదు జమ చేస్తుందన్నారు. రాబోయే సంక్రాంతి రైతులకు నిజమైన సంక్రాంతి పండుగ అని తెలిపారు. టిడిపి ఎప్పుడు మహిళలకు పెద్ద పీట వేస్తోందన్నారు. ఉచిత బస్సు సౌకర్యంతో మహిళలు ఎంతో ఆనందంగా ఉన్నారని తెలిపారు. దేశంలోని అన్ని రాష్ట్రాలు ఆశ్చర్యపడే విధంగా రాష్ట్రానికి గూగుల్ సీఎం చంద్రబాబు తీసుకురావటం జరిగిందన్నారు. కూటమి అధికారంలోకి ప్రభుత్వం వచ్చిన తర్వాత క్రైమ్ రేట్ కూడా బాగా తగ్గిందని, గంజాయి, డ్రగ్స్ ను కూడా అరికట్టేందుకు అహర్నిశలు క ృషి చేశారన్నారు. కొండపల్లి మున్సిపాల్ చైర్మన్ , ఎన్టీఆర్ జిల్లా ప్రధాన కార్యదర్శి చెన్నుబోయిన చిట్టిబాబు మాట్లాడుతూ తనకి ఈ అవకాశం కల్పించిన టిడిపి జాతీయ అధ్యక్షుడు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, జాతీయ ప్రధాన కార్యదర్శి మంత్రి నారా లోకేష్, రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్, ఎంపీకేశినేని శివనాథ్ లకు ధన్యవాదాలు తెలిపారు. ఈ సందరరేగా ఆంధ్ర రాష్ట్ర నాగవంశ వెలేరే కార్పొరేషన్ చైర్మన్ ఎరుబోతు రమణారావు మాట్లాడుతూ రాష్ట్ర సర్వతోముఖాభివ ృద్ధికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అహర్నిశలు క ృషి చేస్తున్నారన్నారు. సంక్షేమం ,అభివ ృద్ధి సమపాళ్లలో తీసుకువెళ్తూ పారదర్శక పాలనతో సంక్షేమాన్ని ప్రజల గడప వద్దకే చేర్చిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ షిబ్లీ, రాష్ట్ర ఆర్గానిక్ ఉత్పత్తుల సర్టిఫికేషన్ అథారిటీ ఛైర్మన్ సావల దేవదత్, రాష్ట్ర బిల్డింగ్ అదర్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ అడ్వయిజరీ కమిటీ ,చైర్మన్ గొట్టుముక్కల. రఘు రామరాజు, రాష్ట్ర నాగవంశం వెలేరే అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ ఎరుబోతు రమణారావు, రాష్ట్ర సామాజిక సంక్షేమ మండలి చైర్మన్ పోతుల బాల కోటయ్య పాల్గొన్నారు.

# బాపట్లలో రౌడీ గిరికి బ్రేక్- జిల్లా ఎస్పీ కఠిన హెచ్చరిక




**బాపట్ల డిసెంబర్ 31 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి) :** రౌడీ కార్యకలాపాలను ఏ మాత్రం సహించబోమని, చట్టాన్ని ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తప్పవని బాపట్ల జిల్లా ఎస్పీ బి.ఉమామహేశ్వర్ ఐపీఎస్ స్పష్టం చేశారు. వార్షిక తనిఖీల్లో భాగంగా బాపట్ల పట్టణ పోలీస్ స్టేషన్ను ఎస్పీ గురువారం తనిఖీ చేశారు.ఈ సందరరేగా పోలీస్ సిబ్బంది నుండి గౌరవ వందనం స్వీకరించిన అనంతరం స్టేషన్ పరిసరాలు, రిసెప్షన్, రైటర్ గది, కంప్యూటర్ రూమ్, ఉమెన్ హెల్ప్ డెస్క్, సీజ్ వాహనాల నిల్వ, ఎస్హెచ్ఓ గదులు తదితర విభాగాలను పరిశీలించారు. అత్యవసర నంబర్లకు వచ్చిన కాల్స్కు పోలీసులు స్పందిస్తున్న తీరు, సంఘటనా స్థలానికి చేరుకునే సమయం, కేసుల నమోదు విధానాలను వివరంగా సమీక్షించారు. అత్యవసర కాల్స్ విషయంలో నిర్లక్ష్యం సహించేది లేదని హెచ్చరించారు.విచారణ దశలో ఉన్న కేసుల దర్యాప్తును వేగవంతం చేసి, సంబంధిత కోర్టుల్లో అభియోగపత్రాలు దాఖలు చేసి నిందితులకు శిక్షలు పడేలా గట్టి ట్రయల్ మానిటరింగ్ నిర్వహించాలని ఆదేశించారు. చెడు నడత కలిగిన వ్యక్తులు, రౌడీ షీటర్లపై నిరంతర నిఘా ఉంచాలని, పల్లె నిద్ర, నైట్ బీట్, విజిబుల్ పోలీసింగ్, పెట్రోలింగ్ మరింత బలోపేతం చేయాలని సూచించారు. బాపట్ల పట్టణంలో గతంతో పోలిస్తే రౌడీ కార్యకలాపాలు గణనీయంగా తగ్గడం సానుకూల పరిణామమన్నారు.మహిళా పోలీసులతో ప్రత్యేకంగా మాట్లాడిన ఎస్పీ, మహిళలు, విద్యార్థులకు శక్తి యాప్, మహిళా చట్టాలు, సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమాలు విస్త ృతంగా నిర్వహించాలని సూచించారు. మహిళలకు సంబంధించిన ఫిర్యాదులపై తక్షణ చర్యలు ఉండాలని స్పష్టం చేశారు. నూ తన సంవత్సర వేడుకల నేపథ్యంలో డిసెంబర్ 31 రాత్రి ప్రధాన కూడళ్లలో పోలీస్ పికెట్లు ఏర్పాటు చేసి విస్త ృతంగా పెట్రోలింగ్ నిర్వహించాలని ఆదేశించారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం, మద్యం సేవించి వాహనాలు నడపడం, రోడ్లపై కేక్ కట్టింగ్, బైక్ స్టంట్లు, సైలెన్సర్లు తొలగించిన ద్విచక్ర వాహనాలపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. నిర్దేశించిన సమయం దాటిన తర్వాత అనవసరంగా రోడ్లపై సంచరించవద్దని, ముఖ్యంగా యువత చట్టానికి లోబడి ప్రవర్తించాలని సూచించారు.ఈ సందరరేగా జిల్లా ప్రజలకు, మీడియా మిత్రులకు, పోలీస్ సిబ్బందికి ఎస్పీ ముందస్తుగా 2026 నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు , డీజీపి హరీష్ కుమార్ గుప్తా ఐపీఎస్ మార్గద ర్శకాల మేరకు నూతన సంవత్సరంలో జిల్లా పోలీస్ శాఖ సమగ్ర కార్యాచరణతో ముందుకు సాగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో బాపట్ల డీఎస్పీ జి.రామాంజనే యులు, ఎస్బీ సీఐ జి.నారాయణ, పట్టణ సీఐ ఆర్.రాంబాబు, ఎస్ఐలు, పో లీస్ సిబ్బంది, వార్డ్ సచివాలయ మహిళా పోలీసులు పాల్గొన్నారు.

## వేల్పుచర్ల గ్రామంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం

రభిలో పంటలు సాగు చేసిన ప్రతి రైతు తప్పనిసరిగా

పంట నమోదు చేయించుకోవాలి - ఏ ఓ మారెడ్డి వెంకట క్రిషారెడ్డి




**డిసెంబర్ 31 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్:** ముద్దనూరు మండలంలోని వేల్పుచర్ల గ్రామంలో పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించినట్లు మండల వ్యవసాయ అధికారి మారెడ్డి వెంకట క్రిషా?రెడ్డి తెలిపారు. ఈ సందరరేగా వ్యవసాయ అధికారి వెంకట క్రిషా?రెడ్డి మాట్లాడుతూ రభిలో సాగు చేసిన ప్రతి పంటను రైతులు తప్పనిసరిగా పంట నమోదు చేసుకోవాలి అన్నారు. పంట నమోదు కాకపోతే వ్యవసాయ ద్వారా అమలు చేసే ఏ పథకం వర్తించదు అన్నారు.పథకాలు లబ్ది పొందాలి అంటే పంట నమోదే ప్రామాణికం అన్నారు. రైతులకు సస్యరక్షణ నివారణ మందులు వేపనూనె, ఇతరత్రా క్రిమిసంహారక మందులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. కొలవలి,పెనీకలపాడు 2 రైతు సేవా కేంద్రాల్లో యూరియా అందుబాటులో ఉంది అన్నారు. తదుపరి గ్రామంలో సాగు చేసిన మినుము పంటను పరిశీలించి రైతులకు తగు సూచనలు సలహాలు అందించారు. ఆండ్రాయిడ్ మొబైల్ ఉన్న రైతులు తమ మొబైల్ లో ఎపి ఎయిమ్స్ యాప్ డౌన్లోడ్ చేసుకొని వ్యవసాయ శాఖ ద్వారా అమలుచేసే పలు పథకాల సమాచారం మరియు చీడ పీడలు గురించి తెలుసుకోవచ్చును అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ వి ఏ ఏ రెడ్డి భాష, పక ృతి వ్యవసాయ సిబ్బంది లక్ష్మీదేవి మరియు ఇతర రైతులు పాల్గొన్నారు.

## కొత్త జిల్లా కొత్త సంవత్సరం...ప్రగతికి నాంది..

జనసేన పార్టీ అధ్యక్షులు ములకాల సాయిక ృష







**వి.ఆర్.పురం,డిసెంబర్31(ప్రజాజ్యోతి)**కొత్త జిల్లాకొత్త,సంత్సరానికి నాంది పలకాలని జనసేన పార్టీ మండల అధ్యక్షులు ములకాల సాయిక ృష,స్పష్టం చేశారు.బుధవారం పెన్షన్ల కార్యక్రమం అనంతరం మాట్లాడుతూ,ఎన్నో ఇబ్బందులు పడుతున్న విలీన మండలాల ప్రజలకు కూటమి ప్రభుత్వం కొత్త సంవత్సరం శుభవార్త చెప్పిందని పేర్కొన్నారు.ఇచ్చిన మాట ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, నిలబెట్టుకున్న విధానం అదుతేంమని అన్నారు.రాష్ట్ర అభివ ృద్ధికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్,క ృత నిశ్చయంతో పని చేస్తున్నారని,వివరించారు.పోలవరం జిల్లా కావడంతో విలీన మండలాల ప్రజల్లో ఆనందం వెల్లువిరిసిందని చెప్పారు.ఈ సందరరేగా మండల ప్రజలకు కూటమి నాయకులకు అధికారులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

## వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆకస్మిక తనిఖీలు చేపట్టిన - జిల్లా మేనేజర్ సివిల్ సప్లై నాగ సుధ



**దువ్వూరు, డిసెంబరు 31 ( ప్రజా జ్యోతి )** మండల పరిధిలోని రెండు వరి ధాన్య కొనుగోలు కేంద్రాల్లో తనిఖీ చేసి క్షేత్రస్థాయిలో వరి ధాన్యం కొనుగోలుకు ఏమైనా ఇబ్బందులు ఉన్నాయని జిల్లా మేనేజర్ సివిల్ సప్లై నాగ సుధ ఆరా తీశారు. అలాగే రైతులతో మాట్లాడి వరి కొనుగోలు కేంద్రాల్లో ఏమైనా ఇబ్బందులు ఉన్నారు అని అడిగి తెలుసుకున్నారు. ధాన్యం అమ్మిన రెండు మూడు రోజుల్లో సదర్ రైతు అకౌంట్లో నగదు చెల్లించడం జరుగుతుందని తేమశాతం 17% ఉంటే రైతు దగ్గర కొనుగోలు చేస్తామని రవాణా గోన సంచులు మరియు హమాలి ఖర్చులు ప్రభుత్వమే భరిస్తుందని కావున ప్రభుత్వ మద్దతు ధరతో అనగా క్వింటా 2389 రూపాయలతో కొనుగోలు చేస్తున్నామని రైతుల అవకాశాన్ని ఉపయోగించుకోవాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో డీసీఎంఎస్ బిజినెస్ మేనేజర్ ఖాదరవల్లి,అసిస్టెంట్ బిజినెస్ మేనేజర్ రఘు మండల వ్యవసాయ అధికారి అమర్నాథ్ రెడ్డి,వ్యవసాయ విస్తరణ అధికారులు కాంతమ్మ,చరణ్ మరియు గ్రామ వ్యవసాయ నాయకులు,రైతులు పాల్గొన్నారు.

## మోతుగూడెం,పోల్లూరులో సందడిగా న్యూ ఇయర్ సెలబ్రేషన్స్



**మోతుగూడెం,డిసెంబర్ 31 (ప్రజాజ్యోతి):**మోతుగూడెం,పోల్లూరు గ్రామాల్లో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు.నూతన సంవత్సరానికి స్వాగతం పలుకుతూ గ్రామ ప్రజలు ఆనందోత్సాహాలతో వేడుకల్లో పాల్గొన్నారు.పోల్లూరు గ్రామంలో యువత తమ తమ స్నేహితులతో కలిసి నూతన సంవత్సర వేడుకలను విందు%--%వినోదాలతో ఉత్సాహంగా ప్రారంభించారు. పాటలు, సందడి మధ్య కొత్త ఏడాదికి శుభాకాంక్షలు తెలుపుకుంటూ సంబరాలు జరుపుకున్నారు.

## నూతన సంవత్సరం ప్రజల జీవితాల్లో వెలుగులు నింపాలి

- రాష్ట్ర ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు
- వైఎస్సార్సీపీ రాష్ట్ర కార్యదర్శి ( పార్లమెంట్ ) దుంపల రామారావు



**శ్రీకాకుళం , ప్రజాజ్యోతి న్యూస్:**నూతన సంవత్సరం ప్రారంభం కానున్న నేపద్యంలో వైఎస్సార్సీపీ రాష్ట్ర కార్యదర్శి ( పార్లమెంట్ ) ,రాష్ట్ర కళింగ కార్పొరేషన్ మాజీ చైర్మన్,క ళింగ సామాజిక వర్గ అధ్యక్షులు దుంపల రామారావు రాష్ట్ర ప్రజలకు , వైఎస్సార్సీపీ నాయకులకు , కార్యకర్తలకు, అధికారులకు,ప్రజా ప్రతినిధులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ నూతన సంవత్సరం ప్రజల జీవితాల్లో వెలుగులు నింపాలని ఆయన ఆకాక్షించారు. ప్రజల జీవితాల్లో సుఖ సంతోషాలు వెల్లువిరియాలని , పేదల అభ్యున్నతి, రైతుల సంక్షేమం , యువతకు ఉపాధి అవకాశాలు మరింత మెరుగుపడాలని తెలిపారు. రాష్ట్రం సమగ్ర అభివ ృధి దిశగా ముందుకు సాగాలన్నారు. వైఎస్సార్సీపీ పార్టీ ప్రజా సేవలో మరింత నిబద్ధత తో పనిచేస్తూ ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటుందని తెలిపారు.

## గ్రామ దేవత సవారమ్మ దేవి జాతర మహెూత్సవానికి ఉమామహేశ్వర్ నాయుడుని ఆహ్వానించిన జీకే కృషమూర్తి.



**కళ్యాణదుర్గం ప్రతినిధి మంజునాథ్ : డిసెంబర్ 31,(ప్రజా జ్యోతి).:** కుందుర్పి మండలం బెస్తరపల్లి గ్రామంలో వచ్చే నెల 07.01.2026 జరిగే గ్రామ దేవత శ్రీశ్రీశ్రీ సవారమ్మ దేవి జాతర మహెూత్సవానికి వైసీపీ సీఈసీ మెంబర్ ఉమామహేశ్వర్ నాయుడు గారిని కళ్యాణదుర్గం నియోజకవర్గానికి చెందిన బడుగు బలహీన వర్గాల నేత బెస్తరపల్లి జీకే క ృష? మూర్తి ఆయన స్వగ ృహానికి వెళ్లి ఆహ్వానించడం జరిగింది.వీరితో పాటు ఈ కార్యక్రమంలో వైసీపీ సీనియర్ నాయకులు మాజీ ఎంపిపి శ్రీనివాసులు,సర్పంచ్ హనుమంత రాయుడు,మాజీ సర్పంచ్ హనుమేష్,ఎంపిటిసి ఓబులేసు,నాగిరెడ్డి పల్లి రామాంజినేయులు,కుందుర్పి వైసీపీ సీనియర్ సుదర్శన్ రెడ్డి,బిటి రాము,మంజునాథ్,శెట్టూరు మాజీ కన్వీనర్ శివన్న,రామన్న,కొత్తూరు వీరేష్ యాదవ్,దొడగట్ట సూరి యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## లబ్ధిదారులకు పింఛన్లు పంపిణీ చేసిన...తెలుగు తమ్ముళ్లు



**దువ్వూరు, డిసెంబరు 31 ( ప్రజా జ్యోతి )** తెలుగుదేశం పార్టీ అధిష్టానం ఆదేశాల మేరకు దువ్వూరు మండల పరిధిలోని తెదేపా నాయకులు బుధవారం దువ్వూరు తెలుగు తమ్ముళ్లు లబ్ధిదారులకు పింఛన్లు పంపిణీ చేశారు.ఒక్క రోజు ముందే పింఛన్లు పంపిణీ చేయడంలో ఒక కూటమి ప్రభుత్వానికే సాధ్యం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు పెంచికలపాటి వెంకట సుబ్బయ్య నాయుడు, వడ్లని రమణయ్య, సెట్టి నాగరాజు మరియు సచివాలయ సిబ్బంది శాంతి, మల్లిఖార్జున,గురు లక్ష్మి, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## మున్సిపల్ ఆఫీసు గాంధీ విగ్రహం వద్ద సిపిఎం ఆధ్వర్యంలో నిరసన



**డిసెంబర్ 31 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్:** అవుట్సోర్సింగ్ ఉద్యోగుల డేట్ అఫ్ బర్త్ అధికారులు తప్పులు చేసి శానిటేషన్ కార్మికులను 60 ఏళ్లకు రిటైర్మెంట్ చేయడం బాధాకరము. వారిని డ్యూటీలో కొనసాగించకపోతే జనవరి 8వ తారీకు నుంచి మున్సిపల్ ఆఫీస్ వద్ద ఆందోళన చేపడుతాము. సిఐటియు జిల్లా కార్యదర్శి సత్యనారాయణ మాట్లాడుతూ డేట్ అఫ్ బర్త్ నమోదు చేసే సందరరేలో తప్పులుగా చేసి రోడ్లు మురి కాలువలు శుభ్రం చేసే విజయ్ కుమార్ సంపత్ లను 60 సంవత్సరాలు పూర్తయిరాయని ఆ పేద కార్మికులనుఇంటికి పంపించడం మంచి పద్ధతి కాదని జీవితమంతా మున్సిపాలిటీకి సేవ చేసి 60 సంవత్సరాలు పూర్తి కాకపోయినాతక్కువ వయసు ఉన్నా కూడా ఈరోజు రిటైర్మెంట్ చేసి ఇంటికి పంపుతామన్నారు విజయవాడ ఆప్కాస్ ఆఫీసులో మీరు డేట్ అఫ్ బర్త్ సవరించినా కూడా వాటిని పట్టించుకోకుండా రిటైర్మెంట్ చేయడం బాధాకరము వారు కరోనా టైం లో ప్రజల కోసము ప్రాణాలకు తెగించి కుటుంబాలను వదిలేసి రోడ్లపైకి వచ్చి రోడ్లు ఊడ్చడము మురికి కాలువలు శుభ్రం చేయడం జరిగింది వారికి ఆరోజు ప్రధానమంత్రి గారే స్వయంగా కాళ్లు కడిగి పూలమాలలు వేసి వారికి పూల వర్షం కురిపించారు కానీ ఇక్కడ అధికారులు మాత్రం ఈ కార్మికుల పైన ఏమాత్రం దయ దక్షిణము లేకుండా రిటర్మెంట్ పేరుతో ఇంటికి పంపుతున్నారు. ఈ తప్పు కు కారణం గతంలో పనిచేసిన మీ అధికారులు కాదా కావున విజయ్ కుమార్ సంపత్ సామయ్య జోసఫ్ వీరిని డ్యూటీలో కొనసాగించాలని కొనసాగించకపోతే పది రోజులు సమయం ఇచ్చి ఎనిమిదవ తారీకు నుంచి ఆందోళన కొనసాగిస్తామని హెచ్చరించారు. ఈ ప్రెస్ మీట్ లో మున్సిపల్ యూనియన్ కార్యదర్శి సాల్మన్ అధ్యక్షుడు చంటి కోశాధికారి రాఘవ మహిళా నాయకులు ప్రమీలమ్మ రమాదేవి అన్నపూర? శాంతి తదితరులు పాల్గొన్నారు.

## కంబదూరు మండల టిడిపి మైనార్టీ సెల్ అధ్యక్షుడిగా కార్పెంటర్ మెహబూబ్ ఎంపిక.



**కంబదూరు డిసెంబర్:31(ప్రజా జ్యోతి) న్యూస్ రిపోర్టర్ ఖాన్,:** కంబదూరు మండల టిడిపి మైనారిటీ సెల్ అధ్యక్షుడిగా కార్పెంటర్ మెహబూబ్ నియమితు లయ్యారు.ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ నన్ను మండల మైనార్టీ సెల్ అధ్యక్షుడిగా ఎంపిక చేసిన ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబుకు ,టిడిపి రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి రామ్మోహన్ చౌదరికి,మాజీ సర్పంచ్ గాజుల శ్రీరాములు,అమిలినేని లక్ష్మీనారాయణ,దండా వెంకటేశులు,మండల కన్వీనర్ శివన్న,కంబదూరు మండల నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.నాపై ఎంతో నమ్మకంతో పార్టీ పదవిని అప్పగించడంతో మరింత బాధ్యతగా పనిచేసే టీడీపీ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని ఈ సందరరేగా వారు మెహబూబ్ తెలిపారు.

## నూతన సంవత్సరంలో ప్రజల జీవితాల్లో సుఖ సంతోషాలు వెల్లువిరియాలి

– జిల్లా ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు

– వైకాపా జిల్లా అధికార ప్రతినిధి కోట గోవింద రావు



**ఆమదాలవలస , ప్రజా జ్యోతి న్యూస్:**నూతన సంవత్సరంలో ప్రజల జీవితాల్లో సుఖ సంతోషాలు వెల్లువిరియాలని వైకాపా జిల్లా అధికార ప్రతినిధి కోట గోవింద రావు ఆకాంక్షించారు. ఈ సందరరేగా శ్రీకాకుళం జిల్లా ప్రజలకు , అధికారులకు ,వైఎస్సార్సీపీ నాయకులకు , కార్యకర్తలకు, ప్రజా ప్రతినిధులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ నూతన ఏడాది ప్రతీ ఒక్కరి జీవితంలో ఆరోగ్యం ,ఆనందం , శాంతి , సుభిక్షతను తీసుకురావాలన్నారు. ప్రజల సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగుతున్న వైసీపీ విధానాలు మరింత బలోపేతం కావాలన్నారు.ఈ సంవత్సరం జిల్లా ప్రజలందరికీ విజయవంతంగా ,ఆశావహంగా ఉండాలని నూతన ఆశలు ,నూతన ఆలోచనలు , నూతన విజయాలకు నాంది పలకాలని ఆకాంక్షించారు.

## అంగరంగ వైభవంగా అయ్యప్ప స్వామి తిరువీధి ఉత్సవం



**ఆమదాలవలస , ప్రజా జ్యోతి న్యూస్:** ఆమదాలవలస మున్సిపాలిటీ పరిధిలో కలిసి ఉన్న అయ్యప్ప స్వామి ఆలయం వద్ద తమ్మినేని విద్యాసాగర్ గురుస్వామి ఆధ్వర్యంలో అయ్యప్ప స్వామి తిరువీధి ఉత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అయ్యప్ప స్వామి ఉత్సాహ విగ్రహాన్ని మేళతాళాలతో ఊరేగించారు. అయ్యప్ప స్వాములు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. అయ్యప్ప స్వామి నామస్మరణతో పురవీధులన్నీ మారుమ్రోగాయి. దీంతో ఆ ప్రాంగణం అంతా ఆధ్యాత్మికతను సంతరించుకుంది.

## నేటి సూర్య దినపత్రిక క్యాలెండర్ ఆవిష్కరణ



**దువ్వూరు, డిసెంబరు 31 ( ప్రజా జ్యోతి )** దువ్వూరు తహసీల్దార్ కార్యలయంలో నేటి సూర్య దినపత్రిక క్యాలెండరును బుధవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో దువ్వూరు తహసిల్దార్ యెమిరెడ్డి సంజీవరెడ్డి ,రాజుపాలెం తహసిల్దార్ మనోహర్ రెడ్డి, డిప్యూటీ తహసిల్దార్ వేణుగోపాల్, డిప్యూటీ ఎంపీడీవో ములే వెంకటరమణారెడ్డి,దువ్వూరు రెవెన్యూ ఇన్స్పెక్టర్ జాన్సన్, రాజుపాలెం రెవెన్యూ ఇన్స్పెక్టర్ హుస్సేన్ రెడ్డి, వీఆర్వో అశోక్,దువ్వూరు నేటి సూర్య దినపత్రిక విలేకరి నారుపల్లె జగన్మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# దళితులకు ఎక్కడా అన్యాయం జరగకూడదు..!

### జిల్లా విజిలెన్స్, మానిటరింగ్ కమిటీ సమావేశంలో జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి.




**డిసెంబర్ 31 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్**
దళితులకు ఎక్కడా అన్యాయం జరగకుండా చూడడమే కాకుండా జిల్లాలో సామాజిక రుగ్మతలను సమూలంగా తొలగించడమే. విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ లక్ష్యం అని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి పేర్కొన్నారు. బుధవారం కలెక్టరేట్ లోని బోర్డు మీటింగ్ హాలులో సాంఘీక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జిల్లా విజిలెన్స్, మానిటరింగ్ కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి తోపాటు జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్, రాజంపేట సబ్ కలెక్టర్ భావన హాజరయ్యారు. ఈ సందరరేగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీకి సంబందించిన కేసులలో బాధితులకు న్యాయంతో పాటు త్వరితగతిన పరిహారం అందించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతోందన్నారు. అలాగే వారికి సంబంధించిన భూ సమస్యలు ఏమైనా ఉంటే వాటిపై ప్రత్యేక దృష్టి సారించి త్వరితగతిన పరిష్కరించాలని కమిటీ సభ్యులైన అధికారులను ఆదేశించారు. ఈ కమిటీలో బాధితులకు పరిష్కారం అందించడం ఒక ఎత్తయితే.. భవిష్యత్తులో అట్రాసిటీ కేసులు నమోదు కాకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ఆ దిశగా ప్రజల్లో అవగాహన పెంచాలన్నారు. దళితుల అభ్యున్నతికి.. రాష్ట్ర ప్రభుత్వం అన్ని రకాల అవకాశాలను కల్పిస్తోందని.. ఎక్కడ వారు అన్యాయానికి గురి కాకుండా ఎస్సి ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు.. ప్రత్యేక పర్యవేక్షణ చేయడం జరుగుతోందన్నారు. సామాజిక రుగ్మతలను దూరం చేసి, అన్ని వర్గాల ప్రజల్లో చైతన్యం తీసుకువచ్చేలా విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ చేపడుతున్న చర్యలపై అవగాహన సదస్సులు నిర్వహించాలన్నారు. విజిలెన్స్ మానిటరింగ్ సభ్యులు అన్ని మండలాల్లోని ఆయా ప్రాంతాల్లోని ప్రజాప్రతినిధులను సమన్వయం చేసుకుని అట్రాసిటీ కేసులు నమోదు కాకుండా అవగాహన పెంచాలన్నారు. జిల్లా ఎస్పీ మాట్లాడుతూ.. జిల్లాలోని అన్ని సాంఘిక సంక్షేమ హాస్టళ్లపై పోలీసులు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. గ్రామ స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు, బాల్య వివాహాలను అరికట్టే చర్యల్లో విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. రెవెన్యూ డివిజన్ల వారీగా ఆర్డీవోలు, డిఎస్పీలు మండల స్థాయి అధికారులతో సమావేశాలు ఏర్పాటు చేసి.. ప్రజల్లో విస్తృత అవగాహన పెంచాలన్నారు. పోలీసు యంత్రాంగం ద్వారా జిల్లాలో ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తోందన్నారు. గత సమావేశంలో చర్చించిన విషయాలలో చాలా అంశాలను పరిష్కరించామని, పెండింగ్ కేసుల పరిష్కారానికి ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. ప్రస్తుత సమావేశంలో సభ్యులు లేవనెత్తిన అంశాలపై తదుపరి సమావేశం నాటికి పూర్తి స్థాయిలో పరిష్కరించే దిశగా సంబంధిత అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. అనంతరం గత సమావేశంలో సంబంధిత కేసుల యాక్షన్ టెకెన్ రిపోర్టును అంశాలను.. సోషల్ వెల్ఫేర్ డిడి సరస్వతి చదివి వినిపించగా..ఆయా శాఖల నుండి హాజరైన విజిలెన్స్, మానిటరింగ్ కమిటీ సభ్యులను కలెక్టర్, ఎస్పీలు వివరంగా అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో రాజంపేట ఏఎస్పీ మనోజ్ హెగ్డే, కడప, జమ్మలమడుగు, పులివెందుల, బద్వేలు డివిజన్ల ఆర్.డి.ఓ లు జాన్ ఇర్విన్, సాయిశ్రీ, చిన్నయ్య, చంద్రమోహన్, డిఎస్పీలు, ఎస్సి కార్పొరేషన్ ఈడి, డీఆర్డీఏ పిడి రాజ్యలక్ష్మి,, పబ్లిక్ ప్రాసిక్యూటర్లు, విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలను పరామర్శించిన మాజీ స్పీకర్ తమ్మినేని సీతారాం



**పొందూరు , ప్రజాజ్యోతి న్యూస్:**ఇటీవల మృతి చెందిన పలు కుటుంబాలను మాజీ స్పీకర్,వైసిపి రాష్ట్ర రాజకీయ వ్యవహారాల కమిటీ సభ్యులు తమ్మినేని సీతారాం పరామర్శించారు. పొందూరు మండలం తోలపి గ్రామంలో వైయస్సార్ పార్టీ నాయకులు పప్పల సింహాచలం ఇటీవల మృతి చెందారు . ఈ విషయం తెలిసిన తమ్మినేని ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి మృతికి గల కారణాలు అడిగి తెలుసుకున్నారు .పోలాకి మండలం డోల గ్రామంలో డోల జగన్ మాతృమూర్తి విశాలాక్షమ్మ మృతి చెందారు. ఆ కుటుంబాన్ని తమ్మినేని సీతారాం పరామర్శించార.ఆయా కుటుంబాలను ఓదార్చి తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు . ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రధానోపాధ్యాయురాలు మేరీ హేమలతకు ఘన వీడ్కోలు




**ఎటపాక,డిసెంబర్ 31(ప్రజాజ్యోతి) :**ఎటపాక మండలం కృష్ణవరం గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యా యురాలిగా విధులు నిర్వహిస్తూ ఉద్యోగ విరమణ పొందిన వి.మేరీ హేమలత ని బుధవారం సాయంత్రం పాఠశాల ప్రాంగణంలో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమానికి ఎస్ఎంసీ చైర్మన్ దానే రాజు,వైస్ చైర్మన్ మమత బాలరాజు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా మేరీ హేమలత మాట్లాడుతూ,33 సంవత్సరాల పాటు విద్యార్థులకు విద్యాబోధన చేసి ఉద్యోగ విరమణ పొందడం గర్వకారణమని తెలిపారు.అనంతరం పాఠశాల సిబ్బంది ఆమెను పూలమాలలు, దుశ్శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో తోటి ఉద్యోగులు కావ్య,రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన సంవత్సర శుభాకాంక్షలు...!!!!



**జి.కొండూరు:( డిసెంబర్ 31,ప్రజా జ్యోతి బ్యూరో బి.నాగేశ్వరరావు జి.కొండూరు):**మైలవరం నియోజకవర్గ శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణ ప్రసాద్ కు, మైలవరం నియోజకవర్గ ప్రజలకు, తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు,నాయకులకు.... రెడ్డిగూడెం మండల ప్రజలకు, నూతన సంవత్సర మరియు సంక్రాంతి శుభాకాంక్షలు...మీ ముప్పిడి నాగేశ్వర్ రెడ్డి,టిడిపి మండల పార్టీ అధ్యక్షులు...!!

## మైలవరం నియోజకవర్గం అభివృద్ధి... సంక్షేమమే నా ధ్యేయం....!!!ఎమ్మెల్యే వసంత....

**జి.కొండూరు:( డిసెంబర్ 31,ప్రజా జ్యోతి బ్యూరో బి.నాగేశ్వరరావు జి.కొండూరు):** ఎన్టీఆర్ జిల్లా మైలవరం నియోజవర్గం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణ ప్రసాద్ బుధవా రం పత్రికా ముఖంగా మాట్లాడుతూ .....కూ టమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మైలవరం నియోజకవర్గంలో పేదల సంక్షేమం కోసం 429.60 కోట్ల రూపాయలు, అభివృద్ధికి 151.29 కోట్ల రూపాయలు మంజూరు చేసినట్లు తెలిపారు. ప్రధాని మోడీ ఆశీస్సులతో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు,డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్,మంత్రి నారా లోకేష్ సహకారంతో డబుల్ ఇంజిన్ సర్కారు ప్రగతి పథంలో దూసుకెళ్తోందన్నారు.అలాగే మైలవరం నియోజకవర్గంలో అన్ని శాఖల్లో సంక్షేమ పథకాలను అమలు చేస్తూ 429కోట్ల 64లక్షల రూపాయలను లబ్దిదారులకు అందించినట్లు వెల్లడించారు. ఆరోగ్య శ్రీ వర్తించని వారికి సీఎం రిలీఫ్ ఫండ్ లేదా ఎల్.ఓ.సీ ల రూపేణా 12కోట్ల రూపాయలు అందించామన్నారు. వివిధ శాఖల్లో అభివృద్ధికి రూ.151.29 కోట్లు కేటాయించినట్లు పేర్కొన్నారు. చెరువుల పునరుద్దరణకు రూ.35కోట్లు కేటాయించడంతో అన్ని చెరువుల్లో 100శాతం నీరు ఉండడం ద్వారా అన్నదాతకు ఇబ్బందులు లేకుండా చేయగలిగామన్నారు. గ్రామాల్లో 31 కోట్ల రూపాయలతో సిమెంట్ రహదారులు నిర్మించినట్లు వెల్లడించారు. మరో 7.35 కోట్ల రూపాయలకు ప్రతిపాదనలు పంపగా అవి కూడా త్వరలో మంజూరు అవుతాయన్నారు. 29 హెల్త్ సెంటర్ల నిర్మాణానికి 9.35 కోట్ల రూపాయలు మంజూరు చేసినట్లు వెల్లడించారు.




Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s Sai Krishna Publications, Owned by M/s Sai Krishna Publications Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at Plot No. 3, Flat No.13, Surya Saroj Apartments, HUDA Complex, Saroornagar Ranga Reddy District.(Hyd) - 500 035, Telangana. Editor : V. SRINIVAS REDDY, cell:9440231967 RNI No. APTEL/2010/36516, prajajyothiadilabad@gmail.com